29-11Pg1exHMNWJQE:Layout 1 1/1/02 6:24 AM Page 1


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD,RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
29-11-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 299, పేజీలు : 16 వెల : 6.50

రేపు కడప, నంద్యాల జిల్లాల్లో సిఎం జగన్ పర్యటన 3లో

5 రాష్ట్రాలలో 1452 మంది అభ్యర్థులపై క్రిమినల్ కేసులు 5లో

# ఇక భారీగా విద్యుదుత్పాదన



మంగళవారం విజయవాడలో విద్యుత్ సబ్‌స్టేషన్లు, సోలార్ విద్యుత్ ప్రాజెక్టులను వర్చువల్‌గా ప్రారంభిస్తున్న సిఎం జగన్

- రూ. 3,100 కోట్లతో 28 సబ్‌స్టేషన్లకు శ్రీకారం
- 12 కేంద్రాలు ప్రారంభం, మరో 16 స్టేషన్లకు శంకుస్థాపన
- కడపలో 750 మె.వా., అనంతపురంలో 100 మె.వా సోలార్ ప్రాజెక్టులకు కూడా శంకుస్థాపన
- భవిష్యత్తులో విద్యుత్ సరఫరా పుష్కలం: సిఎం జగన్

**విజయవాడ,నవంబరు28 ,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో విద్యుత్తురంగంలో అనేక ప్రయోజనకరమైన మార్పులు తీసుకుని వస్తున్నామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.రాష్ట్రంలో మరో 25యేళ్ల వరకు కరెంటు ఉత్పత్తికి ఇబ్బంది లేకుండా విద్యుత్తురంగంలో విస్తృతస్థాయిలో పెట్టుబడులు పెడుతున్నామన్నారు.పలు గ్రీన్ ఎనర్జీ ప్లాంట్లు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామని పునరుద్ఘాటించారు.ప్రతి ప్రాంతానికి నాణ్యమైన విద్యుత్తును అందివ్వాలనేదే ప్రభుత్వ కీలక లక్ష్యమన్నారు.విద్యుత్తు సబ్‌స్టేషన్లు లేక ఇబ్బంది పడుతున్న వారికి కష్టాలు తీరనున్నాయన్నారు. రాష్ట్రంలో ఏకకాలంలో 28 ఎపి ట్రాన్స్‌కో సబ్ స్టేషన్లు, కడపలో 750 మెగావాట్ల సోలార్ ప్రాజెక్ట్,అనంతపురంలో 100 మెగావాట్ల సోలార్ ప్రాజెక్టుల నిర్ణయం తీసుకున్నారు.నిర్దేశిత విద్యుత్తు సబ్‌స్టేషనులు ప్రారంభం, శంకుస్థాపనల బృహత్తర కార్యక్రమానికి.సోలార్ ప్రాజెక్టుల పనుల ప్రారంభానికి మంగళవారం సిఎం జగన్ మజిలీ కార్యాలయం నుంచి శ్రీకారం చుట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.3100కోట్ల విలువైన ఎపి ట్రాన్స్‌కుకు చెందిన 28 సబ్‌స్టేషనులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం కార్యాచరణ రూపొందించింది, వీటిలో 16 సబ్‌స్టేషన్లకు శంకుస్థాపన, 12 సబ్ స్టేషన్లు ప్రారంభోత్సవం సిఎం జగన్ వర్చువల్‌గా నిర్వహించారు. కర్నూలు, నంద్యాల, వైఎస్సార్ కడప, సత్యసాయి, ప్రకాశం, గుంటూరు, ఏలూరు, పశ్చిమ గోదావరి, కోనసీమ, తూర్పుగోదావరి, కాకినాడ, అనకాపల్లి, విశాఖపట్టణం, విజయనగరం, శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు, పల్నాడు, ఎస్పీఎస్ఆర్ నెల్లూరు, అన్నమయ్య జిల్లా పరిధిలోని 28 ప్రాంతాల్లో 132/33 కేవీ,220/132 కెవీ, 400/220 కేవీ,400/132 కేవీ సామర్ధ్యాలతో ఈ సబ్‌స్టేషన్లు ఏర్పాటు ≫2



చంద్రబాబు బెయిలు రద్దుపై 'సుప్రీం' విచారణ

## డిసెంబర్ 8కి వాయిదా

ఈలోగా కౌంటర్ దాఖలుకోసం బాబుకు నోటీసులు జారీచేసిన సుప్రీంకోర్టు

**విజయవాడ,డిసెంబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసుల తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుకు హైకోర్టు ఇచ్చిన సాధారణ బెయిల్ రద్దు అంశంపై సుప్రీం కోర్టు విచారణను డిసెంబర్8కి వాయిదా వేసింది.ఈ లోపుగా కౌంటరు దాఖలు చేయాలని చంద్రబాబుకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది.చంద్రబాబుకు హైకోర్టు ఇచ్చిన బెయిల్ రద్దు చేయాలంటూ సుప్రీం కోర్టును ఎపి సిఐడి ఆదేశించింది.స్కిల్ స్కామ్ కేసులో విజయవాడ ఎసిబి కోర్టు చంద్రబాబుకు జ్యూడిషియల్ కస్టడీ విధించింది.ఆయనకు ఎసిబి కోర్టు బెయిల్‌కు నిరాకరించడంతో ఆయన ఏపీ హైకోర్టును ఆశ్రయించారు.అక్కడ ఆయన నాలుగు వారాలు మధ్యంతర బెయిల్‌ను ఆరోగ్యకారణాల రీత్యా హైకోర్టు మంజూరు చేసింది.అనంతర పరిణామాల్లో చంద్రబాబు తరపు న్యాయవాదులు ఆయన సాధారణ బెయిల్ ఇవ్వాలంటూ హైకోర్టులో వాద,ప్రతివాదనలు జరిగాయి.ఈ క్రమంలో ఈ నెల 20న స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో కీలక నిందితునిగా ఉన్న విపక్షనేత చంద్రబాబు ≫2



మంగళవారం బట్నంవిల్లిలో యువతతో ముఖాముఖి సమావేశంలో పాల్గొన్న నారా లోకేష్

## రాష్ట్రాన్ని గంజాయి కేపిటల్‌గా మార్చిన జగన్

ఓటుతో యువత పవర్ చూపించాలి

టిడిపి, జనసేన ప్రజా ప్రభుత్వంలో 20 లక్షల ఉద్యోగాలు

మార్పుకోసం యువత, మహిళలు రాజకీయాల్లోకి రావాలి

యువగళం పాదయాత్రలో నారా లోకేష్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబరు 28, ప్రభాతవార్త:** వైఎస్సార్సీ అధినేత సిఎం జగన్ ఎపిని గంజాయి క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా మార్చేశాడని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆరోపించారు. అమలాపురం నియోజకవర్గం బట్నంవిల్లిలో యువతతో ముఖాముఖి సమావేశంలో పాల్గొన్న నారా లోకేష్ యువత అడిగిన పలు ప్రశ్నలకు తనదైన శైలిలో సమాధానం ఇచ్చారు. అమలాపురంకి ట్రైన్ సౌకర్యం ఉంటే అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందని, మాకు నిరుద్యోగ భృతివద్దు ఉద్యోగాలుకావాలని విద్యార్థులు అన్నారు. విద్యార్థులతో లోకేష్ మాట్లాడుతూ నాది కాలేజ్ లైఫ్ అని జగన్‌ది జైల్ లైఫ్‌అని ఎద్దేవా చేశారు. చంద్రబాబు హయాంలో ఎపి జాబ్ క్యాపి ≫2

## తెలంగాణలో ముగిసిన ప్రచారం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు28:** తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల ప్రచార పర్వానికి తెరపడింది. దాదాపు నెల రోజులుగా హోరెత్తించిన మైకులు బంద్ అయ్యాయి. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు మంగళవారం సాయంత్రం 5 గంటలతో ప్రచార గడువు ముగిసింది. అసెంబ్లీ ఎన్నికలకు అక్టోబర్ 9వ తేదీన ప్రకటన వెలువగా... ఈనెల మూడో తేదీన నోటిఫికేషన్ విడుదలైంది. ప్రకటన కంటే ముందే రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం వేడెక్కింది. నామినేషన్ల ఘట్టం పూర్తయ్యాకి ప్రచారం మరింత ఉధృతంగా సాగింది. ప్రచార రథాలు, పాటలు, బహిరంగ సభలు, పాద యాత్రలు, ర్యాలీలు, బైక్ షోలు ఒకవైపు సాగగా, మరోవైపు అభ్యర్థులు, వారి అనుచరులు గడపగడపకు వెళ్లి ఓటర్లను కలవడం ఇలా తమకు తోచిన పద్ధతులలో ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు.

ప్రచారం జరిగినన్ని రోజులు అభ్యర్థులు ఉదయాన్నే సభల నిర్వహణకోసం జనసమీకరణ చేసుకొని సభల్లో పాల్గొని తర్వాత రాత్రికి ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలవ డంతో ముగించేవారు. అధికార భారత్ రాష్ట్ర సమితితో పాటు ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్, బిజెపి విస్తృతంగా అసెంబ్లీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించాయి. మజ్లీస్, బిఎస్పీ, వామపక్షాలు సహా ఇతర పార్టీలు,స్వతంత్ర అభ్యర్థులు ఎన్నికల ప్రచారాన్ని జోరుగా నిర్వహించాయి. ఆయా పార్టీల తరఫున అగ్రనేతలు రాష్ట్ర వ్యాప్తంగా ప్రచార సభలు, సమా వేశాలు,ర్యాలీలు, రోడ్‌షోలలో పాల్గొన్నారు.విమ ర్శలు, ప్రతి విమర్శలతో ఎన్నికల ప్రచారం కదన రంగాన్ని తలపించింది.

బిసిల అభ్యున్నతికోసం

## పలు సంక్షేమ పథకాలు

మహాత్మా జ్యోతిరావుపూలే జాతి మరువలేని మహనీయుడు

ఘనంగా నివాళులర్పించిన సిఎం జగన్



**విజయవాడ,నవంబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** బడుగు,బలహీనవర్గాల అణగారిన ప్రజల హక్కుల సాధన కోసం మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన పోరాటం చరిత్రలో నిలిచిపోతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. పూలే ఆదర్శాలు, ఆశయాల కనుగుణంగా తమ ప్రభుత్వ బడుగు,బలహీనవర్గాల సంక్షేమానికి పలు పథకాలను అమలులోకి తీసుకుని వచ్చిందన్నారు. బలహీనవర్గాల్లో మహిళలుచదువుకోవాలని ఆశించారన్నారు. దేశంతో మహిళావిద్యకోసం పూలే స్ఫూర్తితోనే తొలి మహిళా విద్యాలయాలు అందుబాటులోకి వచ్చాయన్నారు.సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడ,సంఘం సేవకుడిగా జ్యోతిరావు పూలే చేసిన సేవలను మరువలేమన్నారు. వై(ట్వీటరు)లోను ఆయన సిఎం జగన్ పూలేకి ఘన నివాళిని అర్పించారు. ఈ సందర్భంగాను, సిఎంవో కార్యాలయ వర్గాల ద్వారా అందిన సమాచారాన్ని అనుసరించి జ్యోతిరావు పూలే సామాజానికి చేసిన సేవలను స్మరించారు. పేదల సంక్షేమానికి, బడుగు బలహీన, అణగారిన వర్గాల సంక్షేమానికి కృషి చేసారన్నారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ మహనీయుడు సైతం ఆయనను ఆదర్శనీయంగా తీసుకున్నారు. మహాత్మా జ్యోతిరావు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలుచేస్తోందన్నా, ప్రధానంగా బిసిల అభ్యున్నతికి పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు,బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో సేవలందిస్తూ వస్తోందన్నారు. మంత్రివర్గంలో బిసిలకు అధిక ప్రాధాన్యతను ఇచ్చినట్లు తెలిపారు..ఉప ముఖ్యమంత్రి పదవితో కలిపి ఏడుగురికి మంత్రివర్గంలో స్థానం కల్పించామన్నారు.బీసీలకుశాసన సభ స్పీకరు పదవినిచ్చామన్నారు.. బీసీల స్థితిగతుల అధ్యయనం, వారి సమస్యలకు శాశ్వత ప్రతిపాదికన పరిష్కారానికి బీసీ కమీషన్ ఏర్పాటు చేసినట్లు వివరించారు.వివిధ పథకాల ద్వారా గత 55 నెలల్లో మొత్తం సుమారు.2.90కోట్ల మంది బీసీలకు దాదాపు 50వేల కోట్లుపైగా పయోజనం కల్పించినట్లు చెప్పారు.

ప్రతి బీసీ కార్పోరేషన్‌కు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించామన్నారు, వృత్తుల పరంగాను, విద్యా విషయకంగాను, ఆర్థికంగాను వారికి అండగా నిలుస్తోందన్నారు. బిసిలకు కులాల వారిగా కార్పోరేషన్లు ఏర్పాటు చేస్తానన్న ఎన్నికల వాగ్దానాన్ని నిలబెట్టుకున్నట్లు సిఎం జగన్ తెలిపారు. వాగ్దానానికి అనుగుణంగా బిసి కులాలకు ప్రత్యేకంగా సంక్షేమ,ఆర్థిక సంస్థలు(కార్పోరేషన్లు) ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర్వులు జారీ ≫2

## రాష్ట్రంలో సాగుతున్న సంస్కరణల పాలన

నెల్లిమర్లలో సామాజిక సాధికార బస్సుయాత్ర సభలో మంత్రి ధర్మాన

పేద, బలహీనవర్గాల సంక్షేమానికి పలుచర్యలు: డిప్యూటీ సిఎం రాజన్నదొర



మంగళవారం నెల్లిమర్లలో జరిగిన సామాజిక సాధికార బస్సుయాత్రలో మాట్లాడుతున్న ధర్మాన

**నెల్లిమర్ల ( విజయనగరం జిల్లా) నవంబరు 28 ప్రభాతవార్త :** రాష్ట్రంలో సిఎం జగన్మోహనరెడ్డి సంస్కరణల పాలన అందిస్తున్నారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. వైఎస్సార్సీ చేపట్టిన సామాజిక సాధికార బస్సుయాత్రలో భాగంగా నెల్లిమర్ల నగరపంచాయితీలోని మొయిద జంక్షన్ వద్ద ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడు అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి ధర్మాన మాట్లాడారు. గతంలో ఏ ప్రభుత్వం, ఏ ముఖ్యమంత్రికి రాని ఆలోచనలతో ముందుకు వెళ్తూ సిఎం జగన్మోహనరెడ్డి అణగారిన వర్గాలకు, పేద, బడుగు బలహీన వర్గాలకు మంచి జరిగే విధంగా సంస్కరణలు తీసుకువచ్చారని ఆయన వివరించారు.జగన్ పాలన గొప్పదని అన్నారు. పాలనను సచివాలయ వ్యవస్థ, వలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజల ముంగిటకు తీసుకువెళ్లారని అన్నారు. గత పాలనలో లంచాలతో బెంబేలెత్తిపోయిన జనం నేడు ఎలాంటి లంచాల వ్యవస్థ లేకుండానే నేరుగా పథకాలు, ఆర్థిక సదుపాయాలు అందుకుంటున్నారని అన్నారు. సిఎం జగన్ అధికారానికి ముందే పూర్తి ఆలోచనలతో వచ్చారని, వాటిని ముఖ్యమంత్రి హోదాలో అమలుచేస్తున్నారని అన్నారు. విద్యా, వైద్య రంగాల్లోచేసిన అభివృద్ధి విశేషంగా చెప్పుకోవచ్చుని ≫2



నెల్లిమర్ల సభకు హాజరైన జనసందోహం



మంగళవారం టన్నెల్ నుండి బయటకు వచ్చిన కార్మికుడిని పూలమాలతో స్వాగతిస్తున్న సిఎం పుష్కర్‌సింగ్

ఎట్టకేలకు బాహ్య ప్రపంచంలోకి

## 41 మంది 'టన్నెల్' కూలీలు

ఫలించిన ర్యాట్‌హోల్ మైనింగ్ టెక్నిక్

41 అంబులెన్స్‌ల్లో ఆసుపత్రులకు తరలింపు

టన్నెల్ వద్ద పూలమాలలతో స్వాగతించిన సిఎం పుష్కర్‌సింగ్

**న్యూఢిల్లీ, నవంబరు 28:** ఉత్తరాఖండ్‌లోని సిల్క్యారా వద్ద ఉన్న సొరంగంలో చిక్కుకుని పోయిన 41 మందిని ఎట్టకేలకు సురక్షితంగా బయటకు తీసుకురాగలిగారు. ఇందుకు సాహసోపేతంగా కృషిచేసిన ఎన్‌డిఆర్‌ఎఫ్, ర్యాట్‌హోల్ డ్రిల్లింగ్ సిబ్బందిని ముఖ్యమంత్రి పుష్కరసింగ్ ధామి అభినందించారు. మంగళవారం రాత్రి తొమ్మిది గంటలు దాటిన తర్వాత మొత్తం 41 మంది సొరంగంలోని కార్మికులను బయటకు తీసినట్లు అధికారులు ప్రకటించారు. మొత్తం 60 మీటర్ల రాక్ ప్రాంతాన్ని ఎంతో ధైర్యంతో ర్యాట్‌హోల్ మైనింగ్ టెక్నిక్‌తో తవ్వి వారందరిని ఒక పెద్ద పైపులైన్‌ద్వారా బయటకు తీసుకురాగలిగారు. ప్రతి కార్మికుడు అనేక వాతావరణ పరిస్థితులను ఎదుర్కొన్నారు. సుమారు 14 డిగ్రీల సెల్సియస్ మాత్రమే ఉన్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ప్రత్యేకంగా రూపొందించిన స్ట్రెచర్లపై కార్మికులను బయటకు తీసుకువచ్చారు. రెండు మీటర్ల వెడల్పు ఉన్న పైపులైన్‌ను రంధ్రాల్లోకి చొప్పించి కొండప్రాంతాని తవ్వారు. ఎన్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది ముందు పైపులను లోపలికి పంపించి చిక్కుకుపోయిన కార్మికుల పరిస్థితిని అంచనా వేసారు. తదనంతరం క్షణం ఆలస్యం చేయకుండా రక్షణ కార్యకలాపాలు ప్రారంభించారు. 60 మీటర్ల లోతున ఉన్న సొరంగం ప్రాంతం నుంచి కొండగరాయి, శిథిలాలనువేరుచేస్తూ కార్మి ≫2

## ఇద్దరు ఐఎఎస్‌లకు జైలు, జరిమానా

**విజయవాడ,నవంబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ప్రభుత్వం కీలక శాఖలో ఐఎఎస్ అధికారులుగా ఉన్న ఇద్దరికి హైకోర్టు నెల రోజుల పాటు జైలు శిక్షను విధించింది. అంతే కాకుండా రూ.1000 జరిమానా విధించింది.ఈ ఇద్దరు అధికారులు హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను ఒక కేసు విషయంలో విస్మరించారని న్యాయస్థానం ఆరోపణ,దీనిపై పూర్వాపరాలను విచారించిన హైకోర్టు ఐఎఎస్ అధికారులు శ్యామలరావు, పోలా భాస్కర్‌లు ఉద్దేశపూర్వకంగా హైకోర్టు ఆదేశాలను పాటించలేదని భావించింది. వారిద్దరు కోర్టు దిక్కారణకు పాల్పడినట్లు స్పష్టమైన ఆధారాలున్నందున వారికి శిక్షను ఖరారు చేసింది. కోర్టు దిక్కారణ పరిధిలో అధికారులు ఇద్దరు నేరస్తులుగా హైకోర్టు భావించింది.వారిద్దరికి నెల రోజుల జైలు శిక్ష, రూ.1000 జరిమానా విధించింది.

వారు వచ్చే నెల 8వ తేదిలోపుగా రిజిస్ట్రార్ జ్యూడిషియల్ వద్ద లొంగిపోవాలని హైకోర్టు ఆదేశించింది. లభించిన సమాచారాన్ని అనుసరించి ఐఎఎస్ అధికారులు శ్యామలరావు, పోలా భాస్కర్‌లు హైకోర్టును తమ శిక్షణ విషయంలో పునఃసమీక్షను జరిపాలని అభ్యర్థించినట్లు సమాచారం.తమ న్యాయవాదుల ద్వారా హైకోర్టులో అభ్యర్థన పత్రాలు సమర్పించినట్లు సమాచారం.

29-11Pg2exHMNWJQE:Layout 1 1/1/02 6:21 AM Page 1





మంగళవారం న్యూఢిల్లీలో న్యాయసహాయ సదస్సుకు హాజరైన రాష్ట్రపతి ముర్ము, సిజెఐ చంద్రచూడ్

# సంస్కరణల పాలన

≫ అన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో ఏం అభివృద్ధి సాధించిందని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు 14 ఏళ్ల పాటు సిఎంగా పనిచేసి ఎలాంటి అభివృద్ధిని సాధించలేకపోయారని అన్నారు. జన్మభూమి కమిటీలు పెట్టి జేబులు నింపేసుకున్నారని అన్నారు. 1,208 కోట్ల రూపాయిలతో భూములను కొనుగోలు చేసి, 32 లక్షల కుటుంబాలకు పట్టాలు పంపిణీ చేసి ఊర్లకు ఊర్లే నిర్మించిన ఘనత జగన్మోహనరెడ్డిది అని అన్నారు.2 లక్షల 40 వేల కోట్ల రూపాయిలను సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు జమ చేయడం జరిగిందని ఆయన వివరించారు. రాష్ట్రంలో ఎలాంటి హక్కులేని పేదలకు సుమారు 37 లక్షల ఎకరాలపై హక్కు పత్రాలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. గత 76 సంవత్సరాలుగా ఎవరూ చేయని భూ సమగ్ర సర్వేకు జగన్మోహనరెడ్డి శ్రీకారం చుట్టడం గొప్ప విషయమని అన్నారు. దీని ద్వారా ఎన్నో దశాబ్దాల సమస్యలకు పరిష్కారం లభిస్తున్నదని అన్నారు. సర్వే ప్రయోజనాలను రైతులను అడిగితే తెలుస్తుందని ధర్మాన అన్నారు. పేదలకు ఇంటి స్థలం ఇవ్వ నదివందే కార్యక్రమాన్ని జగన్మోహనరెడ్డి చేపట్టారని అన్నారు. చంద్రబాబునాయుడు చేసిన తప్పిదం వల్ల మన రాష్ట్ర రాజధాని ఏదో తెలియని పరిస్థితి నెలకొందని అన్నారు. పదేళ్ల పాటు అప్పటి రాజధాని హైదరాబాద్‌లో ఉంటూ కొత్త రాజధాని నిర్మాణం చేసుకోవచ్చని విభజన సమయంలో కమిటీ చేసిన సూచనలను చంద్రబాబు నిర్లక్ష్యం చేశారని అన్నారు. అన్ని రంగాలూ అభివృద్ధి చెందిన విశాఖను జగన్ పాలనా రాజధానిగా ప్రకటిస్తే తెలుగుదేశం పార్టీ నాయకులు విమర్శలు చేయడం దారుణమని అన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి విశాఖ పాలనా రాజధాని ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. విశాఖ రాజధానిని ఎవరు వ్యతిరేకించినా వారికి వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఓటు ద్వారా బుద్ధి చెబుతారని అన్నారు. రోడ్ల గుంతలు పడినంత మాత్రాన పరిపాలన బాగోలేదని విమర్శించడం సమంజసం కాదని అన్నారు. ఇప్పటికే ఎన్నో సమస్యలు పరిష్కారం చేశామని, మరింతో అభివృద్ధి సాధించామని అన్నారు. మిగిలిన సమయంలో మరి కొన్ని సమస్యలను పరిష్కారం చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వ పాలనకు, తాజా వైఎస్సార్సీపీ పాలనకు తేడాను ప్రజలు తెలుసుకోవాలని అన్నారు.సిఎం జగన్మోహనరెడ్డి వల్లనే అన్ని సామాజిక వర్గాలకు మంత్రి పదవులు వచ్చాయని ఆయన వివరించారు. గతంలో ఏ ప్రభుత్వం ఇవ్వని విధంగా రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు పదవులు దక్కాయని ఆయన పేర్కొన్నారు. సామాజిక న్యాయం జగన్ వల్లనే సాధ్యమని అన్నారు. గత ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు అన్ని రకాలుగా ప్రజలను మోసం చేశారని ఆయన విమర్శించారు. రైతులను, డ్వాక్రా మహిళలను మాఫీ పేరుతో మోసం చేశారని అన్నారు. బాబు వస్తే జాబు వస్తుందని చెప్పి అవకాశం ఉన్న మేరకు ఆయన కుటుంబీకులకే పదవులు ఇచ్చుకున్నాడని అన్నారు.రాష్ట్ర ఐటి మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం పరితపించే నాయకుడు జగన్మోహనరెడ్డి ఒక్కరేనని అన్నారు.విజయనగరం జిల్లా భోగాపురంలో 5 వేల కోట్ల రూపాయిలతో నిర్మిస్తున్న విమానాశ్రయం వల్ల ప్రపంచ పటంలో భోగాపురానికి గుర్తింపు వచ్చిందని అన్నారు.

# ఇక భారీగా విద్యుదుత్పాదన

≫ చేస్తున్నారు. ఈ సందర్భంగా సిఎం జగన్ మాట్లాడుతూ ఇవాళ ప్రారంభించిన సబ్‌స్టేషన్లను స్థానికులకే అంకితం ఇస్తున్నామన్నారు. రైతులకు తొమ్మిదిగంటల పాటు పగటి పూట విద్యుత్తు అందిస్తున్నారు.ఇది అధికారంలోకి రాగానే తీసుకున్న నిర్ణయం అన్నారు. దేవుడి దయ,ప్రజలందరి చల్లని దీవెనలతో ఈ రోజు మంచి కార్యక్రమం చేస్తున్నా మన్నారు.14 జిల్లాల్లో విద్యుత్తు పంపిణీ వ్యవస్థ తాము తీసుకున్న నిర్ణయం వలన బలోపేతమవుతుందన్నారు.28 సబ్‌స్టేషన్‌ల్లో కొన్నింటిని ప్రారంభించామన్నారు.కొన్నింటికి శంకుస్థాపన చేసామన్నారు.రికార్డు స్థాయిలో పనులు ప్రారంభించిన సబ్‌స్టేషన్లు పూర్తి అవుతాయన్నారు.గోదావరి ముంపు ప్రాంతాల్లో చింతూరు,వీఆర్‌పురం,ఎటపాక తదితర ప్రాంతాల్లో ఇటీవల తిరిగినప్పుడు సబ్‌స్టేషన్లు లేకపోవడం వల్ల ఇబ్బందులు వస్తున్నాయన్నారు.ఆ సమస్యను పరిష్కరిస్తూ అక్కడ సబ్‌స్టేషన్లు ఇవాళ ప్రారంభించానన్నారు. వాటినీ తాను ప్రజలకు అంకితమిచ్చానన్నారు.దాదాపు రూ.3099 కోట్లతో సబ్‌స్టేషన్లుకోసం ఖర్చు చేస్తున్నామన్నారు. ఇప్పటికే కొన్నింటిని ప్రారంభించామన్నారు. రూ.3400 కోట్లుతో 800 మెగావాట్లు సోలార్ పవర్ ప్రాజెక్టు నిర్మాణ ప్రారంభపనులు చేపడుతున్నామన్నారు. విద్యుత్తు రంగంలో తాజా పెట్టుబడుల వలన అదనపు ఉద్యోగాలు వస్తాయన్నారు.20 విద్యుతు సబ్‌స్టేషన్‌ల్లో 200మందికి ఉద్యోగవకాశాలు వస్తున్నాయన్నారు. 85- మెగావాట్ల సోలార్ విద్యుత్తు ప్రాజెక్టు వల్ల 1700మందికి ఉద్యోగాలు వస్తున్నాయి. హెచ్‌పిసిఎల్‌తో రూ.10వేల కోట్ల పెట్టుబడికి ఒప్పందం పెడుతున్నామన్నారు. సోలార్,విండ్.పీఎస్పీ, గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులను వీరు పెడుతున్నారన్నారు. దాదాపుగా 1500 మందికి ఉద్యోగావకాశాలు అందుబాటులోకి వస్తాయన్నారు. కాలుష్యరహిత విద్యుత్తు రాష్ట్రానికి మేలు చేస్తోందన్నారు. పలు విద్యుత్తు ప్రాజెక్టులను ఈ రోజు ఇక్కడి నుంచి ప్రారంభిస్తూ ఈ రంగంలో మరింత అభివృద్ధి సాధించే దిశలో అడుగులు ముందుకు వేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రత్యక్షంగా,వర్చువల్‌గా పాల్గొంటున్న ప్రతి ఒక్కరికి హృదయపూర్వక అభినందనలు అన్నారు. వీటన్నింటి కోసం దాదాపుగా రూ.6500కోట్లు పెట్టుబడి అవుతుందన్నారు.మరో వైపున అవేరా స్కూటర్లు తయారీ సంస్థకు శ్రీకారం చుడుతున్నామన్నారు.ఇప్పటికే ఇందులో 100కి ఉపాధి ఉంటే,మరో 100కి ఉపాధి లభిస్తుందన్నారు. రాష్ట్రంలో ట్రాన్‌మిషన్ కెపాసిటిని పెంచుతూ నాణ్యమైన రైతుకు విద్యుత్తును అందిస్తున్నామన్నారు. ఇది మరింతగా పెంచాలన్నదే తమ ప్రభుత్వ కీలక లక్ష్యమన్నారు.విద్యుత్తు రంగంలో మనం అనుహ్యమైన మార్పులు తీసుకుని వస్తున్నామన్నారు.ఈ రంగంలో మనం తీసుకుని వస్తున్న మార్పులు సామాన్యులనుంచి అందరికి ఉపయోగమన్నారు. రైతులకు ఎటువంటి విద్యుత్తు ఇబ్బంది లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. ఇంధన రంగంలో మనం ఆహ్వానించిన మేరకు పెట్టుబడులు వస్తున్నాయి.ఇవి రాబోయే రోజుల్లో మరింత విస్తృతమవుతాయన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ. పారిశ్రామిక, డోమెస్టిక్ రంగాల్లో విద్యుత్తు సమస్యలు ఉండకూడదన్నదే తమ లక్ష్యమన్నారు. డిస్కమ్‌ల పరిధిలో ఎప్పటికప్పుడు రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా విద్యుత్తును అందుబాటులో ఉంచే ప్రయత్నం జరుగుతుందన్నారు. గ్రామీణ స్థాయిలో భవిష్యత్తులో అన్ని ప్రాంతా లకు అందుబాటులో ఉండే విధంగా సబ్‌స్టేషన్లు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.శివారు ప్రాంతాలకు సైతం విద్యుత్తును నిరాటకంగా సరఫరా అయ్యేందుకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు.

వీటిని మరింత పటిష్టం చేస్తామన్నారు.ఇంధనశాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ విద్యుత్తు రంగంలో ప్రభుత్వం అనేక సంస్కరణలను తీసుకుని వచ్చిందన్నారు. సిఎం జగన్ ఇచ్చిన మాటను అనుసరించి వ్యవసాయం, ఆక్వా, పశుసంవర్ధకం, ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఇతరులు 39.64 లక్షల మంది లబ్దిదారులకు ఈ అక్టోబరు నెలాఖరు నాటికి రూ.46,581 కోట్లు రాయితీ ఇచ్చామన్నారు.పెట్టుబడుల సదస్సులో జరిగిన ఒప్పందాలను అనుసరించి రూ.52,015 పెట్టుబడులు గ్రౌండ్ అయ్యాయన్నారు. అంతేకాకుండా ఈ రంగంలో 12,686 మందికి ఉద్యోగవకాశాలు కల్పించామన్నారు.

ఉచిత విద్యుత్తు కోసం రూ.1700కోట్లు ఖర్చు పెట్టామన్నారు. పూర్తి స్థాయిలో ఫీడర్లు ఏర్పాటు చేసామన్నారు. ఎపి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్,ఎండి ఎపి జెన్కో,జెఎండీ ఎపి ట్రాన్స్‌కో కెవీఎన్ చక్రధర్‌బాబు, జెఎండి విజిలెన్స్ సెక్యూరిటీ బి,మల్లారెడ్డి ఆయా డిస్కంల సిఎండిలు పృధ్వితేజ్, జె.పద్మజనార్ధనరెడ్డి, కె.,సంతోషరావు, సోలార్ పవర్ కార్పోరేషన్ ఇంచార్జి ఎండీ/సిఇఒ కమలాకర్ బాబు, ఎపి ట్రాన్స్‌కో గ్రిడ్ డైరెక్టర్ ఏవీకే భాస్కర్, డైరెక్టర్ ఫైనాన్స్ టీ.వీరభద్రరెడ్డి, ట్రాన్స్‌కో విజిలెన్స్ జెఎండీ మల్లారెడ్డి, ఆయానా, స్ప్రింగ్ అగ్నిత్రా, సోలార్ ఎనర్జీ, ఎపి సిక్స్ ప్రైవేటు లిమిటెడ్, అవేరా ఏఐ మెబిలిటీ ప్రైవేట్ లిమిటెడ్ ఇతర ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



మంగళవారం హైదరాబాద్‌లో జిహెచ్‌ఎంసి కార్మికులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్

# డిసెంబర్ 8కి వాయిదా

≫ నాయుడుకు ఎపి హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. మధ్యంతర బెయిల్‌ను అనుసరించి ఆయన ఈ నెల 28న రాజమండ్రి సెంట్రల్ జైలుకు వెళ్ళాల్సి న అవసరంలేదని హైకోర్టు స్పష్టం చేసింది. మధ్యంతర బెయిల్ మంజూరు సమయంలో విధించిన షరతులు ఈ నెల 28 వరకే వర్తిసా_యని స్పష్టం చేసింది.29వ తేది నుంచి రాజకీయ ర్యాలీలు,సభల్లో చంద్రబాబు పాల్గొనవచ్చని న్యాయమూర్తి తెలిపారు. అయితే ఈ నెల 30న ఎసిబి కోర్టు ముందు చంద్రబాబు హాజరు కావాలని చంద్రబాబుకు బెయిల్ మంజూరు చేసిన న్యాయ మూర్తి జస్టిస్ మల్లిఖార్జునరావు ఆదేశించారు. చికిత్సకు సంబంధించిన నివేదికను ఎసిబి కోర్టులో అందించాలని ఆదేశాలు జారీచేసారు.స్కిల్ డెవలప్ మెంట్ కేసులో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఏపీ హైకోర్టు ఈనెల 20వ తేదిన ఇచ్చిన సాధారణ బెయిల్‌ను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భారత అత్యున్నత న్యాయ స్థానంలో పిటిషన్ దాఖలు చేసింది.

ఈ పిటిషన్‌పై ఈ నెల 28వతేది మంగళ వారం సుప్రీంకోర్టు విచారణ నిర్వహించే అవకాశాలున్నాయి. జస్టిస్ బేలా ఎం,త్రివేది, జస్టిస్ సతీష్ చంద్ర శర్మ నేతృత్వంలో 16వ కోర్టులో ఐటం నెంబరు 64కింద ఈ కేసు లిస్టు అయింది.స్కిల్ కేసులో చంద్రబాబు అవినీతికి పాల్పడి,ఆ నిధులను తెలుగుదేశం పార్టీ ఖాతాలకు మళ్లించారనేందుకు సిఐడి ఎలాంటి ఆధారాలు సమర్పించలేదంటూ చంద్రబాబు తరపు న్యాయవాదులు ఎపి హైకోర్టులో వాదించారు. సిఐడి న్యాయవాదులు తమ వాదనను విన్పించారు.అయితే ఆరోగ్యకారణాలు, చంద్రబాబు తరపు న్యాయవాదుల వాదనలను పరిగణనలోకి తీసుకుని ఎపిహైకోర్టు చంద్రబాబుకు సాధారణ బెయిల్ ఇచ్చింది.అయితే సందర్భంలో హైకోర్టు న్యాయమూర్తి మిని ట్రయల్ నిర్వహించడంతో పాటు, వాస్తవాలను పరిగణనలోకి తీసుకోవడంలో పొరబడిందని,అందువలన చంద్రబాబు బెయిల్ రద్దు చేయాలని కోరుతూ ఎపి సిఐడి సుప్రీం కోర్టును ఈ నెల 21 ఆశ్రయంచింది, మెరిట్స్‌పై అభిప్రాయం వ్యక్తం చేయడం ద్వారా హైకోర్టు తన పరిధిని ఉల్లంఘించిందని, చంద్రబాబు బెయిల్ రద్దు చేయాలని సిఐడి భారత అత్యున్నత న్యాయస్థానాన్ని అభ్యర్ధించింది.ఈ నేపథ్యంలో మంగళవారం చంద్రబాబు బెయిల్ పిటిషన్‌ను విచారించిన జస్టిస్ బేలా ఎం,త్రివేది, జస్టిస్ సతీష్‌చంద్ర శర్మ నేతృత్వంలోని ధర్మాసనం చంద్రబాబు హైకోర్టు ఇచ్చిన బెయిల్ రద్దు అంశాన్ని వచ్చే నెల 8న వరకు స్కిల్‌స్కామ్ కేసులో ఆయన ఎటువంటి వ్యాఖ్యలు చేయకూడదని ఆదేశించింది. అయితే ర్యాలీలు,రాజకీయ కార్యకలాపాల్ల పాల్గొనవచ్చునని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

# పథకాలు

≫ చేయడంతో పాటు,ఆయా కార్పోరేషన్లు నామినేటేడ్ ఛైర్మనులను ఏర్పాటు చేసామన్నారు. ఇందులో మహిళలకు ఛైర్మన్ పదవుల్లోను,డైరెక్టరు పదవుల్లోను 50శాతానికిపైగా అవకాశం కల్పించామన్నారు.139 బీసీకులాలకు న్యాయం చేసే దిశలో 56 బిసి కులాలకు కార్పోరేషన్లు ఏర్పాటు చేసామన్నారు. బిసి, ఉపకులాలకు ప్రాతినిధ్యం వహించేవిధంగా 56 బిసికార్పోరేషన్లు పనిచేస్తాయని సీఎం జగన్ స్పష్టం చేసారు.ప్రభుత్వం ఇస్తున్న సామాజిక భద్రతా పించన్లకు మాజీ జడ్పీటిసి, మాజీ ఎంపిటీసి, మాజీ సర్పంచ్‌లను కూడా అర్హులుగా నిర్ధారిస్తూ తక్షణం ఆదేశాలు జారీ చేయాలని ఆదేశాలు జారీ చేసామన్నారు.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:28/11/23

DAY - SINGAM SERIES Dr No:215
1st Prize Rs.100000/- 551478
2nd Prize Rs.7000/- 37505
3rd Prize Rs.3500/-
01512 03914 27407 35487 36881
61600 61799 85125 91249 96254
4th Prize Rs.200/-
1180 2308 3173 5642 7124 7421 8630
8850 9174 9352
5th Prize Rs.100/-
0055 1575 2040 2321 2882 4208 5230
6271 8460 8468
6th Prize Rs.50/-
0103 1693 3802 5113 5974 7339 8863
0455 2064 3815 5218 6096 7348 8944
0586 2145 3833 5253 6135 7499 9082
0677 2224 3908 5321 6218 7502 9369
0734 2231 3963 5332 6366 7865 9384
0781 2409 4045 5333 6379 7875 9494
0799 2466 4141 5374 6437 8063 9507
0992 2487 4256 5514 6546 8095 9512
1030 2554 4264 5533 6818 8198 9788
1152 2641 4608 5541 6859 8251 9962
1300 2917 4616 5590 6970 8305
1304 2965 4679 5839 7018 8360
1399 3223 4760 5928 7102 8443
1441 3332 4823 5935 7169 8521
1449 3481 4877 5969 7329 8837

DAY - KUIL SERIES Dr No:215
1st Prize Rs.100000/- 723659
2nd Prize Rs.7000/- 95303
3rd Prize Rs.3500/-
02643 13484 28652 66029 67002
73270 74345 75063 75821 78718
4th Prize Rs.200/-
1583 3586 4169 5459 6839 7146 7814
8014 8087 8151
5th Prize Rs.100/-
0883 1628 2369 2877 3263 5272 6113
7489 8256 8291
6th Prize Rs.50/-
0062 1389 2970 4415 5753 7559 9160
0151 1484 2977 4435 5841 7591 9267
0163 1760 3061 4468 5912 7663 9454
0166 1870 3180 4480 6096 7672 9527
0230 1926 3221 4566 6153 7736 9608
0466 2081 3356 4594 6212 7747 9657
0597 2118 3379 4688 6220 7930 9668
0669 2212 3469 4750 6684 8234 9672
0730 2216 3572 4838 6857 8293 9709
0787 2442 3673 4984 7062 8442 9883
0819 2504 3889 5218 7164 8507
0918 2526 3972 5288 7316 8544
0929 2575 4296 5536 7318 8869
1104 2718 4297 5581 7535 9023
1118 2943 4351 5725 7551 9158

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:28/11/23

DAY - ROSA SERIES Dr No:215
1st Prize Rs.100000/- 898824
2nd Prize Rs.7000/- 30447
3rd Prize Rs.3500/-
01952 31022 35791 45674 50427
56006 56731 74724 97657 98664
4th Prize Rs.200/-
0673 1008 2408 4543 6297 7151 7596
7854 9351 9448
5th Prize Rs.100/-
1125 1154 1788 3250 4693 5266 6320
6554 7583 9672
6th Prize Rs.50/-
0090 1728 2920 4290 5921 7554 8943
0137 1891 2926 4438 6059 7571 9099
0144 1973 3034 4758 6092 7761 9475
0284 1987 3073 4864 6247 7777 9536
0715 2109 3166 5188 6258 7815 9557
0734 2335 3174 5267 6278 7827 9605
0763 2390 3296 5515 6321 7987 9654
0818 2399 3340 5533 6460 8070 9835
1131 2427 3397 5565 6685 8113 9986
1175 2481 3444 5576 6840 8238 9996
1351 2615 3774 5618 6868 8325
1390 2772 3800 5738 7240 8437
1442 2840 3999 5755 7324 8576
1574 2859 4007 5855 7402 8757
1642 2873 4117 5864 7509 8760

DAY - DEAR SERIES Dr No:215
1st Prize Rs.100000/- 237980
2nd Prize Rs.7000/- 38159
3rd Prize Rs.3500/-
12635 19208 37153 39725 61944
67179 71442 72937 75579 94230
4th Prize Rs.200/-
0170 0412 1308 1450 3663 5843 6964
8914 9469 9960
5th Prize Rs.100/-
3214 4825 5317 6829 6904 7390 7872
8988 9491 9565
6th Prize Rs.50/-
0084 1739 3534 4353 5723 7595 9108
0115 1788 3543 4370 5825 7655 9217
0229 1893 3578 4500 6062 7703 9315
0275 1919 3674 4609 6133 7760 9410
0313 2208 3721 4615 6179 7817 9511
0427 2263 3724 4652 6181 7848 9580
0448 2302 3761 4731 6235 7858 9645
0584 2415 3778 4733 6266 7925 9755
0715 2698 3818 4765 6549 7938 9798
0841 2715 3930 4815 6616 8083 9914
1280 2836 3948 5001 6751 8165
1306 2863 3960 5325 7279 8279
1346 3212 4027 5351 7395 8360
1405 3341 4065 5416 7482 8659
1489 3346 4348 5619 7526 8697

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:28/11/23

DAY - THANGAM SERIES Dr No:215
1st Prize Rs.100000/- 488126
2nd Prize Rs.7000/- 58476
3rd Prize Rs.3500/-
15790 43384 55026 56124 64404
76011 82669 93614 94417 95011
4th Prize Rs.200/-
1059 3293 3522 3776 6515 6658 6704
7141 8038 9414
5th Prize Rs.100/-
1742 2430 2467 3138 5165 5260 6856
7336 8687 9517
6th Prize Rs.50/-
0173 1510 2928 4570 5991 7121 9156
0309 1612 2976 4642 6025 7283 9175
0366 1755 3072 4907 6036 7288 9244
0582 1766 3108 4968 6138 7334 9315
0924 1899 3157 5174 6167 7412 9474
0944 2005 3265 5181 6296 7421 9479
0956 2229 3399 5304 6388 7985 9535
0963 2355 3495 5322 6409 8019 9750
1102 2396 3502 5331 6471 8182 9948
1131 2519 3539 5354 6503 8244 9978
1245 2580 3632 5811 6673 8278
1258 2607 3643 5839 6697 8588
1324 2743 3814 5843 6720 8807
1459 2854 4259 5951 6806 8853
1466 2915 4365 5952 6966 9017

DAY - VAIRAM SERIES Dr No:74
1st Prize Rs.50000/- 371312
2nd Prize Rs.7000/- 12848
3rd Prize Rs.3500/-
17299 24896 30684 53319 60190
69046 77147 79761 91296 98997
4th Prize Rs.200/-
2136 3488 3740 4771 5970 6498 8128
8512 9586 9783
5th Prize Rs.100/-
1160 2139 2223 3869 4531 5948 6612
9246 9306 9359
6th Prize Rs.50/-
0085 2023 3443 4338 5752 6825 8920
0166 2113 3451 4379 5788 6876 9065
0225 2143 3462 4398 5863 6959 9107
0331 2183 3505 4642 5927 7079 9150
0449 2313 3514 4765 5956 7243 9169
0507 2338 3516 4826 6026 7344 9256
0508 2433 3663 4889 6033 7549 9341
0552 2528 3752 5069 6149 7680 9372
0609 2535 3790 5181 6292 7813 9444
0691 2728 3936 5208 6399 7843 9992
1697 2744 3955 5246 6512 8123
1708 3058 3957 5396 6555 8221
1724 3252 4112 5440 6556 8384
1820 3302 4174 5508 6570 8394
1917 3351 4312 5559 6734 8662

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:28/11/23

DAY - NALLANERAM SERIES Dr No:215
1st Prize Rs.50000/- 413249
2nd Prize Rs.7000/- 43570
3rd Prize Rs.3500/-
04919 09472 15260 16673 20505
31501 39217 43092 52281 72609
4th Prize Rs.200/-
0028 1770 4196 4248 4796 5342 6397
6826 7958 9294
5th Prize Rs.100/-
1078 1091 1769 2233 2871 2879 3681
4608 8374 9492
6th Prize Rs.50/-
0106 2058 3766 5220 6458 7926 8543
0444 2078 3916 5329 6589 7959 8845
0450 2082 3988 5507 6768 7989 8919
0619 2104 4088 5643 6804 8121 9034
0770 2203 4135 5769 7052 8131 9109
1044 2318 4175 5791 7135 8153 9291
1048 2646 4376 5810 7190 8158 9423
1200 2863 4447 5907 7235 8242 9455
1263 2916 4554 5922 7371 8253 9502
1337 3010 4555 6066 7404 8339 9696
1429 3315 4780 6077 7461 8344
1476 3350 4967 6107 7667 8415
1500 3541 5099 6125 7744 8489
1783 3606 5135 6208 7837 8492
1851 3686 5167 6394 7876 8493

DAY - MANI SERIES Dr No:74
1st Prize Rs.50000/- 625161
2nd Prize Rs.7000/- 12841
3rd Prize Rs.3500/-
14433 15531 16790 38760 61610
63842 66443 69332 85178 85930
4th Prize Rs.200/-
0757 2521 3003 4651 5367 5452 5625
6343 7311 9388
5th Prize Rs.100/-
0410 1300 1591 2069 3152 3903 5354
5502 6623 9142
6th Prize Rs.50/-
0024 1552 3305 4753 5802 6810 8262
0081 1635 3326 4776 5805 6959 8290
0164 1661 3376 4795 5985 7139 8372
0276 1667 3471 5053 6020 7159 8481
0353 1669 3525 5086 6081 7245 8610
0395 1746 3884 5152 6127 7531 8700
0416 1799 3896 5207 6136 7539 9164
0599 1938 4074 5215 6137 7545 9420
0601 2030 4193 5232 6293 7727 9492
0817 2192 4259 5393 6303 7799 9694
0974 2204 4368 5441 6344 7803
1150 2364 4377 5529 6640 7816
1313 2473 4398 5546 6749 8080
1338 2504 4399 5563 6753 8107
1525 2585 4653 5742 6773 8132

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:28/11/23

DAY - KUMARAN SERIES Dr No:215
1st Prize Rs.50000/- 632784
2nd Prize Rs.7000/- 22890
3rd Prize Rs.3500/-
09728 23387 28594 29325 29526
31421 50282 55388 82865 94230
4th Prize Rs.200/-
0957 0961 1283 5559 6571 7069 7573
7899 9235 9590
5th Prize Rs.100/-
0454 2552 3308 4100 4848 6709 7234
7647 8126 8851
6th Prize Rs.50/-
0195 1646 2810 3948 6105 6955 8730
0222 1651 2902 4476 6120 6957 8869
0237 1719 3108 4887 6137 7011 8916
0298 1857 3115 4914 6174 7084 8963
0732 1858 3220 4927 6394 7140 9286
0799 1882 3293 4980 6467 7221 9463
0825 1948 3353 5165 6490 7236 9606
1137 1982 3392 5484 6501 7596 9927
1191 2211 3590 5549 6569 7715 9959
1197 2220 3766 5553 6601 7793 9988
1484 2377 3819 5628 6621 7836
1507 2527 3865 5720 6628 8007
1553 2600 3897 5745 6640 8073
1575 2706 3898 5792 6719 8557
1600 2730 3903 5873 6794 8714

DAY - VISHNU SERIES Dr No:215
1st Prize Rs.50000/- 138451
2nd Prize Rs.7000/- 63542
3rd Prize Rs.3500/-
19867 27572 40207 49445 51075
55444 57086 74060 81717 95117
4th Prize Rs.200/-
0820 0966 2103 3426 3749 5629 8532
8540 8635 8705
5th Prize Rs.100/-
1803 2304 2617 3206 3567 4291 5386
6790 6856 9447
6th Prize Rs.50/-
0107 2117 3220 4586 5579 6848 8843
0139 2240 3486 4654 5667 6888 9123
0190 2286 3536 4877 5682 7459 9133
0295 2308 3546 4897 5685 7558 9159
0364 2336 3700 4917 5709 7655 9502
0388 2681 3716 5027 5792 7870 9515
0553 2687 3756 5059 5983 7995 9559
0570 2709 3948 5078 6106 8212 9612
0737 2834 4235 5114 6131 8258 9956
0999 2841 4312 5175 6156 8519 9962
1129 2875 4408 5223 6166 8602
1311 2980 4429 5292 6495 8704
1441 3056 4459 5296 6690 8774
1911 3104 4493 5395 6758 8800
2025 3172 4563 5523 6805 8829

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:28/11/23

SWARNALAXMI SERIES Dr No:215
1st Prize Rs.50000/- 948410
2nd Prize Rs.7000/- 61875
3rd Prize Rs.3500/-
15457 26642 37221 37927 48842
59528 61249 72755 83638 94711
4th Prize Rs.200/-
0194 0526 2531 3053 3469 4427 4849
6411 8733 9945
5th Prize Rs.100/-
1099 1154 3022 3330 4210 4823 5165
8523 8728 9546
6th Prize Rs.50/-
0024 1721 3113 4165 6193 7161 8416
0151 1724 3133 4306 6215 7277 8639
0202 1861 3270 4351 6278 7326 8982
0206 2027 3338 4482 6372 7371 9137
0208 2139 3581 4586 6419 7599 9409
0428 2182 3590 4592 6537 7731 9434
0450 2221 3750 4773 6554 7732 9435
0552 2249 3930 4797 6647 7741 9517
0715 2264 3940 5242 6654 7813 9829
0733 2353 3959 5291 6714 7814 9844
0770 2636 3964 5296 6737 7886
0897 2712 4002 5340 6781 8079
1142 2730 4038 5505 6803 8200
1184 2801 4077 5628 6818 8208
1536 3107 4155 5907 7061 8210

DAY - LION SERIES Dr No:74
1st Prize Rs.50000/- 836743
2nd Prize Rs.7000/- 25676
3rd Prize Rs.3500/-
14101 25187 36640 47171 47922
58591 69596 71279 82326 93520
4th Prize Rs.200/-
2635 2724 2759 3333 4159 6230 7679
9741 9877 9907
5th Prize Rs.100/-
0437 0966 1384 4828 5054 5483 5580
5811 6581 7802
6th Prize Rs.50/-
0349 1995 3915 4833 6132 7842 9164
0474 2269 3998 4834 6195 7945 9263
0765 2316 4120 4922 6232 7967 9388
0767 2332 4143 4954 6249 8084 9427
0890 2395 4147 4967 6361 8122 9575
0971 2488 4245 5065 6445 8250 9695
1082 2536 4273 5319 6558 8322 9827
1123 2786 4308 5324 6616 8360 9864
1126 2857 4310 5367 6665 8469 9929
1330 3090 4326 5423 7110 8650 9951
1559 3221 4333 5521 7117 8681
1710 3323 4479 5689 7158 8704
1739 3843 4668 5715 7247 8890
1798 3898 4750 5725 7261 8909
1962 3909 4752 5866 7503 8951

# గంజాయి కేపిటల్‌గా మార్చిన జగన్

≫ టల్ ఆఫ్ ఇండియాగా ఉండేదని కియా, ఫాక్స్ కాన్ లాంటి కంపెనీలు వచ్చాయన్నారు. జగన్ హయాంలో బూమ్ బూమ్, ప్రెసిడెంట్ మోడల్ వచ్చాయని యువత పవర్ ఏంటో మొదటి సారి ఓటర్లుగా మీరు జగన్‌కి చూపించాలని హితవుపలికారు. దివంగత బాలయోగి అమలాపురం రైల్వే లైన్ కోసం ఎంతో కృషి చేశారని పనులు మధ్యలోనే ఆగిపోయాయని 2014లో అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్రాన్ని ఒప్పించి చంద్రబాబు పనులు ప్రారంభించేలా చేశారన్నారు. జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పనులు నిలిపి వేశారన్నారు. 25కి 25 పార్లమెంట్ సీట్లు టిడిపికి ఇవ్వండి అధికారంలోకి వచ్చిన మూడేళ్లలో అమలాపురం రైల్వేలైన్‌తో పాటు మెరుగైన రోడ్లు వేస్తామని హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అని ఎవరైనా అడిగితే చెప్పే పరిస్థితి లేకుండా చేశాడని సిఎం జగన్‌ని దుయ్యబట్టారు. జగన్ ప్రభుత్వం అడ్వకేట్లను కూడా ఇబ్బంది పెడుతుందని ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో భూ వివాదాల పరిష్కారం కోర్టులో కాకుండా రాజకీయ నాయకులు ప్రమేయంతో జరిగే వ్యవస్థ తీసుకురావాలని అనుకుంటున్నా రన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో ప్రజల ఆస్తులపై పెత్తనం చెయ్యాలని జగన్ ఆలోచిస్తున్నాడని టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్ తెచ్చిన కొత్త ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేస్తామని ప్రకటించారు. టిడిపి అధికారంలోకి వచ్చాక ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ప్రారంభిస్తామని టిడిపి, జనసేన అధికారంలోకి వచ్చిన వెంటనే పాత ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ప్రారంభిస్తామని యువత రాజకీయాల్లోకి రావాలని మహిళలు రాజకీయాల్లోకి రావాలని మార్పు కోసం మీరు ముందుకు రావాలని సూచించారు. టిడిపి, జనసేన అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.20లక్షలు ఉద్యోగాలు కల్పిస్తామని ప్రతీ ఏడాది ఒక పద్ధతి ప్రకారం పెండింగ్‌లో ఉన్న అన్ని ప్రభుత్వ పోస్టులు భర్తీ చేస్తామని ప్రతీ ఏడాది నోటిఫికేషన్ ఇస్తామని ప్రకటించారు. జగన్ పాలన ముగిసేసరికి ఎపి అప్పు రూ.12 లక్షల కోట్లకు చేరుతుం దని జగన్ గ్రో ఇంజిన్‌ని ఆపేశాడని ఆరోపించారు. జగన్ వలన రాష్ట్రం పరువు పోయిందని అమర్‌రాజా లాంటి అనేక కంపెనీలను పక్క రాష్ట్రానికి తరిమేశాడని దుమ్మెత్తి పోశారు. రాష్ట్రంపై పోయిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడం అంత సులభం కాదని రాష్ట్రం పరువు నెలబెట్టడం ఒక్క చంద్రబాబుతోనే సాధ్యమని, టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే కేజీ నుండి పిజి వరకూ సిలబస్ ప్రక్షాళన చేస్తామని విద్యార్థి స్థాయి నుండే మహిళలు విలువ తెలిపి గౌరవించే విధంగా ప్రత్యేక పాఠాలు ప్రవేశ పెడతామని మహిళల్ని ఇబ్బంది పెట్టే వారిని శిక్షిస్తామన్నారు. జగన్ భర్తీ చేస్తానని అన్న 2.30 లక్షల ఉద్యోగాలు ఎక్కడ అని నిలదీశారు. జగన్‌వలన ఎపిలో ప్రతీ వీధిలో గంజాయి దొరుకుతుందన్నారు. స్కూల్ దగ్గర నుండి మెడికల్ కాలేజ్ వరకూ అందర్ని గంజాయికి బానిసలుగా చేస్తున్నారని అన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామన్నారు.

# 41 మంది 'టన్నెల్' కూలీలు

≫కులను మొత్తంగా బయటకు తీసుకురాగలిగారు. మొత్తం అందరినీ అంబులెన్స్‌ల్లో సమీప ఆసుపత్రులకు తరలించారు. అంతేకాకుండా అత్యవసర సమయంలో వైద్యసేవలకోసమని ఆర్మీకి చెందిన చినూక్ హెలికాప్టర్‌ను కూడా తీసుకువచ్చారు. అంతేకాకుండా మొత్తం 41 మంది కార్మికులకోసం 41 అంబులెన్స్‌లు కూడా సిద్ధంచేసారు. అలాగే అత్యవసర వైద్య సేవలు అందుకునేందుకు వీలుగా ఈ 41 అంబులెన్స్‌లకు దారి ఇచ్చేందుకు గ్రీన్‌కారిడార్‌ను ఏర్పాటుచేసారు. ఈ వైద్య సాయం కేంద్రం 30 కిలోమీటర్ల దూరంలోని చిన్యాలిసౌర్‌వద్ద ఏర్పాటుచేసారు. ఉత్తరకాశి టన్నెల్ ఆపరేషన్‌లోభాగంగా 4.5 కిలోమీటర్ల నిర్మాణంలో ఉన్న సొరంగంలో ఈకార్మికులు చిక్కుకుపోయిన సంగతి తెలిసిందే. ప్రతిష్టాత్మకమైన చార్‌ధామ్ ప్రాజెక్టులో భాగంగా ఈ టన్నెల్ నిర్మాణం చేపట్టారు. అన్ని వాతావరణపరిస్థితుల్లోను తట్టుకుని నిలిచేవిధంగా కనెక్టివిటీని పెంచేందుకు ఈ టన్నెల్ నిర్మాణం అవుతోంది. ఉత్తరాఖండ్, బద్రీనాథ్; కేదార్‌నాత్; గంగోత్రి, యమునోత్రిలను కలిపేందుకు వీలుగా ఈ టన్నెల్ నిర్మాణం చేపట్టారు. ఈ టన్నెల్‌నే సిల్‌క్యాకరా టన్నెల్ అని పిలుస్తారు. దండల్‌గాంవ్‌లోని సిల్‌క్యారా ప్రాంతాన్ని ఈ టన్నెల్ కలుపుతుంది. డబుల్‌లేన్ టన్నెల్‌గాను చార్‌ధామ్ ప్రాజెక్టులో అత్యంత పొడవైన టన్నెల్‌గా ఉంది. సిల్‌క్యారా వైపు 2.4 కిలోమీటర్లు, 1.75 కిలోమీటర్లు ఇతరవైపున ఈ టన్నెల్ నిర్మాణం చేస్తున్నారు. పూర్తి అయితే గంటసమయం ఆదా అవుతుంది. హైదరాబాద్ ప్రాంతానికి చెందిన నవయుగ ఇంజనీరింగ్ కంపెనీ ఈ టన్నెల్ నిర్మాణం చేపట్టింది. ఇలాంటి ఎన్నో ప్రాజెక్టులు గతంలోచేసిందని అధికారులు చెపుతున్నారు. ఈనెల 12వ తేదీ 205నుంచి 260 మీటర్లమధ్యలోని టన్నెల్ ఒక్కసారిగా కూలిపోయింది. 260 మీటర్లవద్ద కార్మికులు చిక్కుకుపోయారు. వారు బయటకు వచ్చే మార్గం పూర్తిగా మూసుకుపోయింది. దీనితో గడచిన 17 రోజులుగా కార్మికుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిపోయింది. చివరకు ప్రభుత్వ కృషి, ఎన్‌డిఆర్‌ఎఫ్; ర్యాట్‌హోల్‌మైనింగ్ నిపుణుల కృషితో 41 మందిని వెలికి తీసుకురాగలిగారు. ముందు 57 మీటర్ల పొడవున పైపులైన్ వేసి కార్మికులవద్దకు చేరాలని నిర్ణయించిన అధికారులు ఆగర్ యంత్రంతో డ్రిల్లింగ్‌చేపట్టారు. ఈ మిషన్ 47 మీటర్లు తవ్విన తర్వాత ప్రమాదవశాత్తూ సొరంగంలోని ఇనుప పట్టీని ఢీకొనడంతో బ్లేడ్లు విరిగిపోయి పనిచేయలేదు. కొండపైనుంచి నిట్టనిలువునా డ్రిల్లింగ్ పనులుచేపట్టారు. అదేసమయంలో సొరంగంలో చిక్కుకున్న అగర్‌మిషన్ శిథిలాలను కట్టర్‌తో తొలగించారు. 12 మంది ర్యాట్‌హోల్ మైనర్ల సాయంతో డ్రిల్లింగ్ ఫనిచేపట్టి పూర్తిచేసారు.

**తొలిసారిగా బయటకు వచ్చిన కూలీకి సిఎం ధామి స్వాగతం**

సిల్‌క్యారా టన్నెల్‌లో కూలిపోయి 17 రోజులపాటు సొరంగంలో చిక్కుకుపోయిన కార్మికులను ఎట్టకేలకు బయటకు తీసుకువచ్చారు. హైవే శాఖలమంత్రి వికెసింగ్, ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కరసింగ్ ధామిలో సొరంగం ప్రాంతం వద్దనే ఉండి పరిశీలించారు.మొదటిసారిగా బయటకు వచ్చిన కూలీని సిఎం పుష్కర్‌సింగ్, కేంద్రమంత్రి వికెసింగ్‌లు పూలమాలలు వేసి స్వాగతం పలికారు. ఒక్కో కార్మికుడిని ఐదునుంచి ఏడు నిమిషాలలోపే మొత్తం అందరినీ బయటకు తీసుకునివచ్చారు.

## వారం - వర్జ్యం

తేది : 29-11-2023, బుధవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
విదియ మ.1.57, మృగశిర మ.1.58,
వ.రా.10.44-12.24, దు.ఉ.11.33-12.17
శుభసమయం ఉ.6.00-6.40
అనురాధ కార్తె
రాహుకాలం మ.12.00-1.30 వరకు

## వార్తాఫలం

**మేషం:** బాధ్యతల నిర్వహణలో వెనుకడుగు వేయరు. శుభకార్యాలు సానుకూల పడతాయి.

**వృషభం:** వ్యక్తిగత రహస్యాలు బయటకు వెల్లడి చేసే వారితో తగు జాగ్రత్తలు వహించండి.

**మిథునం:** సహోద్యోగులతో సఖ్యతను కలిగి ఉంటారు. నూతన వ్యక్తులతో పరిచయాలు

**కర్కాటకం:** ఆర్థిక వ్యవహారాలను ఒక గాడిలోనికి తీసుకు రాగలుగుతారు. ధనలాభం.

**సింహం:** సంతాన విద్యా, విషయాలపైన దృష్టిని కేంద్రీకరిస్తారు. ఉత్తరప్రత్యుత్తరాలను సాగిస్తారు.

**కన్య:** అనుకున్న విధంగా నూతన కార్యక్రమాలను ప్రారంభించగలుగుతారు.

**తుల:** ఆస్థి తగాదాలు తీరి లబ్దిని పొందుతారు. దూరప్రాంత ప్రయాణ సూచన. వస్తులాభం.

**వృశ్చికం:** ఒకటికి రెండుసార్లు ఆలోచించి నిర్ణయాలు తీసుకోవడం మంచిది. వాహనయోగం.

**ధనుస్సు:** బాధ్యతల బరువుకన్నా కొండను మోయడం తేలికని భావిస్తారు. దైవదర్శనం చేసుకుంటారు.

**మకరం:** వీసా,పాస్ పోర్ట్ వంటి అంశాలు అనుకూలంగా ఉంటాయి. ఆర్థికంగా బాగుంది.

**కుంభం:** ప్రత్యర్థుల బలాబలాలను తెలుసుకుంటారు. మానసిక వత్తిడి అధికంగా ఉంటుంది.

**మీనం:** వాయిదా పడుతున్న ఒక మొండి విషయంలో అనుకూల ఫలితాలను నేడు సాధించగలుగుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# శ్రీకాళహస్తిలో వెల్లివిరుస్తున్న ఆధ్యాత్మిక చింతన

**శ్రీకాళహస్తి, నవంబర్ 28 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ఆధ్యాత్మిక చింతన వెల్లి విరుస్తుంది. ధార్మిక దివ్యక్షేత్రంలో ప్రతి రోజూ ధార్మిక కార్యక్రమాలతో తులతూగుతుంది. స్థానిక భక్తులే కాకుండా దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కూడా ఆధ్యాత్మిక చింతతనలో తన్మయత్వం పొందుతున్నారు. మంగళవారం శ్రీకాళహస్తీశ్వరాలంలో వెలసిన చెంగల్వరాయస్వామి, తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడాయి. ఇసుకేస్తే రాలనంత రద్దీ చోటు చేసుకుంది, స్వామి వారికి షోడషాభిషేకాలు నిర్వహించారు. సోమవారం ఓమోస్తారు వస్తం కురిసినా మంగళవారం ఆలయానికి భక్తులు సంఖ్య ఏమాత్రం తగ్గలేదు.

పట్టణానికి ఓ వైపు దుర్గంబా కొండ మరో వైపు సుబ్రమణ్యం స్వామి ఆలయం కుమారస్వామి తిప్పగా వెలసి భక్తుల కొంగుబంగారంగా విరాలజిల్లుతుంది. మంగళవారం పట్టణంలోని సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం అలాగే శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం, శ్రీకాళహస్తీశ్వరాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి, ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలో విశేషాభిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా తేరువీధిలో వెలసిన 'షణ్ముఖ స్వామి' ఆలయంలో స్వామికి షోడషాభిషేకాలు నిర్వహించారు. వందలాది లీటర్ల పాలు, పెరుగు, తేనే, విభూది, గంధం, కుంకుమ, పసుపు, సకల సుగంధ ద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు. చూపరులను ఇట్టు ఆకట్టుకునే రీతిలో అర్చకులు ప్రసాద్, మురళిలు తీర్చి దిద్దుతున్నారు.

కుమారస్వామి ఆలయాలకు పోటెత్తున్న భక్తులు:

శ్రీకాళహస్తి పట్టణంలోనూ, ఆలయంలో పలు సుబ్రమణ్యం స్వామి ఆలయాలున్నాయి. అయితే తేరువీధిలో ఆలయప్రధానార్చకులు స్వర్గీయ బాబు గురుకుల్స్‌కు చెందిన ఆలయం షణ్ముఖ స్వామి ఆలయం. ఇక్కడ సుబ్రమణ్యం స్వామి ఆరుముఖాలతో వెలసి దర్శనమిస్తున్నారు. ఈ ఆలయం పట్టణ నడిబొడ్డులో ఉండటంతో ఇక్కడకు పట్టణ నలు మూలల నుంచి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. భక్తులు ప్రతి ఒక్కరు పాలను, పెరుగును అందిస్తున్నారు. వాటితో అభిషేకాలు నిర్వహిస్తున్నారు. ఇక ఇక్కడ స్వాములు నిర్వహిస్తున్న అలంకారాలు ఇట్టే ఆకట్టుకుంటున్నాయి. ఇక భక్తులు వచ్చిన వారికి దాన ధర్మాలు చేస్తున్నారు. ఇక్కడ వెలసిన వినాయకుడు మహిమాన్వితుడని చెబుతారు. ఉదయం సూర్యోదయం నుంచి రాత్రి 9గంటల వరకు ఈ ఆలయంలో విశేష పూజలు, అలంకారాలు నిర్వహిస్తున్నారు. కాగా ఆలయంలోని రంగుల గోపురం పక్కనే వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ముఖ్యంగా ఇక్కడి ఆలయాల్లో కణితలు వచ్చిన వారు స్వామికి బెల్లం ముద్దలను నైవేద్యంగా పెట్టి పట్టణ నడిబొడ్డులోని నారద పుష్కరిణిలో వేస్తున్నా. కొన్ని వారాలకు వారికి నయం అవుతుందనే నమ్మకం ఉంది.



# తిరుమల సమాచారం

## ఆ పదిరోజులు సిఫార్సులకు చెక్!

### సామాన్యభక్తులకే వైకుంఠద్వార దర్శనం

### డిసెంబర్ 23నుండి 2024 జనవరి 1వరకు

**తిరుమల, నవంబర్ 28ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ వైష్ణవాలయాలలో అత్యంత పవిత్రమైన ధనుర్మాసంలో వచ్చే ఏకాదశి, ద్వాదశిఘడియల్లో వైకుంఠద్వారదర్శనం ముక్తికి మార్గంగా హిందూభక్తులు భావిస్తారు. ఈ ఏడాది డిసెంబర్ 23వతేదీ వైకుంఠ ఏకాదశి ఘడియలు రావడంతో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠద్వారాన్ని పదిరోజుల పాటు తెరచి ఉంచి భక్తులకు మోక్షమార్గం ప్రవేశం కల్పిస్తారు. ఈ ఏడాది కూడా తిరుమల ఆలయంలో డిసెంబర్ 23వ తేదీ నుండి 2024 జనవరి 1వతేదీ వరకు వైకుంఠద్వారదర్శనం కల్పించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించింది. ఇందుకు అవసరమైన దర్శన టిక్కెట్లను ఆన్‌లైన్‌లో ఇప్పటికే 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లు 2.25లక్షలు, శ్రీవాణి రోజుకు 2వేల టిక్కెట్లు లెక్కన 20వేలు విడుదల చేశారు. ఆఫ్‌లైన్‌లో తిరుపతి, తిరుమలలో విడుదల చేయడానికి టిటిడి ఏర్పాట్లు చేస్తోంది. ఆఫ్‌లైన్‌లో తిరుపతిలోని 9కేంద్రాలలో 100 కౌంటర్లలో డిసెంబర్ 22వతేదీ నుండి 10రోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు రోజుకు 50వేల లెక్కన 4.25లక్షలు విడుదల చేయనున్నారు.

డిసెంబర్ 23వతేదీ నుంచి జనవరి 1వతేదీ వరకు తిరుమలేశుని ఆలయంలో ప్రత్యేక దర్శనాలు చంటిపిల్లలు, దివ్యాంగులు, వృద్దులు, ఎన్ఆర్ఐలు దర్శనాలను రద్దుచేయడం జరిగింది.

## అందరి సమన్వయంతో ప్రధాని మోడీ పర్యటన విజయవంతం

### - అనంతపురం రేంజి డిఐజి అమ్మిరెడ్డి



**తిరుమల, నవంబర్ 28ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి జిల్లాలోని పోలీసుశాఖ అధికారులు, జిల్లా యంత్రాంగం, టిటిడి అధికార గణం అందరి సహకారంతో భారత ప్రధాని నరేంద్రమోదీ తిరుమల పర్యటన ప్రశాంతంగా, విజయవంతమైందని అనంత పురం రేంజి డిఐజి ఆర్ఎన్ అమ్మిరెడ్డి తెలిపారు. తిరుమలలో భక్తుల భద్రతకు అధిక ప్రాధాన్యతనిస్తున్నామన్నారు. భక్తుల రక్షణలో పోలీసులు అంకితభావంతో సేవలందిస్తున్నారని కితాబిచ్చారు. ప్రముఖుల భద్రతతో బాటు సామాన్య భక్తులకు తమవంతుగా పోలీసులు పనితీరు బావుందన్నారు. మంగళవారం ఉదయం తిరుమలకు వచ్చిన డిఐజి అమ్మిరెడ్డి విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## రేపు తిరుమలకు టిడిపి అధినేత చంద్రబాబు

**తిరుమల, నవంబర్ 28ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత నారాచంద్రబాబు నాయుడు ఇష్టదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి గురువారం తిరుమలకు విచ్చేస్తున్నారు. డిసెంబర్ 1వతేదీ శుక్ర వారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల ప్రారంభసమయంలో ఆయన కుటుంబ సమేతంగా శ్రీవారిని దర్శించుకోనున్నారు. టిడిపి రాష్ట్రపార్టీ నుండి టిటిడికి సమాచారం అందింది. ఈనెలలోనే చంద్రబాబు రాజమండ్రి జైలనుండి విడుదలైన తరువాత నేరుగా తిరుమలకు వస్తారని భావించారు. అయితే కొన్ని కారణాలతో ఆయన పర్యటన రద్దయ్యింది. గురువారం సాయంత్రం తిరుమల శ్రీవారి దర్శనానికి విచ్చేస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రిహోదాలో ఆయన దర్శన ఏర్పాట్లు చేయనున్నారు. 30వతేదీ గురువారం సాయంత్రం 4గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకోనున్నారు. అక్కడ నుండి నేరుగా రోడ్డుమార్గంలో సాయంత్రం 5గంటలకు తిరుమలలోని రచన అతిధిగృహం విచ్చేస్తారు. రాత్రికి కొండపైనే బసచేయనున్న ఆయన డిసెంబర్ 1వతేదీ శుక్రవారం ఉదయం ఇష్టదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించు కొంటారు. అనంతరం 9.30గంటలకు తిరుమల నుండి తిరుగుప్రయాణమవుతారు. ఈ సందర్భంగా ఆయనకు భద్రత ఏర్పాట్లు చేపడుతున్నారు. టిడిపి పార్టీశ్రేణులు కూడా అధినేతకు స్వాగతం పలికేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు.



## శ్రీవారి ఆశీస్సులందుకున్నాం

### - విశ్రాంత ఐజి జొన్నలగడ్డ

**తిరుమల, నవంబర్ 28ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకున్నామని, ప్రజలందరికీ మంచి జరగాలని ప్రార్థించినట్లు విశ్రాంత పోలీసు ఐజి జొన్నలగడ్డ ప్రభాకర్‌రావు తెలిపారు. కుటుంబసమేతంగా మంగళవారం ఉదయం తిరుమలకు వచ్చిన ఆయన విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.





## జగన్‌ది స్టిక్కర్ల ప్రభుత్వం

### పురందేశ్వరి ఆక్షేపణ

**విజయనగరం అర్బన్, నవంబర్ 28 ప్రభాతవార్త :** నరేంద్ర మోడీ ప్రధాన మంత్రి అయిన తరువాత విభజన చట్టంలో ఏపీకి అమలు చేయాల్సిన హామీలను నెరవేర్చారని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. మంగళవారం విజయనగరం వచ్చిన ఆమె మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అప్పుల్లో కూరుకుపోయిందని ఆరోపించారు. అధికార, అనధికారికంగా ప్రభుత్వ ఆస్తులను తనఖా పెడుతున్న ఘనత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితుల్లో ఉందని ఆక్షేపించారు. ఏపిని అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా ఆమె అభివర్ణించారు.

రాష్ట్రంలో ముఖ్యమంత్రి, ఆయన అనుయులు మాత్రమే లబ్ది పొందుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో అవినీతి పేట్రేగిపోయిందని ఆరోపించిన ఆమె సామాజిక సాధికారత యాత్ర చేసేందుకు వైసిపికి ఏం హక్కు ఉందని ప్రశ్నించారు. ఎస్.సి. లకు చెందిన 27 పథకాలు ఎత్తివేశారని, రేషన్ బియ్యం కేంద్రం ఇస్తుంటే జగన్ మాత్రం స్టిక్కర్లను అంటించుకుని అంతా తానే చేస్తున్నానని గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు.

## నేటి నుండి రాష్ట్రస్థాయి జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ : డాక్టర్ అపర్ణ

**విజయవాడ(గన్నవరం), నవంబర్ 28, ప్రభాతవార్త :** నేటి నుండి విజయవాడలో రెండురోజులపాటు 31వ రాష్ట్రస్థాయి జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ నిర్వహించ నున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రశాస్త్రసాంకేతిక మండలి(ఆప్‌కాస్ట్) మెంబర్ సెక్రటరీ డాక్టర్ వై.అపర్ణ తెలిపారు. విజయవాడ భవానీపురంలోని ఆప్‌కాస్ట్ కార్యాలయంలో మంగళవారం ఉదయం విలేకర్ల సమావేశంలో ఆమె కార్యక్రమం ఏర్పాట్లను వివరిస్తూ పిల్లలు పరిశోధనలు అర్దం చేసుకోవటానికి, పరిసరాల్లోని సమస్యలను గుర్తించి వాటి పరిష్కారాలను వెతకటానికి శాస్త్రీయపద్ధతులు తెలుసుకోవటానికి ఈకార్యక్రమం వేదికగా ఉపయోగపడుతుందన్నారు. రాష్ట్రప్రభుత్వ అనుమతితో రాష్ట్రశాస్త్రసాంకేతిక మండలి ఈకార్యక్రమ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆమె చెప్పారు. వడ్డేశ్వరంలోని కె.ఎల్.డీమ్డ్ యూనివర్శిటీలో జరిగే ఈకార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుండి బాలశాస్త్రవేత్తలు, గైడ్స్, ఎస్కార్ట్ టీచర్లు, జిల్లాకోఆర్డినేటర్‌లు, జిల్లా అకడమిక్ కోఆర్డినేటర్‌లతోసహా మొత్తం 500మంది పాల్గొంటారని తెలిపారు. విచారణ ఆధారిత అభ్యాస కార్యక్రమాలు ప్రతి సంవత్సరం ఒక నిర్దిష్ట ఫోకల్ థీమ్‌పై నిర్వహిస్తున్నామని చెప్పారు. జిల్లాస్థాయిలో బాలశాస్త్రవేత్తలు 4వేల ప్రాజెక్టులను రూపొందించి ప్రదర్శించగా 26 జిల్లాల నుండి 182 ప్రాజెక్టులను రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపిక చేసినట్లు అపర్ణ వివరించారు. జాతీయస్థాయి ప్రదర్శనలో మనరాష్ట్ర కోటమేరకు 17 ప్రాజెక్టులను ప్రదర్శించే అవకాశం ఉన్నందున ఇక్కడ ప్రదర్శనకు వచ్చిన వాటిలో అత్యుత్తమమైన వాటిని ఎంపిక చేసి జాతీయప్రదర్శనకు పంపించనునట్లు ఆమె తెలిపారు. గత ఏడాది జాతీయబాలల సైన్స్ కాంగ్రెస్ విజేతగా నిలిచిన ఎస్.లావణ్యను, ఏప్లస్ గ్రేడ్ సాధించిన జి.దర్శితను ఈసందర్భంగా అభినందించారు. రాష్ట్ర భూగర్భ వనరులశాఖామంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరు కానున్న ఈకార్యక్రమంలో మంత్రులు బొత్స సత్యన్నారాయణ, ధర్మాన ప్రసాదరావు, ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి, రాష్ట్ర పర్యావరణ అడవులు శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నీరభ్‌కుమార్‌ప్రసాద్, విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్‌ప్రకాష్, విద్యాశాఖ కమీషనర్ ఎస్.సురేష్‌కుమార్ తదితరులు హాజరుకానున్నట్లు అపర్ణ వివరించారు.





బాలల సైన్స్ కాంగ్రెస్ వివరాలను వెల్లడిస్తున్న డాక్టర్ వై.అపర్ణ

## రేపు కడప, నంద్యాల జిల్లాల్లో సిఎం జగన్ పర్యటన

**విజయవాడ, నవంబరు28, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నంద్యామల, కడప జిల్లాల పర్యటన ఖరారైంది. సీఎంవో నుంచి ఈ పర్యటన షేడ్యూల్ విడుదలయింది. ఈ నెల 30వ తేదిన నంద్యాల, కడప జిల్లాల్లో ఆయన పర్యటించి వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు. నంద్యాల జిల్లాలో అవుకు రెండవ టన్నెల్‌ను జాతికి అంకితం చేస్తారు. అదే రోజు కడప పెద్దదర్గా ప్రధాన ఉరుసు ఉత్సవాల్లో పాల్గొంటారు. ఆయన పర్యటన కోసం ఈ నెల 30వ తేదిన ఉదయం 10గంటలకు తాడేపల్లిలోని తన నివాసం నుంచి బయలు దేరతారు. మొదట నంద్యాల జిల్లా అవుకు మండలం మెట్టుపల్లి చేరుకుంటారు. అక్కడి నుంచి అవుకు రెండవ టన్నెల్ సైట్‌కు చేరుకుంటారు. నీటిని విడుదల చేసి రెండవ టన్నెల్‌ను జాతికి అంకితం చేస్తారు. అక క్కడ ఫోటో ఎగి జబిషన్ పరిశీలించి పైలాన్‌ను ఆవిష్కరించారు. అక క్కడి నుంచి నేరుగా కడపకు సీఎం జగన్ చేరకుంటారు. కడప పెద్ద దర్గా ప్రధాన ఉరుసు ఉత్సవాలల్లో పాల్గొంటారు. అనంతరం అక్కడ నుంచి రెండు జిల్లాల పర్యటన ముగించుకుని 30వతేదిన సాయంత్రం తాడేపల్లికి తిరుగు ప్రయాణమవుతారు.

### కోడికత్తి కేసులో సిఎం జగన్ పిటిషన్‌పై ఎన్ఐఎ రాష్ట హైకోర్టులో కౌంటరు

**విజయవాడ, నవంబరు28, ప్రభాతవార్తప్రతినిధి:** కోత్తికత్తితో తనపై జరిగిన హత్యాయత్నంపై లోతుగా విచారణ చేయాలని ఏపీ సీఎం జగన్ హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై ఎన్ఐఏ కౌంటరు దాఖలు చేసింది. విజయవాడ ఎన్‌డిఏ కోర్టులో గతంలో ఈ కేసులో కుట్ర కోణం దాగి ఉందని, లోతుగా విచారణ జరపాలని సీఎం జగన్ తరపు న్యాయవాది ఎన్ఐఏ కోర్టులో పిటిషన్ దాఖలు చేసారు. అయితే ఆ కోర్టు పిటిషన్‌ను కొట్టివేసింది. దాంతో సీఎం జగన్ తరపు న్యాయవాదులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు. దీనిపై ఎన్ఐఏ కౌంటర్ దాఖలు చేయాలని ఏపీ హైకోర్టు కోరింది. ఈ కేసులో కుట్ర కోణం లేదని ఎన్ఐఏ పేర్కొంది. మరింత లోతైన దర్యాప్తు అవసరం లేదని ఎన్ఐఏ తన కౌంటరు పిటిషన్‌లో దాఖలు చేసింది. నాలుగున్నర ఏళ్ళకు పూర్వం విపక్షనేతగా ఉన్న సీఎం జగన్ వైజాగ్ విమానాశ్రయంలో ఉండగా అతనిపై శ్రీనివాస్ అనే వ్యక్తి కోడికత్తితో దాడి చేసారు. దాంతో జగన్ తన ప్రచార కార్యక్రమాలు రద్దు చేసుకుని హైదారాబాద్‌లో చికిత్స చేయించుకున్నారు. తరువాత ప్రచార కార్యక్రమాల్లో యధావిధిగా పాల్గొన్నారు. అప్పట్లో పోలీసు యంత్రాంగం ఈ కేసును హత్యయత్నంగా స్పష్టం చేసినా, తరువాత ఎన్ఐఏకి బదలాయించింది. నాలుగేళ్ళకుపైగా ఈ కేసులో నిందితుడు జ్యూడిషియల్ కస్టడీలోనే ఉన్నాడు.

## అమృత్ నిధులతో మున్సిపాలిటీల్లో మంచినీటి పథకాలకు మోక్షం

### రాష్ట్రంలో 12 మున్సిపాలిటీలకు 207 కోట్లతో టెండర్లు

### తూర్పు గోదావరిలో 93 గ్రామాలకు 215 కోట్లతో మంచినీటి పథకం

**రాజంపేట అర్బన్, నవంబరు 28 ప్రభాతవార్త** :కంద్ర ప్రభుత్వ పథకమైన అమృత్ ద్వారా రాష్ట్ర వాటాతో కలిపి మున్సిపాలిటీల్లో చేపడుతున్న మంచినీటి పథకాలకు మహర్దశ లభించింది. కేవలం మంచినీటి పథకాలకే నిధులు మంజూరు చేస్తున్న ఈ పథకం ద్వారా చిన్న చిన్న మున్సిపాలిటీలకు వరంగా మారింది. తాజాగా రాష్ట్రంలో రాజంపేటతో కలిపి 12 మున్సి పాలిటీల్లో 207 కోట్ల వ్యయంతో ప్రజా ఆరోగ్యశాఖ టెండర్లు పిలిచింది. రాజంపేట మున్సిపాలిటీల్లో 50 ఏళ్ల క్రితం నాటి పైపులైను వ్యవస్థ రూపురేఖలు మార్చేందుకు 30.12 కోట్ల వ్యయంతో మంగళవారం ప్రజా ఆరోగ్యశాఖ టెండర్లు పిలిచింది. అలాగే కడపజిల్లాలో మైదుకూరు మున్సిపాలిటీలో 3.96 కోట్లతో టెండర్లు పిలిచారు. గొల్లపల్లె రిజర్వాయర్ నుంచి పెనుకొండ మున్సిపాలిటీకి తాగునీటి సరఫరా చేసేందుకు 87 కోట్లతో టెండర్లు పిలిచారు. గుంతకల్ మున్సిపాలిటీలో 22.17 కోట్లతో, హిందూపూర్‌లో 6.48 కోట్లతో, కదిరి మున్సిపాలిటీలో 15.21 కోట్లతో, పుట్టపర్తిలో 6.04 కోట్లతో, కళ్యాణదుర్గం మున్సిపాలిటీలో 13.54 కోట్లతో, గుత్తి మున్సిపాలిటీలో 11.28 కోట్లతో పనులు చేపట్టేందుకు టెండర్లు పిలిచారు. అలాగే చిత్తూరు జిల్లాలో బి.కొత్తకోట 2.70 కోట్లతో, మదనపల్లెలో 5.46 కోట్లతో, కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మున్సిపాలిటీలో 3.52 కోట్లతో మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం టెండర్లు పిలిచింది.

### తూర్పు గోదావరి జిల్లాలో 93 గ్రామాలకు 215 కోట్లతో మంచినీటి పథకం

తూర్పుగోదావరి జిల్లాలో రాజానగరం, సీతానగరం, కోరుకొండ మండలాల పరిధిలోని 93 గ్రామాలకు సామూహిక రక్షిత మంచినీటి పథకం ఏర్పాటు చేసేందుకు 215 కోట్ల వ్యయంతో చేపట్టేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ రక్షిత మంచినీటి పథకానికి సంబంధించి పనులు చేపట్టేందుకు రాష్ట ప్రభుత్వం ఆమోదం తెలిపి టెండర్లు పిలిచేందుకు జుడిషియల్ సమీక్ష క్లియరెన్స్ కోసం ప్రతిపాదనలు పంపారు. వచ్చే నెలలో ఈ రక్షిత మంచినీటి పథకానికి టెండర్లు పిలిచే అవకాశం ఉందని ఆర్‌డబ్ల్యుఎస్ వర్గాల ద్వారా సమాచారం అందింది.

## ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసమే పాలనా రాజధానిగా విశాఖి

### - జెడ్‌పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

**నెల్లిమర్ల (విజయనగరం జిల్లా ) నవంబరు 28 ప్రభాతవార్త :** ఇంత కాలం వెనుక బడి ఉన్న ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకే ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి విశాఖను పాలనా రాజధానిగా చేశారని జిల్లా పరిషత్ చైర్మన్, వైసిపి జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు (చిన్నశ్రీను) వెల్లడించారు. వైసిపి మంత్రుల సామాజిక సాధికార బసు స్ యాత్రను ప్రారంభించే ముందు నెల్లిమర్లలోని ఓ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత తెలుగుదేశం పార్టీ పాలకుల నిర్లక్ష్యం వల్ల ఉత్తరాంధ్ర అభివృద్ ్ధికి నోచుకోలేదని ఆయన విమర్శించారు. అలాగే అన్ని ప్రాంతాలకు సమన్యాయం చేయాలనే ఆలోచనతో సిఎం జగన్మోహనరెడ్డి ఉన్నారని ఆయన పేర్కొన్నారు. గత పాలకులు అభివృద్ధిని విస్మరించారని ఆరోపించారు. శ్రీకాకుళం జిల్లాలో మూల పేట పోర్టు శర వేగంగా అభివృద్ధి చెందుతున్నదని అన్నారు. భోగాపురం విమానా శ్రయానికి అప్పటి తెలుగుదేశం ప్రభుత్వంలో కేంద్ర విమాన యాన శాఖ మంత్రిగా పనిచేసిన అశోక్‌గజపతిరాజు కేవలం శంకుస్థాపన చేసి చేతులు దులిపేసుకున్నారని చిన్న శ్రీను విమర్శించారు. అశోక్ అధికారంలో ఉండి కల్లబొల్లి మాటలు చెప్పి కాలయాపన చేశారని అన్నారు. జగన్ మోహనరెడ్డి ప్రత్యేక శ్రద్దతో విమానాశ్రయ అభివృద్ ్ధి పనులు పరుగెట్టిస్తున్నారని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో విజయనగరం జిల్లాకు ప్రత్యేకత లభించిందని ఆయన వివరించారు. తారక రామ తీర్థ సాగర్ రిజర్వాయర్ నిర్మాణ పనులు టిడిపి హయాంలో నిలిచి పోయాయని, తాజాగా ఆ ప్రోజెక్టు నుంచి అటు సాగునీరు, ఇటు విజయనగరం పట్టణానికి తాగు నీరు అందేలా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. విమానాశ్రయానికి కూడా ఇక్కడి నుంచే నీరు అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. విజయనగరం జిల్లాలో గిరిజనులకు కళాశాల, విజయనగరంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటు సిఎం జగన్మోహనరెడ్డి ఘనతేనని చిన్న శ్రీను చెప్పారు. జెఎన్‌టియును గురజాడ యూనివర్శిటీగా పేరు పెట్టి గురజాడకు సముచితమైన గౌరవం ఇచ్చామని అన్నారు. సీఎం జగన్ అభివృద్ధి ,సంక్షేమం రెండింటికి ప్రాధాన్యం ఇచ్చి ముందుకు నడిపిస్తున్నారని ఆయన అన్నారు. అంబేద్కర్, పూలే, తదితరుల స్ఫూర్తితో సిఎం ముందుకు వెళ్తూ బిసి, ఎస్‌సి, ఎస్‌టిలకు రాజ్యాంగ పధవుల్లో ప్రాధాన ్యం ఇచ్చారని అన్నారు. తామంతా వేదిక మీద ఉన్నామంటే జగన్ మోహనరెడ్డి చలవేనని అన్నారు. ప్రతి పేదవాడికి సంక్షేమం అందించడమే తమ లక్ష్యమని ఆయన వివరించారు. విద్యకు, వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని అన్నారు. ఎంఎల్‌ఎ బడ్డుకొండ అప్పలనాయుడు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖరరెడ్డి, జగన్మోహనరెడ్డిల హయాంలోనే రాష్ట్రంతో పాటు ప్రధానంగా నెల్లిమర్ల నియోజక వర్గం అభివృద్ధి చెందాయని అన్నారు. తారక రామ తీర్థసాగర్ 2004లోఅప్పటి ముఖ్యమ ంత్రి రాజశేఖరరెడ్డి మంజూరు చేసిన విషయం ప్రతి ఒక్కరు మరిచిపోరాదని అన్నారు. రామతీర్థం దేవాలయం పై జరిగిన దాడికి స్పందించిన సిఎం జగన్మోహనరెడ్డి తక్షణమే 3.50 కోట్ల రూపాయిలు మంజూరు చేసి కొండపై కోదండరామాలయాన్ని నిర్మింపజేశారని అన్నారు. అలాగే మరో కోటిన్నర రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. మళ్లీ జగనే సిఎం అవుతారని అన్నారు. టిడిపి నాయకుల మాటలను నమ్మవద్దని అన్నారు. ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ తన పార్లమెంటు నియోజక వర్గ పరిధిలో ఇంత వరకు జరిగిన నాలుగు బసు ్స యాత్ర సభలు విజయవంతం అయ్యాయని అన్నారు.

కేవలం సంక్షేమ పథకాల వల్లనే జగన్‌మోహనరెడ్డి పై ప్రేమతో బస్సు యాత్రకు అపరిమితంగా ప్రజలు వస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి, డిప్యూటీ సిఎం పీడిక రాజన్నదొర, ఎంఎల్‌ఎలు బడ్డుకొండతో పాటు కడుబండి శ్రీనివాసరావు, కంబాల జోగులు, నియోజకవర్గ పరిశీలకుడు అంధవరపు సూరిబాబు,

శోభ హైమావతి, జిసిసి చైర్‌పర్సన్ శోభ స్వాతిరాణి, ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు), డిసిఎంఎస్ చైర్‌పర్సన్ డాక్టర్ భావన, ఎంపీపీ అంబళ్ల సుధారాణి, జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు, డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ, సీనియర్ నాయకుడు అంబళ్ల శ్రీరాములునాయుడు, పులిరాజు, టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## కామలోలునికి బైండోవర్‌తో సరి!

**కర్నూలు, నవంబర్ 28, ప్రభాతవార్త :** ఓ పెద్దమనిషి నీతి నియమం లేకుండా మహిళలను, విద్యార్థులను లోబర్చుకొని కళాశాలలో రాసలీలలు జరిపాడు... ఆ విషయాన్ని వీడియోలు తీసి కొందరు బ్లాక్మెయిల్ చేశారు... చర్యలు తీసుకోవాల్సిన పోలీసులు కేసులు నమోదు చేయకుండా సెటిల్మెంట్ చేశారన్న విమర్శలు వచ్చాయి. కళాశాలలో కామ పురాణం జరిగిందనడానికి వీడియోలు... బ్లాక్ మెయిలింగ్ చేశారనడానికి ఆధారాలు ఉన్నప్పటికీ ఐపీసీ సెక్షన్లు సరిపోవు అంటూ కేవలం బైండోవర్ కేసుతో సరిపుచ్చారనే చర్చ జరుగోతంది. ఇదంతా సదరు రాసలీలల పెద్దమనిషికి పోలీస్ డిపార్ట్మెంట్ ఇచ్చిన మద్దతు అనే విమర్శలు పోలీసు ప్రతిష్టను మసకబారుస్తున్నాయి. ఈ విషయంపై ఖచ్చితమైన చర్యలు తీసుకొని కళాశాలలో కామపురాణంపై పోలీసులు విచారణ చేసి తమ సిన్సియారిటీ నిరూపించుకోవాలని స్థానికులు కోరుతున్నారు. కర్నూలు నగరంలోని నారాయణ కళాశాలలో అక్కడి సీఈవో లింగేశ్వర్ రెడ్డి కొందరు మహిళలతో అత్యంత సన్నిహితంగా ఉండటాన్ని కొందరు వీడియోలు తీశారు. బ్లాక్ మెయిల్ చేశారు. వారికి డబ్బుతో పాటు ఇల్లు. ఇంటి స్థలాలు ఇచ్చాడు. మళ్లీ బ్లాక్ మెయిల్ చేయడంతో పోలీసులను ఆశ్రయించాడు. ఇక్కడే పోలీసులు తమ సిన్సియార్టీ ప్రజలకు అర్థమయ్యేలా వ్యవహరించారు. సదరు బూతు పురాణం జరిగిన కళాశాల కర్నూలు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉంది. కానీ ఈ కేసుకు సంబంధంలేని కర్నూలు తాలూకా పోలీస్ స్టేషన్లో విచారించారు. సెటిల్‌మెంట్ చేశారు. బ్లాక్‌మెయిలర్‌ను దండించి వారి నుంచి డబ్బు, ఇంటి స్థలాలు వెనక్కు తీసుకున్నారు. అక్కడే బైండోవర్ కేసు నమోదు చేశారు. ఈ పోలీస్ స్టేషన్ల పరిధి మార్పు ఎందుకు జరిగింది అనే విషయం మొదటి ప్రశ్న. ఆ స్టేషన్ పరిధిలో బెదిరించారని కథ చెబుతున్నట్లు చర్చ జరుగుతోంది. తర్వాత లింగేశ్వర్‌కు సంబంధించిన వీడియోలు పోలీసుల వద్దకు చేరాయి. కానీ సదరు వీడియోలు చూసి ఆనందించారో లేక అభినందించారో తెలియదు గానీ ఆ వీడియోలపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
నిట్ నం. 65/2023-24 ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన తేది: 25.11.2023
(R&B) డివిజన్‌లో రూ.16.00 లక్షలతో 2023-24 సంవత్సరానికి ఒక కోర్టు బిల్డింగ్ పనికి ఆన్‌లైన్‌లో టెండర్‌లు కోరుతున్నారు. ఆన్‌లైన్ బిడ్స్ యొక్క జారీకి తేది: 04.12.2023 మ.3.00గం. నుండి 11.12.2023 మ.3.30గం. వరకు. తదుపరి వివరాలకు http://www.apeprocurement.gov.in దర్శించండి.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B) విశాఖపట్నం, అనకాపల్లి.
DIPR.No. 11801/CL/Advt/1/1/2022-23 తేదీ: 28.11.2023



VISAKHAPATNAM METROPOLITAN REGION DEVELOPMENT AUTHORITY
'e' Procurement Tender Notice
VMRDA, Visakhapatnam invites the following tender on "e" Procurement Platform for 10 Nos. of works with a total ECV of Rs. 549.22 Lakhs with last dates varying from 04-12-2023, 01-12-2023 & 13-12-2023.
For further details please logon to www.apeprocurement.gov.in
Sd/-Metropolitan Commissioner, VMRDA

వార్త

గ్రంథాలను పఠించడం కంటే మనుషులను చదవడం ఎంతో ఆవశ్యకం.

- రోష్ ఫోకాల్డ్

# ప్రకృతితో చెలగాటాలొద్దు

విశ్వవ్యాప్తంగా మానవతప్పిదాల వల్లనే విపత్తులు ఒకదానివెంట ఒకటి తోసుకువస్తున్నాయి. అపారప్రాణ, ఆస్తి నష్టాలకు కారణమవుతున్నాయి. వాతావరణంలో తలెత్తుతున్న అనేక మార్పులు ప్రకృతి వైపరీత్యాలకు దారితీస్తున్నాయి. ఇందుకు ముందుగా నిందించాల్సింది, తప్పుపట్టాల్సింది మానవుడినే. మానవుని పర్యావరణ విధ్వంస చర్యలే ఈ బీభత్సానికి, విపత్తులకు కారణమవుతున్నాయని ఎన్నో అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. పర్యావరణాన్ని కాపాడుకోలేకపోతే మానవుడి మనుగడే భవిష్యత్తులో ప్రశ్నార్థకంగా మారుతుందని ఎందరో పర్యావరణ శాస్త్రవేత్తలు, ప్రేమికులు, దశాబ్దాల తరబడి పదేపదే చెబుతూ ఆందోళన వ్యక్తం చేస్తున్నా పట్టించుకునే నాధుడే లేకుండాపోతున్నాడు. పర్యావరణాన్ని కాపాడడం అటుంచి తూట్లు పొడవడం దురదృష్టకరం. అభివృద్ధి పేరుతో ప్రభుత్వాలు చేపడుతున్న కొన్ని కార్యక్రమాలు పర్యావరణానికి చేటు తెస్తున్నాయి. ఇష్టానుసారంగా ఇసుక తవ్వకాల నుంచి మొదలు పెడితే కొండలను తొలచి ప్రాజెక్టులు, రహదారుల నిర్మాణం, నగరీకరణ పేరుతో ప్రపంచవ్యాప్తంగా కోట్లాది ఎకరాల పంట పొలాలను జనవాసాలుగా మార్చడం ఒకటేమిటి ఎన్ని విధాలుగా పర్యావరణానికి నష్టం చేయగలుగుతారో అన్ని మార్గాల్లో నిత్యం అన్వేషణ, విధ్వంసం కొనసాగుతూనే ఉన్నది. ఐక్యరాజ్య సమితి నివేదిక ప్రకారం మరో ఏడెనిమిదేళ్లలో ఇండియా జనాభా 145 కోట్లకుపైగా చేరుకుంటుందని అందుకు తగినట్టుగా దేశంలోని సహజ వనరులపై ఒత్తిడి పెరుగుతుందని ముఖ్యంగా అటవీసంపద హరించుకుపోతుందని స్పష్టం చేసింది. ఇప్పటికే భారత్‌లో దాదాపు ప్రతిరోజూ మూడువందల ముప్పైఎకరాలకుపైగా అటవీ భూమి అదృశ్యమైపోతుందని ఐక్యరాజ్యసమితి నివేదికలో వెల్లడించారు. బొగ్గు గనులు, థర్మల్ విద్యుత్ కేంద్రాలు, పరిశ్రమలు, నదీలోయలో ప్రాజెక్టుల కోసం యధేచ్ఛగా అడవులను నరికి వేస్తున్నారు. ఇలాంటి కారణాలు ఎన్నో పర్యావరణానికి విఘాతం కలిగిస్తున్నాయి. ఇక ప్లాస్టిక్ సంచి మట్టిలో కలిసిపోవడానికి కొన్ని వందల సంవత్సరాలు పడుతుంది. కొన్ని ప్లాస్టిక్ వస్తువులను నిషేధించినా అవి కాగితాలకే పరిమితమైపోతున్నది. ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి ఎంతటి నష్టం చేకూరుస్తున్నదో ప్రజల్లో అవగాహన కల్పించడంలో అధికార వర్గాలు విఫలమవుతున్నాయనే చెప్పొచ్చు. ఇక పెట్రోలు, డీజిల్ వంటి ఇంధనాల వాడకం గురించి చెప్పక్కర్లేదు. వాహన కాలుష్యం నియంత్రణ మాటలకే పరిమితం అవుతున్నది. ఎన్ని చట్టాలు చేసినా, మరెందరిపై జరిమానాలు విధించినా పెరుగుతున్న వాహనాల సంఖ్యకు రెట్టింపు స్థాయిలో వాహన కాలుష్యం పెరిగిపోతున్నది. ఇక పరిశ్రమలు వదులుతున్న పొగ, ధూళికణాలు తదితరవన్నీ కలిసి వాయు కాలుష్యాన్ని పెంచుతున్నాయి. ఇలాంటి రకరకాల కారణాలతో భూమి ఉష్ణోగ్రత పెరిగిపోక తప్పదు. ఇదే పరిస్థితి కొనసాగితే ఉష్ణోగ్రత పెరిగి ప్రపంచంలోని తీర ప్రాంతాలు, దీవులతోసహా అనేక దేశాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని, ఏనాడో పర్యావరణ శాస్త్రవేత్తలు హెచ్చరించారు. ఇలా ప్రకృతితో మనిషి ఆటలాడుకుంటుంటే అందుకు ప్రతిగా ప్రకృతి తీవ్రంగానే స్పందిస్తున్నది. పర్యావరణ సమతుల్యం దెబ్బతిన్న కారణంగా సకాలంలో వర్షాలు కురువకపోవడం, కురిస్తే ఒకేప్రాంతంలో కుంభవృష్టి కురవడం ఇటీవల కాలంలో పెరిగిపోతున్నది. అంతేకాదు వరదలు, తుఫాన్‌లు, భూకంపాలు లాంటి ఉపద్రవాలు చోటు చేసుకుంటున్నాయి. యేటా 380కిపైగా ప్రపంచ వ్యాప్తంగా ఉపద్రవాలు సంభవిస్తున్నట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా యేటా లక్షలాది మంది ఉపద్రవాలతో ప్రాణాలు పోగొట్టుకుంటుంటే కోట్ల సంఖ్యలో రోగపీడితులు అవుతున్నారు. పాకిస్థాన్, ఇరాన్, హైతీ, న్యూజిలాండ్, నేపాల్ లాంటి ఎన్నోదేశాల్లో ఈ యేడాది వచ్చిన భూకం పాలు ప్రళయమే సృష్టించాయని చెప్పొచ్చు. మొన్న ఫిబ్రవరిలో సిరియాలో భూకంపం కారణంగా దాదాపు యాభై తొమ్మిది వేల మందికి పైగా అసులువు బాసారు. సెప్టెంబరులో మొరోకలో వచ్చిన ప్రకంపనాలతో దాదాపు నాలుగువేల మంది జీవితాలు సజీవ సమాధి అయిపోయాయి. ఇక పశ్చిమ అఫ్ఘానిస్థాన్‌లో సెప్టెంబరులో వచ్చిన భూప్రకంపనాలు విలయమే సృష్టించాయని చెప్పొచ్చు. ఇప్పటికీ ఆ బాధితులు కోలుకోలేకపోతున్నారు. మనదేశానికి సంబంధించి కూడా అనేక ప్రాంతాల్లో భూ ప్రకంపనాలు కన్పిస్తూనే ఉన్నాయి. చెన్నై, పూనె, ముంబయి, కోల్‌కతా, ఢిల్లీ, లాంటి దాదాపు డెబ్బైఎనభై నగరాలకు భూకంపాలు పొంచి ఉన్నట్లు శాస్త్రవేత్తలు హెచ్చరిస్తూనే ఉన్నారు. పాలకులు తీసుకుంటున్న ముందు జాగ్రత్తల వల్ల ఉపద్రవాలకు సంబంధించి ప్రాణ, ఆస్తుల నష్టం కొంతవరకు నియంత్రించగలుగుతున్నారు. కానీ పర్యావరణ సమతుల్యత దెబ్బతిన్న కారణంగా ఏర్పడుతున్న ప్రకృతి విజృంభణకు అడ్డుకట్టవేయలేకపోతున్నారు. ఇక వరదలు, తుఫాన్‌లతో వ్యవసాయరంగం కుదేలవుతున్నది. తుఫాన్‌ల బారి నుంచి తీరప్రాంతాలు తప్పించుకోలేకపోతున్నాయి. దివిసీమలో సంభవించిన తుఫాన్ సిరిధాన్యాలతో తులతూగే ఆ ప్రాంతాన్ని శవాల సీమగా మార్చేసింది. ఇప్పటికీ ఆ బీభత్సం గురించి కథలుకథలుగా చెప్పుకుంటారు. ఏదిఏమైనా ఉపద్రవాల నియంత్రణకు పర్యావరణాన్ని కాపాడుకునేందుకు త్రికరణ శుద్ధిగా కృషి చేయాలి. ప్రజల్లో అవగాహన కల్పించాలి. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా మరెన్నో ప్రళయాలు తప్పవు. భారీ మూల్యం చెల్లించక తప్పదు.



మనుషులందరూ మట్టి నుంచి వచ్చినవాళ్లే. వారు పరస్పరం గౌరవప్రదంగా వ్యవహరించవలసిన అవసరం ఎంతైనా ఉంది.

అంబేద్కర్



మానవుడు పక్షిలా ఆకాశంలో ఎగరడం, చేపలా నీటిలో ఈదడం నేర్చుకున్నాడు కాని, మనిషిగా భూమిమీద బతకడం నేర్చుకోలేదు.

బెర్ట్రాండ్ రస్సెల్

# మేనిఫెస్టోల్లో కనిపించని 'అప్పులు'!

**రాష్ట్రంలో ఉన్న అప్పు ఎంత? అదనంగా వీటికోసం చేయాల్సిన అప్పుఎంత? వీటిని నెరవేర్చం దుకు అవసరమైన నిధులను ఎలా సమకూర్చుతారు? వాటి పట్ల పార్టీలకు ఉన్నటువంటి విధానాలు ఏమిటి? ఈ కుప్పలు తెప్పలు అడ్డగోలుగా చేసే అప్పుల వల్ల ప్రతి మనిషి తలపై, భవిష్యత్తు తరంపై మోపబడుతున్న అప్పుభారం ఎంత? అనేటువంటి విష యాలను కూడా మేనిఫెస్టోలో ఎందుకు చేర్చరు? ఇవన్నీ ప్రజలకు తెలియాల్సిన అవసరం లేదా? ఈ విషయాల్లో అన్ని రాజకీయ పార్టీల ఆలోచన ధోరణి ఒకటే కదా? ఈ పార్టీలన్నీ ఒక్కతీరు ఆలోచనలతోనే ప్రజలను మభ్యపెట్టి ఎక్కువో, తక్కువో పైసలు పంచి అధికారంలోకి రావడానికి ప్రయత్నిస్తాయి. కానీ నిజంగా సమాజంలోని అసమానతలు పోగొట్టడానికి అందరికీ సమాన అవకాశాలు, అందరికీ గౌరవప్రదమైన జీవన ప్రమాణాల మేర జీవించే సౌకర్యాలను కల్పించడానికి కృషి చేయవు.**

వి. దిలీప్

రాష్ట్రమంతా క్రమంగా చలి పెరుగుతుంటే అంతే సమాంతరంగా నిత్యం వేడి కూడా పెరుగుతున్నది. కాకపోతే అది రాజకీయ వేడి. ఎన్నికల వేడి. కొన్ని కలలు, కోటి ఆశలతో కొట్లాడి సాధించుకున్న తెలంగాణ మళ్లీ తనను తాను అవలోకించుకుంటున్నది. తనలోనే తాను మాట్లాడుకుంటున్నది. ఎందుకోసం ఈ బిడ్డలు ఇంతగా ప్రాణాలకు తెగించి కొట్లాడింద్రు అని. మొత్తం సమాజం ఒక నివురుగప్పిన నిప్పులా ఉన్నది. ఏ గొంతును తడిమినా పదేళ్లపాలన పట్ల నిరసన వేడి తగులుతున్నది. అట్లా అని కొత్త ప్రభుత్వంపైన ఆశావాహదృక్పథంలో ఏమీ లేదు. కొంత ఉపశమనం కోసం తండ్లాడుతున్నది. వీళ్లింతే, ఎవరో ఒకరులే కాసింత ఊపిరిపీల్చుకునే సమయమైనా కాసిన్నిరోజులు దక్కుతాయని, ఓటు వేయక తప్పదు కాబట్టి ఎవరో ఒకరు వారి మొఖాన పడేద్దాం అనే తలపుతో ఓట్లు వేస్తున్నారు. కానీ నిజంగా ఈ రాజకీయ పార్టీలు ఏవి కూడా సామాన్య ప్రజల జీవితాలను మరుస్తాయనే ఆశ ప్రజల్లో లేదు. వాటికి ఆయా రాజకీయ పార్టీల ఎన్నికల హామీపత్రాలే నిదర్శనం. అన్ని రాజకీయ పార్టీల మేనిఫెస్టోల్లో ఉన్న ఏకైక సాధారణ సూత్రీకరణ ఏదైనా ఉన్నదా అంటే అది సంక్షేమం పేర డబ్బు పంచడం. ఎక్కువో తక్కువో తేడాలు తప్పితే అందులో ప్రత్యేకతలు ప్రధాన రాజకీయ పార్టీలుగా ఉన్న ఏపార్టీ మేనిఫెస్టోలో లేవు. ప్రజల సుస్థిరాభివృద్ధికి, గౌరవప్రదమైన జీవనానికి అవసరమైన ప్రణాళికలను ఏ పార్టీ అయినా చూపిస్తదేమో అని వెతికితే కూడా దొరకని స్థితి ఉన్నది. డబ్బులు పంచడాన్నే సంక్షేమంగా చూపించే స్థితికి దిగజారిన రాజకీయ పార్టీలన్నీ ప్రజల తక్షణ ప్రయోజనాల, అవసరతలను, బలహీనతలను ఆసరాగా చేసుకుని డబ్బుపంపిణీతో అధికారంలోకి రావడానికి ప్రయత్నం చేస్తున్న వారందరూ ఎన్నికంటే ఓటరు స్లిప్పులు లెక్కలు మాత్రమే చూస్తున్నారు కానీ ఆ స్లిప్పులకు ఒక విలువ ఉంటుందని, వాటిని కలిగిన ఉన్న మనుషులకు కొన్ని విలువలు, హక్కులు ఉంటాయని వాటికి దఖలు పడి పనిచేయడమే ప్రజాప్రతినిధులుగా తమ పని అనే విషయాన్ని విస్మరించి రాజకీయాలను పూర్తిగా వ్యాపార వస్తువుగా మార్చిన ఘతనమాత్రం నాయకులందరికీ దక్కుతుంది. ఇవ్వాలా ఏ రాజకీయ పార్టీ మేనిఫెస్టో ఏది చూసినా ఏమి కనపడుతుంది అంటే దానికిన్ని పైసలు ఇస్తాం, దీనికిన్ని పైసలిస్తాం అని అంకెల తేడా మాత్రమే తప్పా ఆలోచనల తేడా ఏమీ లేదు. నూటికి డెబ్బై శాతంపైగా నివసిస్తున్న గ్రామీణ జనాభాలో అధికశాతం మంది వ్యవసాయం, వ్యవసాయ కూలీల మీద ఆధారపడి వారి జీవితాలను కొనసాగిస్తున్నారు. ఏ వైపున ఏ ప్రకృతి విపత్తు వచ్చి ఆరుగాలం పడ్డ శ్రమను నీళ్లపాలు చేస్తుందో తెలియని భరోసా లేని రైతుల బతుకులకు నిజంగా కావల్సింది ఏమిటి? వీళ్ల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి పొందేటువంటి రైతు బంధో, మరే పేరుతోనో పొందే డబ్బులా లేక వారి పంటలకు పంట నష్టానికి బీమా కల్పిస్తే గౌరవంగా పరిహారం పొందే హక్కా? నిజంగా ఏది రైతుల శ్రమకు తగిన పరిహారాన్ని, గౌరవాన్ని ఇనుమడింపచేస్తుంది. కౌలు రైతులను గుర్తించమని కొందరు అంటుంటే కౌలు రైతులకు పైసలిస్తాం అని ఇంకొకరు అంటున్నారే కానీ పంట పండించుకునే ప్రతిరైతుకు మద్దతు ధర కల్పిస్తామని హామీ ఎవరి మేనిఫెస్టోల్లో మచ్చుకైనా కనపడటంలేదు ఎందుకని? ఎందుకంటే ఈ రాజకీయ పార్టీలన్నీ పని చేసేది వారి వారి అనునాయ దళారీ బంటుల కోసమే. ఇవ్వాలా ప్రతి పేద కుటుంబ సంపాదనలో నూటికి డెబ్బైశాతం డబ్బులను విద్య, వైద్యానికి ఖర్చు చేస్తున్నారు అనేది మనందరి అనుభవపూర్వక అవగాహన. రోగమొచ్చి దవాఖానలోపడితే ఇన్ని లక్షలు ఇస్తాం అంటున్నాయి. కానీ ఆ అనారోగ్యజీవి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తిరిగి వచ్చేదాకా ప్రభుత్వాల బాధ్యత అని అనట్లేదు ఎందుకు? ప్రభుత్వ వైద్యాన్ని బలోపేతం చేసి ప్రైవేట్ వైద్యాన్ని పరిమితం చేస్తామని హామీ లేదు ఎందుకు? కార్పొరేట్ స్థాయిలో వైద్యాన్ని అందిస్తామని ప్రభుత్వ వైద్యాన్ని అవమానపరుస్తున్న




రాజకీయ నాయకులు నాణ్యమైన వైద్యం అందించడం మా ప్రభుత్వాల బాధ్యత అని మాట్లాడటం లేదు ఎందుకో? ఆలోచించండి. మళ్లీ విద్యావిధానంలో కూడా అందరిదీ ఒకటే భావజాలం. కార్పొరేట్ స్థాయిలో విద్యను అందిస్తామని అంటాయే కానీ అన్ని విద్యాసంస్థల్లో ఒకేరకమైన, నాణ్యమైన విద్యను అందిస్తామని హామీ ఇవ్వడం లేదు ఎందుకో? కోట్లకు కోట్లు రూపాయలనువారి అనుచర దోపిడీ విద్యావ్యాపారస్తులకు కట్టబెట్టడం కోసం తాపత్రయపడే పాలకులు ఫీజు నియంత్రణ చట్టాన్ని తయారు చేసి ప్రైవేట్ విద్యాదోపిడీదారులను కట్టడి చేయడం లేదు ఎందుకు? ఎందుకంటే ఇవ్వాలా మొత్తం ప్రభుత్వాలను నడిపేది ఈ విద్య, వైద్య వ్యాపారస్తులు కాబట్టి. ఇవన్నీ ఆలోచించి అంబేద్కర్ మహాశయుడు ఆనాడే అన్నాడు 'ఈ రాజకీయ నాయకులు మీకు అన్ని ఉచితంగా ఇస్తారు కానీ ఒక్క విద్య, వైద్యాన్ని మాత్రం ఉచితంగా ఇవ్వరు' అని ఒకేలా అని గనుక ఇస్తే ప్రజలందరూ చదువుకుని ప్రశ్నించే శక్తులుగా మారుతారు. రోగాలకు, నొప్పులకు పేదల సంపదను కార్పొరేట్ జలగలు పీల్చుకుంటే సగటు కుటుంబంఆర్థిక బలిమితో ఆత్మగౌరవ జెండాలనెత్తుతారు. అలా చైతన్యంతో ఆర్థిక బలిమితో కూడిన ఆత్మగౌరవం కలిగిన ప్రజలుగా ఉంటే ఆయా పార్టీల వారి రాజకీయ క్రీడలు అంత సులభంగా సాగవనే పేదలకు ఈ రెండింటినీ అందివ్వకుండా జాగ్రత్తపడతారు మన పాలకులు. నిరుద్యోగ భృతిగా డబ్బులు ఇస్తున్నాం అంటున్నారు. కానీ అత్యధిక గ్రామీణ నిరుద్యోగాన్ని కలిగిన ఈ ప్రాంతంలోని వారికి ఉపాధి కల్పనపట్ల వారికున్న ప్రణాళికలు ఏమిటో ఏ రాజకీయ పార్టీ వారి మేనిఫెస్టోలో పెట్టలేదు. ఎందుకంటే ఉద్యోగాల కల్పన పట్ల ఈ పాలకులకు స్పష్టమైన అవగాహనలేదు. అసలు నిజంగా ఉన్నది ఉన్నట్టు మాట్లాడాలి అంటే ఉద్యోగాల నియామకం అనేది అన్ని పార్టీల అతిపెద్ద అబద్ధం. అత్యంత అసహ్యకరమైన విషయం ఏమిటంటే మొత్తంగా అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు యధేచ్ఛగా పారుతున్న మద్యపానం పట్ల మద్యపాన నియంత్రణ గురించివారి విధానాలను మేనిఫెస్టోల్లో ప్రకటించినవా? అవి ఎందుకు ప్రకటించలేదు అంటే అవన్నీ కూడా వారిచ్చిన డబ్బులు పంచే హామీల పథకాల అమలుకు ఈ మద్యపానం ద్వారా వచ్చే ఆదాయాన్ని నమ్ముకునే ఇచ్చినవి కాబట్టి. రాష్ట్రంలోని అన్నిరాజకీయ పార్టీలు ప్రజలను తాగుడుకు అలవాటు చేపించి కుటుంబాలను చిత్రం చేసే దౌర్భాగ్యం ఇవ్వాలా తెలంగాణ ఏపల్లెలో పోయినా కనపడుతున్నది. ఆ పార్టీ, ఈపార్టీ అనితేడా లేకుండా నిసిగ్గుగా ఎన్నికల్లో డబ్బులు పెంచడాన్ని సమర్థిస్తున్నవే. ఏ పార్టీ ఇచ్చినా తీసుకోండి అని ప్రోత్సహిస్తున్నారు కానీ అసలు డబ్బులు ఎందుకు పంచుతున్నారో అని ప్రశ్నించమని ఏ పార్టీ చెప్పడం లేదు. ఎందుకంటే అన్ని రాజకీయ పార్టీలు ఒకేతానులో ముక్కలు. ఇక్కడ అసలు ఒక ముఖ్య విషయాన్ని ప్రస్తావించాలి. ఎన్నికల్లో మేమిచ్చే హామీలు అమలు చేయకుంటే, మేనిఫెస్టోలో చేర్చిన అన్ని వాగ్దానాలను నెరవేర్చకుంటే ప్రజలు మమ్ములను బాహాటంగా నిలదీస్తే ప్రజలపై నిర్బంధాన్ని, బలప్రయోగాన్ని మోపమని ఏ రాజకీయ పార్టీ వారి మేనిఫెస్టోలో పెట్టలేదు ఎందుకు? కనీసంగా పబ్లిక్ మీటింగ్‌లలో కూడా ఆ ప్రస్తావన తీసుకురారు ఎందుకు? సంక్షేమం పేరు మీద ప్రభుత్వాలు ప్రకటిస్తున్న డబ్బులు పంచే పథకాలకు ఎంత ధనం అవసరమవుతుంది. ఇప్పటికీ ఈ రాష్ట్రంలో ఉన్న అప్పు ఎంత? అదనంగా వీటికోసం చేయాల్సిన అప్పుఎంత? వీటిని నెరవేర్చందుకు అవసరమైన నిధులను ఎలా సమకూర్చుతారు? వాటి పట్ల పార్టీలకు ఉన్నటువంటి విధానాలు ఏమిటి? ఈ కుప్పలు తెప్పలు అడ్డగోలుగా చేసే అప్పుల వల్ల ప్రతి మనిషి తలపై, భవిష్యత్తు తరంపై మోపబడుతున్న అప్పుభారం ఎంత? అనేటువంటి విషయాలను కూడా మేనిఫెస్టోలో ఎందుకు చేర్చరు? ఇవన్నీ ప్రజలకు తెలియాల్సిన అవసరం లేదా? ఈ విషయాల్లో అన్ని రాజకీయ పార్టీల ఆలోచన ధోరణి ఒకటే కదా? ఈ పార్టీలన్నీ ఒక్కతీరు ఆలోచనలతోనే ప్రజలను మభ్యపెట్టి ఎక్కువో, తక్కువో పైసలు పంచి అధికారంలోకి రావడానికి ప్రయత్నిస్తాయి. కానీ నిజంగా సమాజంలోని అసమానతలు పోగొట్టడానికి అందరికీ సమాన అవకాశాలు, అందరికీ గౌరవప్రదమైన జీవన ప్రమాణాల మేర జీవించే సౌకర్యాలను కల్పించడానికి కృషి చేయవు. ●

# అడవుల సంరక్షణ అందరి బాధ్యత

దుంగ జయరాం

అడవుల నిర్మూలన వలన, వాతావరణం ప్రతికూలత వలన, మానవుని చర్యల వలన సారవంతమైన భూమి బంజరు భూమి అంటే ఏ పంటలూ పండడానికి వీలు లేకుండా పోవడాన్ని ఎడారీకరణ అని అనొచ్చు. ఒక ప్రాంతంలో ఎక్కువ కాలం వర్షాలు కురవకపోవడం వలన ఆ ప్రాంతంలో పండవలసిన పంటలు పండకపోతే దానిని కరవు అంటారు. ఎడారీకరణ, కరవు రెండూ ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయి. వాతావరణంలో వచ్చిన ఆకస్మిక మార్పులు, పశువులకు, ఇతర జంతువులకు మేత కొరకు ఎక్కువ పచ్చికను ఉపయోగించుకోవడం, అటవీ నిర్మూలన, సహజ వృక్ష సంపదను తొలగించడం, ఒక ప్రాంతంలో ఒకే పంటను దీర్ఘకాలికంగా పండించడం వంటి కారణాలు వలన నేల ఎడారీకరణ, కరవులు ఏర్పడతాయి. ఐక్యరాజ్యసమితి దగ్గర ఉన్న సమాచారం ప్రకారం ప్రపంచవ్యాప్తంగా రెండువేల సంవత్సరం నుండి కరవులు 29 శాతం పెరిగింది. 2.3 బిలియన్ల మందికి తాగడానికి మంచినీరు లేదు. 2040 సంవత్సరం నాటికి 25శాతం పిల్లలు నీటి కొరతను ఎదుర్కొంటారు. 2050సంవత్సరం నాటికి ప్రపంచ జనాభాలో 75 శాతం మంది కరవులకు లోనవుతారు. ఇక మనదేశానికి సంబంధించి మొత్తం భౌగోళిక ప్రాంతం 328.72 మిలియన్ హెక్టార్లలో 29.7 శాతం అంటే సుమారు 97.85 మిలియన్ హెక్టార్ల విస్తీర్ణం భూమి క్షీణతకు గురైంది. నీతి ఆయోగ్ ప్రకారం ప్రతీ సంవత్సరం 12 మిలియన్ హెక్టార్ల విస్తీర్ణం (నిమిషానికి 23 హెక్టార్లు) కరవు, ఎడారి కారణంగా నష్టపోతున్నాయి. ఇక్కడ 20 మిలియన్ టన్నుల ధాన్యం పండించవచ్చు. రాజస్థాన్‌లో 21.23 హెక్టార్ల ఎడారి భూమి ఉండగా, మహారాష్ట్ర, గుజరాత్‌లో వరుసగా 14.3 మిలియన్ హెక్టార్లు, 1.02 మిలియన్ హెక్టార్లు క్షీణించిన భూమి ఉంది. ఇస్రో స్పేస్ అప్లికేషన్ సెంటర్ నివేదిక ప్రకారం భారత్‌లో 90 శాతం రాష్ట్రాల్లో ఎడారీకరణ విస్తరించింది. దీంతో వ్యవసాయ రంగం కుదేలైపోతోంది. భారత్‌లో మొత్తం 29 రాష్ట్రాలకు గాను 26 రాష్ట్రాల్లో గత పదేళ్లలో ఎడారి ప్రాంతం బాగా పెరిగింది. రాజస్థాన్, ఢిల్లీ, గోవా, మహారాష్ట్ర, జార్ఖండ్, నాగాలాండ్, త్రిపుర, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో రోజురోజుకీ సారవంతమైన భూములు తగ్గిపోతున్నాయి. మిజోరంలో లంగ్లే ప్రాంతంలో నేల పెలుసుబారడం మరీ ఎక్కువగా పెరిగిపోతోంది. 5.8 శాతంగా ఇది ఉంది. 2003-11 మధ్యలో అత్యధికంగా 1.8 మిలియన్ హెక్టార్ల భూమి ఎందుకూ పనికిరాకుండా పోయింది. ఆంధ్రప్రదేశ్ 14.35 శాతం, తెలంగాణలో 31.40శాతం భూములు నిరుపయోగంగా మారాయి. ఎపిలో అనంతపురం ఉమ్మడి జిల్లా, తెలంగాణలో ఉమ్మడి నల్గొండ జిల్లాలో అధికంగా ఎడారీకరణ జరుగుతోంది. ఈ ఎడారీకరణ, కరవుల వలన వృక్షసంపద నాశనం అవుతుంది. నేల కోతకు గురవుతుంది. నేల వంధ్యత్వంలోకి లోనవుతుంది. నీటి కాలుష్యం, కొన్ని రకాల జాతులు అంతరించిపోయి ప్రకృతి జీవవైవిధ్యాన్ని కోల్పోతుంది. పేదరికం పెరుగుతుంది. వలసలు ఎక్కువవుతాయి. ఆహార భద్రత సమస్యలు ఏర్పడతాయి. దేశ ఆర్థికాభివృద్ధి జరగదు. అందుకే అడవులను కాపాడుకోవాలి. వృక్షాలను పెంచడం, పచ్చదనం పెంపు, వర్షం నీరు నదులు సముద్రాలలో కలసిపోకుండా చెక్ డ్యామ్‌లను నిర్మించి నీటి వనరులను సంరక్షించాలి. నేల స్థిరీకరణ కోసం షెల్టర్ బెల్టులను, ఉడ్లాట్‌లను ఉపయోగించాలి. భూసార పరిరక్షణ, జీవ వైవిధ్యం పెంపుతో పాటుగా వ్యవసాయ భూములలో గృహాలు, పెద్దపెద్ద భవనాలు నిర్మాణాలు చేయకూడదు. పరిమితికి మించి వ్యవసాయ బోర్లు తవ్వకూడదు. ●

# ప్రజావాక్కు



## మద్యం మహమ్మారిని అరికట్టాలి

మద్యం మహమ్మారిని అరికట్టకపోతే మరెన్నో ప్రమాదాలు జరిగిప్రాణాలు గాలిలో కలిసిపోతాయి. విశాఖపట్నం హార్బర్‌లో బోటు ప్రమాదం మద్యంపార్టీలో ఒక వ్యక్తి మద్యం తాగి విచక్షణారహితంగా కాల్చిన సిగరెట్ వేరే బోటుపైకి విసరడంతో మంటలు చెలరేగి వారి నిర్లక్ష్యానికి మూల్యంగా కోట్ల నష్టం వాటిల్లింది. ఎక్కడైనా ఏదైనా సంఘటన జరిగినప్పుడు మీడియా మొదలుకొని అందరూ తెగ హడావిడి చేయడం, తర్వాత దాన్ని గురించి మరిచిపోవడం షరా మామూలే. అనుకోని సంఘటనలతో ప్రభుత్వానికి ఎక్స్‌గ్రేషియా రూపంలో కోట్ల రూపాయల నష్టం వాటిల్లుతోంది. ప్రజాధనం ఈ రకంగా కూడా వృధాఅవుతోంది. రాజుల కాలంలో మొదలైన సురాపానం తర్వాత వైద్య చికిత్స సమయంలో మత్తుకోసం, ఆ తర్వాత తరాల్లో అది ఆలవాటలైన సారాపానంగా మారి మన దేశంలోని స్వదేశీ మద్యంతో బ్రిటిష్ వాళ్ల పుణ్యాన విదేశీ మద్యంతోడై నేటికి మద్యం సేవించేవారి సంఖ్య దేశవ్యాప్తంగా 50 శాతానికి దగ్గరవుతోంది.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

## నోటాకు ప్రాధాన్యత

ఎన్నికలు అనేవి ప్రజాస్వామ్యానికి ప్రాణం లాంటివి. అలాంటి ప్రజాస్వామ్యం వర్ధిల్లాలంటే మంచి అభ్యర్థులను ఎన్నుకోవడం పౌరుల కనీస బాధ్యత. కానీ రాజకీయపార్టీలు నేరచరితులు, కులం, మతం, డబ్బు, అధికారం వంటి విషయాల ప్రాతిపదికంగా ఎన్నికల్లో అభ్యర్థుల్ని నిలబెడుతున్నాయి. పోటీలో ఉన్న అభ్యర్థుల్లో ఎవరూ నచ్చలేదని తెల్పడానికి నోటా అనే ఆప్షన్ ఉన్నప్పటికీ నోటాను ఒకఅభ్యర్థిగా పరిగణించడంలేదు. నోటా కంటే తక్కువ ఓట్లు వచ్చినప్పటికీ పోటీచేసే అభ్యర్థులలో ఎవరికి ఎక్కువ ఓట్లు వస్తే వారిని ఎన్నికైనట్లు ప్రకటిస్తున్నారు. ఇలా నోటా కంటే తక్కువ ఓట్లు వచ్చిన అభ్యర్థిని గెలిచినట్లుగా ప్రకటించడం అసలైన ప్రజాస్వామ్యం అనిపించుకోదు.

-శాగ శ్రీనివాస్, చిన్నపెండ్యాల, జనగామ జిల్లా

## అతివిశ్వాసం పనికిరాదు

తెలంగాణలో బిఆర్‌ఎస్ మూడోసారి గెలుస్తోందని కెసిఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అవుతున్నారని ప్రతి ఎన్నికల సభలోనూ చెప్పుకుంటున్నారు బిఆర్‌ఎస్ నాయకులు. అయితే ముందు ముందు ఏం జరగనుందో ఓటరు మనసులోఏముందో ఎన్నికల సమయం వచ్చేసరికి పరిస్థితులు ఎవరికిఅనుకూలంగా ఉంటాయో ఎవరుచెప్పగలరు!

- ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## ప్రచార రథాలకు విరామం

నెలరోజుల నుండి ప్రతి ప్రచారరథం వారి అభిమాన నాయకుని గొప్పతనం వివరిస్తూ, పోటీలోఉన్న అభ్యర్థి ప్రత్యేక పాటలను రూపొందించడం జరిగింది. ఉదయం ఆరు గంటల నుండి రాత్రి పదిగంటల వరకు ప్రచారంజోరుగా సాగింది. ప్రతి నియోజకవర్గంలో ప్రతి గ్రామం, ప్రతి మండల కేంద్రంలోని ప్రధాన వీధులలో విస్తృతంగా ప్రచారం నిర్వహించడం జరిగింది. కళాకారుల ప్రత్యేక ప్రచార రథాలు కళాకారులు చేసే ఆటపాటలు, కళారూపాలు, ప్రసంగాలు, ఓటర్లను ఆలోచింపచేశాయి. ఏ గల్లికి వెళ్లినా ప్రచార రథాల పాటలు ఆటలు వివిధ వాహనాలకు ప్రత్యేకంగా రూపొందించిన పోటీ చేస్తున్న అభ్యర్థుల ఫొటోలు, రాష్ట్రస్థాయి నాయకులు, జాతీయస్థాయి నాయకుల ఫొటోలతో కూడిన ఫ్లెక్సీలు, ఆయా రాజకీయ పార్టీలు ఎన్నికల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఎన్నికల మేనిఫెస్టోతో కూడిన పోస్టర్లు, బ్యానర్లు ఎంతో ఆకర్షణీయంగా ఉన్నాయి. ఏదిఏమైనా ఏ నియోజకవర్గంలో ఏపార్టీ ఎవరిది విజయమో, ఎవరిది అపజయమోడిసెంబర్3న జరిగే ఓట్లలెక్కింపుగురించివేచి చూద్దాం.

-ఈదునూరి మహేష్, వరంగల్‌జిల్లా

## ప్రలోభాలకు లొంగకూడదు

ఈనెల 30న తెలంగాణలో జరగబోయే ఎన్నికలు ప్రజల అయిదేళ్ల భవితవ్యాన్ని నిర్దేశించేవని గుర్తుంచుకోవాలి. గెలుపే లక్ష్యంగా కొన్నిపార్టీలు మద్యం డబ్బులను విచ్చలవిడిగా పంపిణీ చేసే పనిలో నిమగ్నమయ్యాయి. ఎన్నికలకు ముందు ఒక మాట, గెలిచాక ఒక మాట మాట్లాడే పార్టీల వల్ల కొన్ని వర్గాల ప్రజలు ముఖ్యంగా నిరుద్యోగ విద్యార్థులు వారి విలువైన కాలం కోల్పోయారు. ఉద్యోగశ్రేణిలో కొత్త రకం చేరకుండా పాలనలో నవ్యత రాదన్నసంగతి తెలియకుండా నాయకులు దశాబ్దకాలంగా ఉద్యోగార్థులను నియామకాల కోసం ఎదురు చూపులకే పరిమితం చేయడం శోచనీయం. సంక్షేమం, అభివృద్ధి అనేవి ప్రభుత్వానికి రెండుకళ్లు. ఈఎన్నికల్లో ప్రజలు విలక్షణ తీర్పు ఇవ్వాలి.

-సుగంధ శ్రీనివాస్, కరీంనగర్‌జిల్లా

## పెరుగుతున్న యాచకవృత్తి

ఈ మధ్యకాలంలో చాలా మంది సర్వాంగాలు సక్రమంగా ఉన్నా యాచక వృత్తిలోకి వచ్చేస్తున్నారు. ప్రధాన కూడళ్ల వద్ద, ట్రాఫిక్ సిగ్నల్స్ పడినప్పుడు చిన్నారులు వాహనాల దగ్గరకు వచ్చి భిక్షాటనచేస్తున్నారు. ఇటువంటి చిన్నారులను సంబంధిత అధికారులు గుర్తించి, వసతి గృహాలకు తరలించాలి. వారికి చదువు చెప్పించి వారిని యాచకవృత్తి నుంచి బయటకు తీసుకురావాలి.

-షేక్ అస్లాం, శాంతినగర్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఉచితాలతో సాధించే అభివృద్ధి ఎంత?



డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

ఉచితాల మేనిఫెస్టోలతో ప్రజలను ఓటు అడిగితే మన పాలకులు దేశంలో చేపట్టబోయే ఆర్థిక అభివృద్ధి వ్యూహం ఏది? ఆర్థిక వృద్ధి ప్రక్రియలో ప్రజలను ఎలా కలుపుకొని పోతారు అనేది కదా ముఖ్యం. తద్వారా రేపు ప్రజలు ఉచితాల కోసం ఎదురు చూడని పరిస్థితి ఏర్పడాలి కదా. దేశం స్వయం సమృద్ధి సాధించాలి కదా. తద్వారా ప్రజలు ఉచితాలు మాకు ఎందుకని అనాలి కదా. ఉచితాల వలన మనిషి ఆధారపడి జీవించే అలవాటుపోవాలి. సంక్షేమ పథకాల ద్వారా పేదలను స్వతంత్రులను చేస్తాయి. ఐదుట్రిలియన్ డాలర్ల అభివృద్ధి పథంలో ఉన్న భారత్‌లో ఉచితాలేంటి? ఈ స్థాయి జిడిపి దేశంలో ఉంటే ప్రజలకు అందే తలసరి ఆదాయం ఎంత? తలసరి ఆదాయం రీత్యా మనదేశం ప్రపంచంలో 194 దేశాలలో 142 ర్యాంకు అనే దానిని ఎలా అర్థంచేసుకోవాలి. అంటే జిడిపి అందరిదీ కదా. కొందరిదేనా. నేడు దేశంలో ఒక శాతం ధనికులు 41 శాతం దేశ సంపదను కలిగి ఉండగా కింది భాగంలో ఉన్నపేదలు 50 శాతం కేవలం మూడు శాతం సంపదనే పొంది ఉన్నారు. మనదేశం ఒకవైపు బిలియనీర్ల రాజ్యంగా మరోవైపు నిరుపేదలు అధిక సంఖ్యలో ఉన్న దేశంగా ఉంది. వాళ్ల ఇన్‌క్వాలిటీ రిపోర్టు ప్రకారం 2022 ప్రపంచ పేదల 1/4వంతు పేదలు మనదేశ ప్రజలే. అంతేకాకుండా ఈ ప్రపంచంలో ఎక్కువగా ఆదాయ అసమానతలు ఉన్న దేశం కూడా మనదే. అమెరికా కన్నా బ్రిటన్, జపాన్, జర్మనీ, సౌత్‌ఆఫ్రికా కన్నా ఎక్కువ ఆదాయ అసమానతలు మనదేశంలోనే ఉన్నాయి. నేడు దేశాభివృద్ధిలో అందరి భాగస్వామ్యం లేనందున రిజర్వేషన్ల కోసం వెనుకబడిన వర్గాలు తాము నిరుపేదలుగా ఉన్నామని, ఆర్థికంగా అత్యంత అసమానతలతో వెనుకబడి ఉన్నామని తలచుకుంటున్నారు. సామ్యవాద తరహా సమాజాన్ని నిర్మించుకోవాలని ఆనాటి పాలకులు కాంక్షించినా అలాంటి అభివృద్ధి వ్యూహాన్నిగాని, అందరిని కలుపుకొని పోయే అభివృద్ధి గాని జరగనందున నేడు కొందరు బాగా వెనుకబడిన వర్గాలుగా మిగిలినందున కొన్నికులాలే ఆధిపత్యం చేస్తూ దేశాన్ని ఏలిన కారణంగా నేడు 75 యేళ్ల తర్వాత కులగణన అవసరమని తెలుస్తున్నది. తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ కులాల వారి వృద్ధి వ్యూహాన్ని ఆచరించి ఉంటే నేడు ఈ పరిస్థితి దాపురించి ఉండేది కాదని కొందరు సామాజిక శాస్త్రవేత్తల వాదన. నేడు అశేష ప్రజానీకం ఆకలితో ఉన్నదేశం మనది గ్లోబల్ హంగర్ ఇండెక్స్‌లో 2023లో మొత్తం 125 దేశాలలో భారత్ స్థానం 111వదిగా ఉన్నదని తెలియచేశారు. మరి ఎవరు ఈ ఆకలి బాధలు అనుభవించుతున్నారు తెలుసుకోవాలి కదా? ఎవరు ఆకలితో నిద్రపోకూడదని ఉచితంగా ఐదు కిలోల బియ్యం



రాబోయే ఐదుసంవత్సరాలలో ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్నయోజన ద్వారా నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ కింద 80 కోట్ల మందికి లబ్ధి చేకూర్చాలని గౌరవ ప్రధాని నిర్ణయించడం మంచిదే కానీ మరిదేనికి సంకేతం ఇది? అంటే ఇంతవరకు మనం సంక్షేమ రాజ్యాన్ని నిర్మించుకోలేదన్నమాట. సంక్షేమ రాజ్యం అంటే అందరికీ కనీస అవసరాలు లభించాలి. విద్య, ఉపాధి, తిండి, ఇల్లు ప్రతి మనిషికి ఉండాలి. ఆర్థిక వృద్ధికాదు ముఖ్యం అందరూ ఆదాయాలు పొందాలి. దేశంలో ఆర్థిక అభివృద్ధితోపాటు ఉద్యోగాలు పెరిగితే అది వెనుకబడిన వర్గాల వృద్ధి ప్రక్రియలో మమేకం చేయగలిగితే వారికి ఆదాయాలు దక్కితే దానిని ఆర్థిక అభివృద్ధి అంటారు. ఉద్యోగాల కోసం యువత విదేశాల బాటలో ఉన్నారు. స్వతంత్ర భారత్‌లో 75 సంవత్సరాల తర్వాత కూడా యువతకు ఉద్యోగాలు కల్పించలేక విదేశాలకు పంపే దుస్థితికి మనం తలదించుకోవాల్సిందే కదా? ఉండే చోట ఉపాధి దొరకక కూలీలు పక్క రాష్ట్రాలకు వలసపోతుంటే దేశంలో ఉపాధి దొరకని యువత లక్షలలో విదేశాలకు పరుగులు తీస్తున్నారు. అక్కడే సెటిల్ అయిపోతున్నారు. మనదేశంలో ఏముందిలే మన భవిష్యత్తు అనిబాధతో యువత ఉంది. ఉద్యోగాల కోసం రిజర్వేషన్ల కోసం దేశంలో 90 శాతంపైగా కులాలు వేచి ఉన్నారు. జనాభాలో 50 శాతంపైగా వెనుకబడినవర్గాల వారు ఉద్యోగాల రీత్యా పదవులు రీత్యా తమ వాటా తమకు దక్కనందున అత్యంత వెనుకబాటు తనంలో ఉండడం వలన ఇకవారికి ఉచితాలే గతి అయినందున పాలకులు దీనిని ఆసరాచేసుకొని లెక్కలేనన్ని ఉచితాలు ప్రకటించి దేశ పాలకులుగా ఆర్థిక వృత్తిని తమ గుప్పెట్లో పెట్టుకొని సింహభాగం ఆదాయాన్ని దక్కించుకొని 90శాతం జనాభాను పేదరికంలోకి నెట్టివేసి వారికి ఉచితాలు కల్పించుతూ మనదేశం ప్రపంచంలో జీడీపీరీత్యా నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థని మురిసిపోవడం విచిత్రమైన అసాధారణమైన పరిస్థితి. నిరుద్యోగంతో ఆర్థిక అసమానతలతో సంపద కేంద్రీకరణతో పెరిగిన జిడిపి ఎవరికోసం? ఆర్థిక వ్యవస్థ అంతా ప్రైవేట్‌రంగం వైపుగా రైళ్ల విమానాలు ఓడరేవులు విద్యుత్ శక్తి ఇలా ముఖ్యమైన రంగాలు ప్రైవేట్‌పరం చేశారు. నీళ్ల భూమి ప్రకృతి అంతా ప్రైవేట్‌పరం పెట్టుబడులు మా దగ్గర లేవని పాలకులు ప్రైవేట్ పెట్టుబడిదారులను ప్రోత్సహించే ప్రక్రియ ఇది అంటున్నారు. ధనికుల దగ్గర డబ్బు పేదలకు ఏమో ఉచితాలు. భారత్ బ్రిటిష్ రాజ్యం నుంచి బిలీనియ రాజ్యాంగ మారిందేమో అని అనుమానం రాక మానదు. ఆహార భద్రత స్థిర నివాసం లేనివారు దేశంలో పెరిగిపోవడం ప్రపంచ దేశాలలో ఇండ్లు లేని వారి రీత్యా మనదేశం స్థానం ఆరవది. ఆకలితో ఉండడంగానీ, ఇండ్లు లేకపోవడం కానీ డబ్బులు లేకనేకదా? దేశంలో కావాల్సి నన్ని ఆహార ధాన్యాలు ఉన్నాయి. ఇండ్లు ఉన్నాయి. గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ రంగాన్ని పట్టణ ప్రాంతంలో చిన్న కుటీర పరిశ్రమలను నిర్లక్ష్యం చేయడంవలన అల్పాదాయాలు ఆకలి, దేశంలో విలయ తాండవం చేస్తున్నది. పేరుకేమో మన ఆర్థికవ్యవస్థ 3.75 ట్రిలియన్ డాలర్లు నెలసరి ఆదాయం ఏమో 2022-23లో 98374 రూపాయలు. ఇవి ప్రభుత్వ లెక్కలు. మరి దేశంలో ఆకలి ఎందుకు ఉన్నది ఇల్లు లేనివారు ఎవరువారే కదా వెనుకబడిన వర్గాలు వెనుకబడిన కులాలు. అందుకే నేడు 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో కులగణన అవసరం ఏర్పడింది. వారి ఆర్థిక సామాజిక స్థితిగతులను అంచనా వేసే ప్రయత్నం జరగాలి. ●

29-11Pg5exHMNWJQE:Layout 1 1/1/02 5:44 AM Page 1



# ఐస్‌లాండ్‌లో ఒకేరోజు 700 భూకంపాలు



## అగ్నిపర్వత విస్ఫోటన ముప్పు

**ఐస్‌లాండ్, నవంబర్ 28:** ఐరోపాలో అత్యధిక క్రియాశీలక అగ్నిపర్వత వ్యవస్థలకు నిలయమైన ఐస్‌లాండ్‌లో ఆదివారం 700 భూకంపాలు సంభవించాయి. సోమవారంఉదయం గ్రిందావిక్ పట్టణానికి సమీపంలో 48 గంటల్లో బలమైన భూకంపం సంభవించినట్లు ఇండిపెండెంట్ ఒక నివేదికలో పేర్కొంది. అగ్నిపర్వత విస్ఫోటనం సంభావ్యత ఉందని ఐస్లాండ్ మెటీరియాలజికల్ ఆఫీసు హెచ్చరికలు చేసింది. అక్టోబర్ చివరలో రాజధాని రేక్‌జావిక్‌కు సమీపంలో ఉన్న ప్రాంతంలో భూకంప కార్యకలాపాలు, భూగర్భ లావా ప్రవాహాలు పెరిగినప్పటి నుంచి ఐస్‌లాండ్ అధిక ప్రమాద ముప్పును ఎదుర్కొంటోంది. ఆదివారం దాదాపు 300 భూకంపాలు సంభవించాయి. పట్టణానికి సమీపంలో అర్ధరాత్రి ఒక గంటలకు పైగా ఇవి కొనసాగాయి.

ఈ నెల 26న గ్రిందావిక్‌కు ఉత్తరాన ఉన్న డైక్ సమీపంలో దాదాపు 700 భూకంపాలు గుర్తించాం అని పేర్కొంది. గత 48 గంటల్లో 2.7 తీవ్రతతో బలమైన భూకంపం నమోదైందని వాతావరణశాఖ తెలిపింది. నగరం అంతటా పెద్ద అగాధాలు కనిపించడంతో భూకంప కార్యకలాపాలు అగ్నిపర్వత విస్ఫోటనం పొంచి ఉన్నందున పౌరులు గ్రిందావిక్‌ను వదిలి వెళ్లాలని ఆదేశించారు. ఇది ఇప్పటికీ ఇక్కడ ప్రమాదకరం. నేను ఇంతకు ముందెన్నడూ చూడలేదు. సాధారణంగా బయటికి వెళ్లడానికి కొన్ని నిమిషాల హెచ్చరిక ఉంటుంది. కానీ ఈ రోజు ఉన్న వాతావరణం మాకు ఇంకా తక్కువ ఉంది అని పౌర రక్షణ అధికారి ఒకరు చెప్పారు. ప్రతిదీ నమ్మశక్యంగా లేదు. నేను డిస్టోపియన్ సినిమాలో ఉన్నట్లు భావిస్తున్నాను. నేను ఈ పీడకల నుంచి బయటపడేందుకు ప్రయత్నిస్తున్నాం అని గ్రిందావిక్ పట్టణానికి చెందిన ఆండ్రియా అనే ఓ వ్యక్తిఅన్నారు. అయిదుగురు ఐస్‌లాండ్ మంత్రులు శుక్రవారం గ్రిందావిక్‌కు పట్టణానికి చెందిన ఆండ్రియా అనే ఓ వ్యక్తి అన్నారు. అయిదుగురు ఐస్‌లాండ్ మంత్రులు గ్రిందావిక్‌ను సందర్శించారు. అక్కడ నుంచి ఖాళీచేసిన నివాసితులను తమ వ్యక్తిగత వస్తువులను తీసుకోవడానికి అనుమతించారు. అయితే మౌలికసౌకర్యాలు దెబ్బతినడంతో అక్కడి ప్రజలు తిరిగి గ్రిందావిక్‌కి రావడానికి కొన్ని నెలల సమయం పడుతుందని పబ్లిక్ సేఫ్టీ డైరెక్టర్ విదార్ రేనిసన్ చెప్పినట్లు ఐస్‌లాండ్ మీడియా పేర్కొంది.

## పాక్ సహా మూడు దేశాలను కుదిపేసిన భూకంపాలు

**ఇస్లామాబాద్, నవంబరు 28:** పాకిస్థాన్, న్యూగినియా, టిబెట్ ప్రాంతంలో మంగళవారం తెల్లవారు ఝామున భూకంపాలు చోటు చేసుకున్నాయి. పాకిస్థాన్‌లో 4.2 తీవ్రతతో మంగళవారం తెల్లవారు ఝామున 3.38 గంటలకు భూకంపం సంభవించినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ తెలిపింది. భూకంపకేంద్రాన్ని 34.66 డిగ్రీల ఉత్తర అక్షాంశం 73.51 డిగ్రీల తూర్పు రేఖాంశం మధ్య 10 కిలోమీటర్ల లోతులో గుర్తించినట్లు పేర్కొంది. అయితే భూకంప కారణంగా ఆస్తి, ప్రాణనష్టం గురించి ఇప్పటివరకు ఎటువంటి సమాచారం తెలియరాలేదని ఎన్‌సిఎస్ వెల్లడించింది. అయితే, దీనికి ముందు పపువా న్యూగినియా తీరంలో రిక్టర్ స్కేల్‌పై 6.5 తీవ్రతతో భూకంపం చోటు చేసుకుందని చెప్పింది. మంగళవారం తెల్లవారుఝామున 3.16 గంటలకు భూకంపం వచ్చిందని తెలిపింది. అమెరికా జియోలాజికల్ సర్వే మాత్రం భూకంప తీవ్రతను 6.6గా పేర్కొంది. ఆస్ట్రేలియా వాతావరణ విభాగం మాత్రం ఈ భూకంపం వల్ల తమ తీరానికి ప్రస్తుతం సునామీ ముప్పు లేదని పేర్కొంది. ఇక, చైనా సరిహద్దుల్లో టిబెట్ లేదా జియాంగ్‌లో ఉదయం 3.45 గంటలకు రిక్టర్ స్కేల్‌పై 5.0 తీవ్రతతో భూకంపం సంభవించిందని, భూకంప కేంద్రం 140 కిలోమీటర్ల లోతున ఉన్నట్లు గుర్తించినట్లు వెల్లడించింది. మంగళవారం ఉదయం కొద్ది నిమిషాల వ్యవధిలోనే మూడు వేర్వేరు దేశాల్లో భూకంపాలు నమోదయ్యాయి.

## భారీగా బంగారం స్వాధీనం

**న్యూఢిల్లీ, నవంబరు 28:** రెండు కిలోల బంగారంతో వెళుతున్న ఒక ట్రక్కును బెంగాల్ చెక్‌పోస్టు వద్ద తనిఖీ అధికారులు పట్టుకున్నారు. ఈ బంగారంవిలువ మొత్తం 1.27కోట్లవరకూ ఉంటుందని వెల్లడించారు. బంగ్లాదేశ్‌నుంచి వస్తున్నా ఖాళీ ట్రక్కుల ద్వారా బంగారాన్ని భారత్‌లోకి స్మగ్లింగ్ చేస్తున్నట్లు తెలిపారు. 145వ బెటాలియన్‌కు చెందిన బిఎస్ఎఫ్ జవాన్లు ఈతనిఖీలు ముమ్మరం చేసారు. తనిఖీల్లోనే 2054.110 గ్రాముల బంగారం వివిధ సైజుల్లో పట్టుబడింది. ఐసిపి పెట్రాపోల్ వద్ద బిఎస్ఎఫ్ తనిఖీల్లో ఈ బంగారం స్మగ్లింగ్ బయటపడింది. 17 బంగారం ముక్కలతో ఉన్న స్మగ్లర్‌ను పోలీసులు పట్టుకున్నారు.ట్రక్కు కానయబిన్‌లో వాటిని దాచి ఉంచి రవాణాచేస్తున్నాడు. భారత్ బంంగ్లాదేశ్ బోర్డర్ మధ్య ఉన్న 4097.70 కిలోమీటర్ల సరిహద్దును బిఎస్ఎఫ్ పహారాకరాస్తోంది. ప్రాథమిక దర్యాప్తు తర్వాత ట్రక్కును ఐసిపి పెట్రాపోల్ చెక్‌పోస్టు ఆవరణకు తరలించారు. ఎనిమిది బంగారం బిస్కట్లుతోపాటు 17 బంగారపు కడ్డాలను స్వాధీనంచేసుకున్నామని అధికారులు తెలిపారు. బంగారం క్యూబ్‌లు, ఐదు చిన్నపాటి బార్లు విభిన్న సైజుల్లో వారికి లభించినట్లు తేలింది. స్మగ్లర్‌ను అబ్దుల్ జోహెబ్ మాలిక్‌గా గుర్తించారు.

## కేజ్రీవాల్‌కు గోవా కోర్టు సమన్లు



**పనాజి,నవంబరు 28:** ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని ఢిల్లీముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు గోవాకరోర్టు సమన్లు జారీచేసింది. అంతేకాకుండా ఆయన ఈనెల 29వ తేదీ అంటే బుధవారం కోర్టుకు హాజరుకావాలని ఆదేశించిద్దిఇ. ఆమ్ ఆద్మీపార్టీ గోవా యూనిట్ దీనిపై స్పందించింది. సమన్లు అందుకున్నామరని, అయితే తమ ఢిల్లీ ముఖ్యమంత్రిపై దాఖలయిన కేసు వివరాలు తెలియవని వెల్లడించింది. కోర్టు వర్గాల వివరాల ప్రకారం ప్రజాప్రతినిధ్య చట్టం సెక్షన్ 171/ఇ, ఐపిసిలోని లంచం వ్యవహారాలకు సంబంధించిన వివరాలను పొందుపరిచారు. పనాజిలోని జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ ఈ సమన్లును జారీ చేసారు. ఆప్ గోవా చీఫ్ అమిత్ పాలేకర్ మాట్లాడుతూ మంగళవారమే తమకు సమన్లు అందాయని కేవలం ఒక్కరోజు మాత్రమే గడువు ఉన్నదని అన్నారు. 2018లోనే ఛార్జిషీటు దాఖలుచేసారని అయితే ఈకేసుకు సంబంధించిన వివరాలు తెలియవన్నారు. పాలేకర్ కూడా న్యాయవాది కావడంతో కేజ్రీవాల్ తరపున కోర్టుకు బుధవారం హాజరు కానున్నట్లు తెలిపారు.

# అమెరికా అభ్యర్థనకు ఓకే.. కెనడాకు మాత్రం నో

## కీలక కేసుల దర్యాప్తుపై భారత దౌత్యవేత్త వ్యాఖ్యలు



**ఒట్టావా,నవంబరు 28 :** ఖలిస్తా ఉగ్రవాదులు నిజ్జర్,పన్నూలకు సంబంధించిన కేసులల్లో అమెరికా, కెనడా కోరిన దర్యాప్తులకు భారత్ వేర్వేరుగా స్పందించింది. ఖలిస్థానీ ఉగ్రవాది గురుపత్వంత్‌సింగ్ పన్నూ హత్యకు కుట్ర కేసులో అమెరికా దర్యాప్తునకు భారత ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని కెనడాలోని భారత హైకమిషనర్ సంజయ్ కుమార్ వర్మ వెల్లడించారు. కానీ, నిజ్జర్ హత్య కేసులో మాత్రం కెనడా దర్యాప్తునకు ఢిల్లీ కారణంగానే భారత ప్రభుత్వం స్పందన కూడా వీరి విషయంలో భిన్నంగా ఉందని ఆయన వివరించారు. కెనడాలో ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో సంజయ్ కుమార్ వర్మ కీలక వ్యాఖ్యలు చేశారు.

నాకు తెలిసినంత వరకు (పన్నూ హత్య కుట్రకేసు) దర్యాప్తునకు సంబంధించి అమెరికా అధికారులు నిర్దిష్టమైన గురించి ఆ దేశం కీలక సమాచారం అందించింది. ఈ కుట్రలో భారత్‌లోని వారికి సంబంధం ఉండొచ్చని అమెరికా భావించింది. ఇక్కడ భారత్‌కు సంబంధం అంటే.. ప్రభుత్వానికి అని కాదు. 140కోట్ల మందిలో ఎవరో ఒకరికి అని. న్యాయపరంగా ఆ సమాచారం సమర్థించదగినది కావడంతో అమెరికా దర్యాప్తునకు భారత ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోంద్ది అని సంజయ్ వర్మ వ్యాఖ్యానించారు. ఇక, నిజ్జర్ కేసు విషయానికొస్తే.. దీని దర్యాప్తునకు సంబంధించి కెనడా నుంచి ఎలాంటి నిర్దిష్టమైన సమాచారం లేదా ఆధారాలు అందలేదు. కేసు గురించి ఎలాంటి వివరాలు లేనప్పుడు.. మేం దానిపై ఎలా స్పందించగలం? అందుకే, అధారాలివ్వండని మేం అడుగుతున్నాం. ఆ సమాచారం ఇవ్వనంతవరకు కెనడా దర్యాప్తుపై మేం ఎలాంటి నిర్ణయం తీసుకోలేం. ఈ రెండు కేసుల్లో స్పందన భిన్నంగా ఉండడానికి కారణమిద్దే అని సంజయ్ వర్మ వెల్లడించారు.

# పురాతన శిల్పాల వివాదం, ప్రధానుల భేటీ రద్దు



**లండన్,నవంబరు 28 :** పురాతన శిల్పాలను తిరిగిచ్చే విషయంలో తలెత్తిన వివాదం కారణంగా ..గ్రీక్ ప్రధానితో సమావేశాన్ని బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ రద్దుచేసుకున్నారు.పురాతన శిల్పాలను తిరిగిచ్చే విషయంలో తలెత్తిన వివాదం.. బ్రిటన్-గ్రీస్ మధ్య దౌత్యపరమైన వివాదానికి కారణమైంది. దీంతో బ్రిటన్ ప్రధానిపై గ్రీస్ ప్రధాని ఆరోపణలు చేశారు. వివరాల్లోకి వెళితే.. బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ మంగళవారం లండన్‌లో గ్రీస్ ప్రధాని కిరియా కోస్ మిత్సటాకిస్‌తో సమావేశం కావాల్సి ఉంది. అనూహ్యంగా ఈ భేటీని రిషి సునాక్ రద్దు చేసుకున్నారు. బ్రిటిష్ మ్యూజియంలో ఉన్న 2500 ఏళ్లనాటి పార్థినాన్ శిల్పాలను తిరిగిచ్చే విషయంలో గ్రీస్ పట్టుదలగా ఉండడం, దాని గురించి ఈ సమావేశంలో చర్చించే అవకాశం ఉందన్న అనుమానాలతో భేటీని రద్దు చేసినట్లు వార్తలు వెలువడ్డాయి. "కేవలం శిల్పాల కోసం సమావేశం నిర్వహించాలనుకుంటే.. అది సరైంది కాదు" అని బ్రిటన్ ప్రభుత్వాధికారి ఒకరు వ్యాఖ్యానించారు. వాటిని గ్రీస్‌కు తిరిగి ఇచ్చే ఆలోచన తమకు లేదని తెలిపారు."పార్థినాన్ శిల్పాల విషయంలో గ్రీస్ వైఖరిని ఇప్పటికే స్పష్టం చేశాం. బ్రిటన్ ప్రధానితో వీటి గురించి చర్చించే అవకాశం ఉంటుందని ఆశించా. తమ పదవి ప్రాధాన్యత, దానిపై న్యాయపరమైన నమ్మకం కలిగిన వారు ఇతరుల వాదలను ఎదుర్కొనేందుకు భయపడరు. ముందే షెడ్యూల్ చేసిన సమావేశాన్ని కొన్ని గంటల ముందు బ్రిటన్ ప్రధాని రద్దు చేయడంపై నాకు కలిగిన చిరాకును వారికి తెలియజేస్తాను' అని గ్రీస్ ప్రధాని తెలిపారు. పార్థినా శిల్పాలను బ్రిటన్ మ్యూజియంలో ఉంచడం అంటే.. మోనాలిసా పెయింటింగ్‌ను రెండు భాగాలు చేయడంతో సమానమని కిరియోకోస్ మిత్సటాకిస్ అభిప్రాయపడ్డారు. ప్రస్తుత సమస్య ఆ శిల్పాల యమజాని ఎవరనే దాని గురించి కాదు, వాటిని ఒక్కటిగా కలపడం గురించి కాదు, వాటిని ఒక్కటిగా కలపడం గురించని కిరియాకోస్ బిబిసి ఇంటర్వ్యూలో వ్యాఖ్యానించారు. మరోవైపు గ్రీస్ ప్రధానితో సమావేశం రద్దుపై బ్రిటన్ ప్రధానమంత్రి కార్యాలయం ప్రకటన విడుదల చేసింది.గ్రీస్‌తో సంబంధాలు కలిగి ఉండటం బ్రిటన్‌కి ఎంతో ముఖ్యం. అక్రమ వలసలపై ఇరు దేశాలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంద్ది అని తెలిపింది. అయితే,గ్రీస్ ప్రధానితో చర్చలు జరిపేందుకు ప్రధాని రిషి సునాక్‌కి బదులు, ఉపప్రధాని ఒలివర్ డౌడెన్ అందుబాటులో ఉంటారని ప్రకటనలో పేర్కొంది.

# హత్యకేసు నిందితుడిపై లారెన్స్ గ్యాంగ్ కాల్పులు

**భివాని,నవంబరు 28:** ఒక హత్యకేసులో నిందితుడిని మట్టుపెట్టే లక్ష్యంతో నలుగురు షార్ప్‌షూటర్లు రెండు బైకులపై వచ్చి కాల్పులు జరిపిన సంఘటన భివానిలో సంచలనం కలిగించింది. తన ఇంటి బయట నిలుచుని ఉన్న ఇంటి యజమాని హరికిషన్‌పైనే ఈకాల్పులు జరిపారు. యజమాని హరికిషన్ చాకచక్యంగా తప్పించుకుని ఇంట్లోకి పారిపోయాడు. దీనితో ఇంటి బయట బలమైన ఇనుపగేటు కావడంతో హంతకులు కాల్పులు జరిపినా హరికిషన్ తప్పించుకున్నాడు. అయితే ఇంతకూ హరికిషన్‌కూడా ఒక హత్యకేసులో నిందితుడే. లారెన్స్ బిష్ణోయి గ్యాంగ్‌లోని రవిబాక్సర్ హత్యకేసులో హరికిషన్ నిందితుడు.

ఇటీవలే బెయిల్‌పై వచ్చాడు. మూడునెలల క్రితమే భివానిపోలీసులు హరికిషన్ హత్యకు వేసిన పథకాన్ని భగ్నంచేసారు. ఐదుగురిని అరెస్టుచేసారు. మళ్లీ దుండగులు రెండు బైక్‌లపై వచ్చి భివానిలోని డాబర్ కాలనీలోని హరికిషన్ నివాసానికి చేరుకున్నారు. ఎప్పుడు బయటికి వస్తాడా అని ఎదురుచూసిన ఆగంతకులు బయటికి వచ్చిన హరికిషన్‌పై కాల్పులు జరిపారు. ఈ దాడిలో హరికిషన్‌కు నాలుగు బుల్లెట్ గాయాలయ్యాయి. రోహతక్‌లోని వైద్యసంస్థకు తరలించినట్లు పోలీసు అధికారి దీపక్ చెప్పారు. కాల్పులు జరిపిన దుండగులను సమీపంలోనే ఉన్న ఒక మహిళ చీపురుతో వెంబడించింది.

దీనితో కాల్పులు జరుపుకుంటూ దుండగులు తాము వచ్చిన బైక్‌లపై పరారయిపోయారు. దుండగుల్లో ఒకడు మహిళపైనా కాల్పులుజరిపినా ఆమె తప్పించుకోవడంతో వెనువెంటనే ప్రమాదాన్ని పసిగట్టిన దుండగులు పరారయ్యారు. అయితే ఆ మహిళ హరికిషన్ బంధువాల లేక సమీపంలో నివసిస్తున్నవారా అన్నది తెలియరాలేదు. మొత్తంగాచూస్తే ఆ మహిళ హరికిషన్ ప్రాణాలను కాపాడింది. కాల్పుల సంఘటన తర్వాత ఆ మహిళ హరికిషన్ ఇంట్లోకి వెళ్లి వాకబుచేయడం విడియోల్లో కనిపించింది.

# ఐదు రాష్ట్రాల్లో 8051 మంది అభ్యర్థులు

## 1452 మందిపై క్రిమినల్‌కేసులు

**న్యూఢిల్లీ, నవంబరు 28:** ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో పోటీచేస్తున్న అభ్యర్థుల్లు నేరచరితులు అత్యధికంగానే ఉన్నారు. మొత్తం 8051 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. మొత్తం అభనయర్థుల్లో 1452 మందిపై క్రిమినల్ కేసులున్నాయి. మరో 959 మంది తీవ్రస్థాయి నేరారోపణలు ఎదుర్కొంటున్నారనట్లు ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక ఎడిఆర్ బయటపెట్టింది. ఈనెల 30న జరుగుతున్న తెలంగాణతోపాటు మిజోరమ్, ఛత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్;; రాజస్థాన్ రాష్ట్రల్లో పోటీచేస్తున్న 89051 మంది అఫిడవిట్లను పరిశీలించిన ఎడిఆర్ వారిలో 1452 మందినేరచరితులున్నారు.మొత్తం అభ్యర్థుల్లో 2117మంది జాతీయ పార్టీలకు చెందిన వారున్నారు. 20561 మందిప్రాంతీయ పార్టీలకు చెందినవారున్నారు. ఇక ఎలాంటిగుర్తింపులేని పార్టీలకు చెందిన 537 మంది పోటీలోఉన్నారు. వీరితో పాటు స్వతంత్రులుగా మరో 3346 మంది అభ్యర్థులుగా ఉన్నట్లు ఎడిఆర్ నివేదికలో వెల్లడించింది. ఐదు రాష్ట్రాల్లో 22మంది అభ్యర్థులపై హత్యకేసులున్నాయి. మరో 82 మందిపై హత్యాయత్నం కేసులున్నాయి. మరో 1076 మందిపై మహిళలపై నేరాలకు పాల్పడినట్లు కేసులున్నాయని ఎడిఆర్ తన నివేదికలో తెలిపింది. వీరిలో ఐదుగురు అభ్యర్థులు అత్యాచారాలకు పాల్పడినట్లు కేసులు నమోదయ్యాయని ఎడిఆర్ తెలిపింది. ప్రజాస్వామ్య విధానంలో జరుగుతున్న ఈఎన్నికల్లో కూడా నేర చరిత్ర కలిగినవాళ్లు పోటీ చేస్తుండటాన్ని ప్రజా సంఘాలు మేధావి సంఘాలు తప్పుపడుతున్నాయి. ప్రబుత్వాన్ని నడిపే పాలకులు ప్రజల్ని పాలించే ప్రజాప్రతినిధులు ఎలాంటి నేరచరిత్ర లేనివారు ఉండాలని కోరుకుంటున్నారన్నారు. అలాంటి వాళ్లనే ఓటువేసి గెలిపించాలనికోరారు.

## రాజస్థాన్ ముఖ్య ఎన్నికల అధికారికి అస్వస్థత

**జైపూర్, నవంబరు 28:** రాజస్థాన్ ముఖ్య ఎన్నికల అధికారి ప్రవీణ్ గుప్తా తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. మంగళవారం ఆయన జైపూర్‌లోని సవాయి మాన్‌షింగ్‌ప్రభుత్వ ఆసుపత్రిలో చేరినట్లు రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యాలయ ప్రతినిధి వెల్లడించారు. అనారోగ్యానికి గురైన ప్రవీణ్ గుప్తా ఆసుపత్రిలోచేరి హెల్త్‌చెకప్, ఇసిజి పరీక్షలు చేయించుకున్నారు. పూర్తి వైద్యపరీక్షలకోసం ఆయన్ను ఐసియుకి తరించినట్లు ఆసుపత్రి వైద్యులు తెలిపారు. రాజస్థాన్ కేడర్‌కు చెందిన 1995 బ్యాచ్‌ఐఎస్ అధికారి అయిన ప్రవీణ్ కుమార్ గుప్త రాష్ట్ర సిఇఓగా అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా ముగియడానికిగాను అవిరళ కృషి చేసారు. రాజస్థాన్‌లోని 200 అసెంబ్లీ నియోజక వర్గాలకుగాను 199 స్థానిలో నవంబరు 25న ఎన్నికలుజరిగాయి. డిసెంబరు 3న ఓట్లలెక్కింపు జరుగుతుంది.




# యుఎస్ఏ ప్రార్థనా స్థలాల్లో రాజకీయాలొద్దు

## ఖలిస్థానీల దుశ్చర్యపై 'సిక్స్ ఆఫ్ ఆమెరికా' ఖండన

**వాషింగ్టన్, నవంబరు 28 :** అమెరికాలో గురుద్వారాకు వెళ్లిన భారత రాయబారి తరణ్‌జీత్ సంధూను ఖలిస్థాన్ మద్దతు దారులు అడ్డుకోవడాన్ని 'సిఖ్స్ ఆఫ్ అమెరికా' తీవ్రంగా ఖండించింది. అమెరికాలో గురుద్వారాకు వెళ్లిన భారత రాయబారి తరణ్‌జీత్ సింగ్ సంధూను ఖలిస్థానీలు అడ్డుకున్న విషయం తెలిసిందే. ఈ దుశ్చర్యను అక్కడి సిక్కు సంఘం తీవ్రంగా ఖండించింది. ఈ ఘటనకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని 'సిక్స్ ఆఫ్ అమెరికా కోరింది. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. గురుద్వారాలు ప్రార్థనా స్థలాలని.. వాటిని వ్యక్తిగత రాజకీయ అభిప్రాయాల నుంచి దూరంగా ఉంచాలని పేర్కొన్నట్లు పీటీఐ వార్తా సంస్థ తెలిపింది. 'న్యూయార్క్‌లోని గురుద్వారాలో భారత రాయబారి తరణ్‌జిత్ సింగ్‌ను కొంతమంది అగౌరపర్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. వారంతా గురుద్వారా సాహిబ్ శాంతి, పవిత్రతలను ఉల్లంఘించారు. ఎటువంటి భయం, ఒత్తిడిలేకుండా భక్తులు స్వేచ్ఛగా గురుద్వారాకు రాయగలిగేలా.. ఈ ఘటనలో ప్రమేయం ఉన్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నిర్వాహకులను కోరుతున్నాం. గురుద్వారాలు ప్రార్థనా స్థలాలు. వ్యక్తిగత రాజకీయ అభిప్రాయాల నుంచి వాటిని దూరంగా ఉంచాలి అని సిక్స్ ఆఫ్ అమెరికా వ్యవస్థాపకుడు, ఛైర్మన్ జస్టిప్ సింగ్ జస్సీ అధ్యక్షుడు కన్వల్‌జిత్ సింగ్ సోనీ ఒక ప్రకటనలో కోరారు.

సిక్కుల గురుపూర్ణిమ సందర్భంగా న్యూయార్క్‌లోని హిక్స్‌విల్ గురుద్వారాకు భారత రాయబారి తరణ్‌జీత్ సింగ్ సంధూ వెళ్లారు. ఈ క్రమంలోనే నిజ్జర్‌హత్యకేసులో భారత్ ప్రమేయంపై ఖలిస్థాన్ ఉగ్రవాది పన్నూ హత్యకు జరుగుతున్న కుట్రపై ప్రశ్నలు సంధిస్తూ ఖలిస్తాన్ మద్దతుదారులు.. సంధూపైకి దూసుకు వెళ్లేందుకు యత్నించారు. దీంతో గురుద్వారాలోని సిక్కులు వారిని అడ్డుకుంటూ.. తరణ్‌జీత్ చుట్టూ కవచంగా ఏర్పడి ఆయనను సురక్షితంగా బయటికి పంపారు. గతంలోనూ భారత హైకమీషనర్ విక్రమ్ దొరైస్వామిని గురుద్వారాలోకి వెళ్లకుండా అడ్డుకున్న విషయం తెలిసిందే.

## కోటలో 28కి పెరిగిన విద్యార్థుల ఆత్మహత్యలు



**కోట(రాజస్థాన్), నవంబరు 28:** విద్యార్థుల పోటీపరీక్షలకు శిక్షణ హబ్‌గా మారిన కోటలో విద్యార్థుల బలవన్మరణాలు కొనసాగుతున్నాయి. ఆత్మహత్యలను నిలువరించేందుకు అధికారులు ఎంతటి చర్యలు చేపట్టినా ఫలితం శూననయంగా మారింది. విదానయర్థుల ఆత్మహత్యలు కొనసాగుతూనే ఉన్నాయి. పరీక్షల భయం, మానసిక ఒత్తిడితో అర్థాంతరంగా తనువుచాలిస్తున్నారు. తాజాగాకోటాలో మరోవిద్యార్థి ఉరేసుకుని ప్రాణాలు విడిచాడు.

దీనితోఈ ఏడాదిలో కోటలో ఇప్పటి వరకూ ఆత్మహత్య చేసుకున్నవారి సంఖ్య28కి చేరింది. పశ్చిమబెంగాల్‌కు చెందిన 20 ఏళ్ల ఫరీద్ హుస్సేన్ కోటాకు వచ్చి వైద్యవిద్యలో అర్హతకోసం నిర్వహించే నీట్‌పరీక్షకు సన్నద్ధం అవుతున్నాడు. వక్ఫ్‌నగర్ ప్రాంతంలో ఇతర విదానయర్థులతో కలిసి గది అద్దెకుతీసుకుని ఉంటున్నాడు. ఈ క్రమంలో సోమవారం సాయంనత్రం గదిలో ఒంట రిగా ఉన్న హుస్సేన్ ఫ్యాన్‌కు ఉరివేసుకుని సోమ వారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బయటకు పోయిన స్నేహితులు రాత్రి ఏడు గంటలకు గది వద్దకు వచ్చేసరిక గడియపెట్టి ఉంది. ఆనుమానం వచ్చి కాల్‌చేయగా ఫోన్‌లో స్పందించకపోవడంతో తలుపులు పగలగొట్టిచూస్తే హుస్సేన్ విగత జీవిగా కనిపించాడు. ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటిక మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమితం తరలించారు. విదానయర్థుల ఆత్మహత్యపై కుటుంబీకులకు సమాచారం ఇచ్చామని ఆతని మృతికి గల కారణాలపై విచారణ జరుపు తున్నామని పేర్కొన్నారు. పోటీపరీక్షలకు ప్రసిద్ధిచెందిన కోటలో పొరుగు రాష్ట్రాలనుంచి కూడా ఎంతోమంది విద్యార్థులు వచ్చి శిక్షణ పొందుతారు.

ఈక్రమంలోనే అక్కడ విద్యార్థుల ఆత్మ హత్యలు కలవరం కలిగిస్తున్నాయి. గత సంవత్సరంతోపోలిస్తే 2023లోనే అత్యధికంగా ఆత్మహత్యాకేసులు 28 నమోదయినట్లు తెలిపారు. విద్యార్థుల బలవన్మరణాలను నిలిపేందుకు కోటలోని వసతి గృహాల్లో భవనాలచుట్టూ ఇనుపవలలు గదుల లోపల స్ప్రింగ్ కాయిల్ ఫ్యాన్లు అమర్చారు. అయినా కూడా బలవన్మారణాలు ఆగడంలేదు.

## రాష్ట్రపతి ముర్ముకు కొత్త ఓటరు కార్డు



**న్యూఢిల్లీ, నవంబరు 28:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కొత్త ఓటర్ల గుర్తింపు కార్డును ఢిల్లీ సిఇఒ పి.కృష్ణమూర్తి అందచేసారు. రాష్ట్రపతి భవనకు వెళ్లిన కృష్ణమూర్తి ద్రౌపది ముర్ముకు ఉన్న కొత్త కార్డును అందచేసారు. ఓటరు గుర్తింపు కార్డులో చిరునామాను మార్చుకోవడం కోసం కృష్ణమూర్తి ఈనెల 10వ తేదీ రాష్ట్రపతి భవన్‌కువెళ్లారు. అప్పటినుంచి ఆమె ఒడిశాలో ఓటుహక్కు కలిగి ఉన్నారు.

ఓటరు ఐడిని ఇపుడు ఢిల్లీకి మారుస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి రాష్ట్రపతి కార్యాలయం ప్రకటన జారీచేసింది. ఒడిశాకు చెందిన ద్రౌపది ముర్ము భారత 15వ రాష్ట్రపతిగా గతేడాది జులై 25న ప్రమాణ స్వీకారంచేసారు. దీనితో ఆమె తన ఓటరు గుర్తింపు కార్డులో చిరునామాను బదలీచేసుకునేందుకు నిర్ణయించి అధికారులకు సమాచారం ఇచ్చారు.

## భారత న్యాయవ్యవస్థకు విదేశాల్లో పెరిగిన ప్రతిష్ట

### సుప్రీం చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్



**న్యూఢిల్లీ, నవంబరు 28:** ప్రపంచంలోని విభిన్నదేశాలకు చెందిన న్యాయమూర్తులు సుప్రీం కోర్టును సందర్శించడం భారత న్యాయవ్యవస్థ పట్ల వారికున్న గౌరవాన్ని సూచిస్తోందని చీఫ్‌జస్టిస్ డివై చంద్రచూడ్ అన్నారు. ఐవరీకోర్టు, సౌత్ సూడాన్; కామేరూన్, బోట్స్వానా, ఘనా ఇతర దేశాలకు చెందిన న్యాయమూర్తులు మంగళవారం సర్వోన్నత న్యాయస్థానం సందర్శించారు. న్యాయసహాయం అమలుతీరుపై సుప్రీంకోర్టులోజరిగిన అంతర్జాతీయ సదస్సులో పాల్గొనేందుకు వీరంతా వచ్చారు. నేషనల్ లీగల్ సర్వీసెస్ థారిటీ, ఇంటర్నేషనల్ లీగల్ ఫౌండేషన్, యుఎన్‌డిపి, యునిసెఫ్ తదితర విభాగాలు ఈ సదస్సును పర్యవేక్షిసున్నాయి. రెండు రోజులపాటు జరిగిన ఈసదస్సులో న్యాయ వ్యవస్థకు ఎదురవుతున్న సవాళ్లు, అత్యున్నత ప్రమాణాలతో న్యాయసేవలు అందించడం వంటి అంశాలపైనే వారంతా ప్రసంగాలుచేసారు. దక్షిణాది ప్రపంచదేశాల్లో అమలవుతున్న న్యాయసేవలపైనా చంద్రచూడ్ ప్రసంగించారు. ఈ సదస్సుద్వారా ఛీఫ్ ఝస్టిస్‌లు, న్యాయశాఖ మంత్రులు,న్యాయ సహాయక అధికారులు, విధాన నిర్ణేతలు, వంటివారు సుమారు 70 మందివరకూ ఆఫ్రియా ఆసియా పసిఫిక్ దేశాలనుంచి హాజరయానయరు. సుమారు సదస్సు మొత్తంగా రెండు రోజులపాటు 200 మందికిపైగా ప్రతినిధులు పాల్గొన్నట్లు సుప్రీంకోర్టు ప్రకటన విడుదలచేసింది.

# ప్రత్తిపాడులో వైఎస్సార్సీకి ఎదురుదెబ్బ

- నారా లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరిన వైఎస్సార్సీ ఎంపిపిలు

- రాజకీయ దురంధరులకు, ప్రత్యర్థులకు షాక్ ఇచ్చిన ఇన్‌చార్జి సత్యప్రభ



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , నవంబర్ 28, ప్రభాతవార్త :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలో వైసిపికి ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీకి చెందిన పలువురు సీనియర్ నేతలు టిడిపి గూటికి చేరారు. ఏలేశ్వరం ఎంపిపి గొల్లపల్లి నరసింహమూర్తి, రౌతులపూడి ఎంపిపి గంటిమళ్ల రాజ్యలక్ష్మి, భద్రవరం ఎంపిటిసి కొప్పుల బాబ్జీ, తూర్పు లక్ష్మీపురం సర్పంచ్ వీరంరెడ్డి సత్యనాగ భార్గవితో పలువురు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో మంగళవారం పేరూరు విడిది కేంద్రంలో టిడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి లోకేష్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ప్రత్తిపాడులో ఈ సారి టిడిపి భారీ మెజార్టీతో గెలవాలని ఈ సందర్భంగా లోకేష్ అన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గ టిడిపి ఇంచార్జి స్వర్గీయ వరుపుల రాజా సతీమణి వరుపుల సత్యప్రభ నియోజకవర్గంలో గ్రామ గ్రామాన తిరుగుతూ అన్ని సామాజిక వర్గాలను కలుపుకుని వెళుతూ అందరి మనస్సుల్లోనూ స్థానం సంపాదించుకున్నారని గత నాలుగున్నరేళ్లుగా వైసిపి ప్రభుత్వ విధానాలు తమకు నచ్చడం లేదని స్థానిక ఎమ్మెల్యే నియంతృత్వ ధోరణి మరింత నచ్చక పార్టీ వీడినట్లు తెలిపారు.

ప్రత్తిపాడులో నియోజకవర్గ టిడిపి ఇంచార్జి సత్యప్రభ రాజాను అత్యధిక మెజార్టీతో గెలిపించి విజయదుందుభి మోగిస్తామని పార్టీలో చేరిన నేతలు హామీ ఇచ్చారు.

దీంతో టిడిపి ఇంచార్జి సత్యప్రభ రాజకీయ దురంధరులకు షాక్ ఇచ్చినట్లు అయ్యింది. ఈ కార్యక్రమంలో కాకినాడ పార్లమెంట్ అధ్యక్షుడు జ్యోతుల నవీన్, ప్రత్తిపాడు నియోజకవర్గం ఇంచార్జ్ వరుపుల సత్యప్రభ రాజా, నియోజకవర్గం ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# వైభవంగా దర్బార్ సేవ



**ఇంద్రకీలాద్రి, నవంబర్ 28, ప్రభాతవార్త** బెజవాడ దుర్గమ్మ ఆలయం లో సాయం సంధ్యా కాలంలో శ్రీ స్వామి అమ్మవార్లకు మంగళవారం వైభవంగా దర్బార్ సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవదాయ ధర్మాదాయ జాయింట్ సెక్రటరి సూర్యనారాయణ సతీసమేతంగా పాల్గొన్నారు. అనంతరం ఆయన శ్రీ స్వామి అమ్మవార్లకు జరిగిన సహస్ర దీపాలంకార సేవలో పాల్గొన్నారు. అంతకు ముందు ఆయన శ్రీ మల్లేశ్వర స్వామివారి ఆలయ అభివృద్ధి పనులు పరిశీలించి ఇఒ కెఎస్ రామారావుకు, ఇంజనీర్లకు, ఆలయ స్థపతి పరమేశ్వరప్పలకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన ఆలయ క్యూలైన్లు, ఆలయ పరిసర ప్రాంతాలన్ని పరిశీలించారు.

**- దుర్గమ్మకు బంగారు ఆభరణాల కానుక:**
దుర్గమ్మను మంగళవారం విశాఖపట్నంకు చెందిన సత్యనారాయణరెడ్డి, విజయ దంపతులు 20.8 గ్రాముల బంగారు రాళ్ళబొట్టు, 15.8 గ్రాముల బంగారు సత్తు, 10.7 గ్రాముల బులాకీలను విరాళంగా అందించారు. ఆలయ ట్రస్టు బోర్డు సభ్యురాలు బచ్చు మాధవీ కృష్ణ ద్వారా దాతలు అందించగా, తదుపరి వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేసి, వారికి వేదాశీర్వచనం తో పాటు ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అధికారులు అందజేశారు.

**- వేదోక్తంగా సహస్ర లింగార్చన:**
అర్చకస్వాములు లోకసంక్షేమార్థం సహస్ర లింగార్చనను మంగళవారం నిర్వహించారు. నమక చమకం, రుద్రం, మంత్రపఠనంతో అర్చించి శ్రీసూక్తం, పుష్పసూక్తం పఠిస్తూ ఉదయం 9 గంటల నుండి పాలు, పెరుగు, పంచామృతాలు, పండ్లరసాలతో అభిషేకించిన తరువాత వర్ణమయ పుష్పాలతో అలంకృతులను చేసి ధూప, దీప నివేదనలందించారు. ఈ సహస్ర లింగార్చన ఆర్జిత సేవా టికెట్టు రు.500 లు, నెలకు రు.5,116ల టికెట్టు, అలాగే ఊంజల్ సేవకు రు.50ల టికెట్టు చెల్లించి భక్తులు పాల్గొనవచ్చు. సాయం సంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లకు పల్లకీ సేవ నిర్వహించారు. అలాగే సాయం సంధ్యాకాలంలో సహస్ర దీపాలంకార సేవను నిర్వహించారు. సహస్ర దీపకాంతులతో శోభిల్లుతూ శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను అనుగ్రహించారు. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని దీపాలు వెలిగించారు.

# మంత్రాలయం ప్రత్యేక రైళ్లు డిసెంబర్ వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 28 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలోని గుంతకల్లు-మంత్రాలయం-గుంతకల్లు మధ్య ప్రస్తుతం రైల్వే శాఖ నడుపుతున్న ప్రత్యేక రైలు సర్వీసులను డిసెంబర్ ఆఖరు వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. గుంతకల్లు నుంచి మంత్రాలయం వెళ్లే నెంబర్ 07411 ప్రత్యేక రైలును డిసెంబర్ 01 నుంచి 31 వరకు పొడిగించారు. అలాగే తిరుగు ప్రయాణంలో మంత్రాలయం నుంచి గుంతకల్లు వెళ్లే నెంబర్ 07412 ప్రత్యేక రైలు సర్వీసును డిసెంబర్ 02 నుంచి 2024 జనవరి 01 వరకు పొడిగించామన్నారు.

# తమ్ముడిని హత్య చేసిన అన్న

- ఆస్తి తగాదాలే హత్యకు కారణం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , పెద్దాపురం (గండేపల్లి), నవంబర్ 28, ప్రభాతవార్త :** కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం గుడివాడలో ఆస్తి తగాదాల నేపథ్యంలో తమ్ముడిని అన్న హత్య చేసిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. పెద్దాపురం పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం... పెదాపురం మండలం గుడివాడకు చెందిన నల్లంశెట్టి త్రిమూర్తులు అతని తమ్ముడు నల్లంశెట్టి ఉదయ భాస్కర్‌కు గత మూడు నెలలుగా ఇరువురి మధ్య ఎకరం పొలం కోసం తగాదా నడుస్తుంది. మంగళవారం ఉదయం యదావిధిగా మాటల యుద్ధం పెరగడంతో ఆగ్రహానికి లోనైన అన్న త్రిమూర్తులు తమ్ముడు ఉదయభాస్కర్‌ను అత్యంత కిరాతకంగా పదునైన ఆయుధంతో నరకడంతో ఉదయ భాస్కర్ (55), అక్కడికక్కడే మృతి చెందాడని పోలీసులు తెలిపారు. హత్యా సంఘటన తెలిసిన వెంటనే పెద్దాపురం సిఐ రవికుమార్, ఎస్సై వి సురేష్‌లు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించి మృతదేహానికి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం పెదాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సుప్రీం కోర్టు వ్యాఖ్యలను వక్రీకరిస్తున్న నీలిమీడియా

- టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ధ్వజం

**అమరావతి, నవంబర్ 28, ప్రభాతవార్త ప్రతినిధి:** దేశ అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యలను నీలిమీడియా వక్రీకరిస్తోందని రాష్ట్రటిడిపిఅధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఆరోపించారు..తమ పార్టీ అధినేత చంద్రబాబును రాజకీయ కార్యక్రమాలకు దూరంగా ఉంచాలన్న సిఐడి వాదనను గౌరవ న్యాయస్థానం తిరస్కరించిందని ఆయన పేర్కొన్నారు. చంద్రబాబు బెయిల్ రద్దుపై వెంటనే విచారణ చేపట్టాలన్న సిఐడి వాదనను అత్యున్నత న్యాయస్థానం తీరస్కరించిందని అచ్చెన్నాయుడు వెల్లడించారు.. అయినా నీలి మీడియా పైఅంశాలను వక్రీకరించి ట్రోలింగ్ ఇచ్చిందన్నారు. చంద్రబాబు రాజకీయ కార్యకలాపాలు, ప్రజాకార్యక్రమాలపై గౌరవ న్యాయస్థానం ఆంక్షలు విధించలేదన్నారు. మంచి చేసి ఉంటే జగన్‌రెడ్డి ఎందుకు చంద్రబాబును ప్రజల్లోకి వెళ్లకుండా అడ్డుపడే ప్రయత్నాలు చేస్తున్నారని ప్రశ్నించారు.. అబద్ధపు ప్రచారాలు నీలిమీడియాలోఎందుకు వేస్తున్నారని నిలదీశారు.. చంద్రబాబు బహిరం సభల్లో పాల్గొనరాదని గౌరవ న్యాయస్థానంచెప్పినట్టు నీలిమీడియాలో అబద్ధపు ట్రోలింగ్స్ ఇచ్చారన్నారు. గౌరవ న్యాయస్థానం ఆవిధంగా ఆంక్షలు పెట్టలేదనేదినిజమని అన్నారు. కేవలం స్కిల్ కేసుకు సంబంధించి మాత్రమే ఇరుపక్షాలు మాట్లాడవద్దని మాత్రమే గౌరవ కోర్టు చెప్పిందన్నారు. చంద్రబాబును రాజకీయకార్యకలాపాలకు, ప్రజా సమస్యలపై ఆయన పర్యటనలను అడ్డుకునేందుకు సిఐడి ద్వారా అడ్డుకునే కుట్ర జగన్‌రెడ్డి చేస్తున్నారన్నారు. చంద్రబాబును రాజకీయ కార్యక్రమాలకు దూరంగాఉంచాలన్న ప్రభుత్వ వాదనను అత్యున్నత న్యాయస్థానం అంగీకరించలేదన్నారు. చంద్రబాబు బెయిల్ రద్దుపై వెంటనే విచారణ చేపట్టాలన్న సిఐడి వాదనను గౌరవ కోర్టు తిరస్కరించిందని తెలిపారు.విచారణను డిసెంబర్ 8కి వాయిదా వేసిందన్నారు. జగన్‌రెడ్డి 99శాతం మేనిఫెస్టో హామీలు అమలు చేసి ఉంటే, లక్షల కోట్ల కుంభకోణాలు చేయకుండా ఉండి ఉంటే చంద్రబాబు ప్రజా పర్యటనలను అడ్డుకోవాల్సిన అవసరం లేదు కదా. అని అన్నారు. తన ప్రజా వ్యతిరేక విధానాలు, లక్షల కోట్ల లూటీని కప్పిపుచ్చుకోవటానికి వ్యవస్థల్ని మేనేజ్ చేసి అక్రమ కేసులు సిఐడితో పెట్టించారన్నారు.. దొంగే ..దొంగ.. అన్నట్టు అబద్ధపు ప్రచారాలు నీలిమీడియా ద్వారాచేస్తున్నారన్నారు.. తన లవలక్షణాలన్నీ ఎదుటివారికి అంటకట్టి చెప్పిన అబద్ధమే వందసార్లు చెప్పటం జగన్ నైజమని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు.

# సామాజిక న్యాయం ఇదేనా?

## సొంత సామాజిక వర్గంతో జగన్ అక్రమాలు, అరాచకాలు - అడ్డొచ్చినవారిపై ఊచకోత

- మీడియా సమావేశంలో అచ్చెన్నాయుడు




మంగళవారం మీడియా సమావేశంలో అచ్చెన్నాయుడు, పార్టీ నాయకులు

**అమరావతి, నవంబర్ 28, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోతన సామాజిక వర్గాన్నిఅడ్డుపెట్టుకుని అక్రమాలు, అరాచకాలు చేయిస్తున్న జగన్‌రెడ్డి, తనకు అడ్డొచ్చే ఇతర వర్గాల్ని ఊచకోతకోయిస్తున్నారని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు విమర్శించారు..పెరిగిన మద్యం ధరలు, కల్తీ మద్యం అమ్మకాలపై ప్రశ్నించాడన్న అక్కసుతో ఓం ప్రతాప్ అనే దళిత యువకుడినిదారుణాంగా చంపించటమేనా జగన్ అముల చేసిన సామాజిక న్యాయం? అని ప్రశ్నించారు. మంగళవారం తెదేపా జాతీయ కార్యాలయంలో అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు. ఇసుక దోపిడీపై ప్రశ్నించిన పాపానికి వరప్రసాద్ అనే దళిత యువకుడిని ఈ ప్రభుత్వం ఇచ్చిన కానుక శిరోముండనమేనా? ఇదేనా? జగన్‌రెడ్డి చేసిన సామాజిక న్యాయమా? అని అన్నారు. తాము చేసిన తప్పులకు తమను టిడిపి ప్రభుత్వం శిక్షిస్తుందనే భయంతోనే కొందరు అధికారులు తిరిగి కేంద్రసర్వీసులకు వెళ్లటానికి వెంపర్లాడుతున్నారని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో జగన్‌రెడ్డి.. అతని ప్రభుత్వం తమ మార్క్ పాలనకు విరుద్ధంగా కొత్త పల్లవి పాడుతోందన్నారు.. నా ఎస్సీలు, నా ఎస్టీలు, నాబిసీలు,నా మైనారిటీలు అనే నైతిక హక్కు జగన్‌రెడ్డికి, అతని పార్టీ, ప్రభుత్వానికి లేదని ఘంటాపథంగా చెబుతున్నామన్నారు. పరిపాలన అంటేఏంటో జగన్‌రెడ్డికి తెలియదని, అధికారంలో ఉన్నానన్న అహంకారంతో జగన్‌రెడ్డి ప్రజాసంక్షేమాన్ని, రాష్ట్రాభివృద్ధిని పూర్తిగా విస్మరించారన్నారు. ప్రజలు తనను సిఎంనిచేసింది కేవలం దోపిడీ, అవినీతి కోసమే అన్నట్టు సిఎం తీరుందన్నారు.. జగన్‌రెడ్డి తన సామాజిక వర్గాన్ని అడ్డుపెట్టుకుని అక్రమాలు, అరాచకాలు చేయిస్తూ, అడొచ్చేఇతర వర్గాల్ని ఊచకోతకోయిస్తున్నారని అన్నారు. మంచి అనుభవజ్ఞులైన అధికారులుకూడ స్వప్రయోజనాల కోసం జగన్ దుర్మార్గాలు, దోపిడీకి వంతపాడే దుస్థితిని రాష్ట్రంలో చూస్తున్నామన్నారు.

**15 మందిలో 10 మంది తన వర్గంవారే:** జగన్ రాష్ట్రానికి 15 మంది సివిల్ సర్వీసు అధికారుల్ని కేంద్రం నుంచి డిప్యూటేషన్‌పైతీసుకొస్తే, వారిలో 10 మంది తన వర్గం వారే ఉండేలా చూసుకున్నారన్నారు. ఆ 10 మందిని కావాలనే ఎక్కువ ఆదాయం వచ్చే శాఖల్లో జగన్‌రెడ్డి నియమించారన్నారు.. ప్రజల, ప్రభుత్వ సొమ్మును..ప్రకృతి సంపదను దోచుకునేది జగన్‌రెడినడ అయితే. ఆయన దోపిడీకోసం మానప్రాణాలు పోగట్టుకోవాల్సింది దళితులు, బడుగువర్గాలా? అని ప్రశ్నించారు. టిడిపి ప్రభుత్వం వస్తే తమకు శిక్ష తప్పదని తెలిసి తప్పుచేసిన అధికారులు తిరిగి వెనక్కు వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. వైకాపా ప్రభుత్వంలోని దళిత, బిసి నేతలు, ఆయా వర్గాల మంత్రులు పేరుకే నాయకులు అని అచ్చెన్నాయుడు ఎద్దేవాచేశారు. మీడియా సమావేశంలో పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు నక్కా ఆనంద్‌బాబు, ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు, మాజీ ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

# 4న రాప్తాడులో సామాజిక సాధికార బస్సు యాత్ర

**అనంతపురం, నవంబర్ 28 ప్రభాతవార్త బ్యూరో** గతంలో పేపర్‌లో రాతలు, ప్రసంగాలకే పరిమితమైన సామాజిక న్యాయం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రంలో 100 శాతం అమలైందని ఆయా వర్గాలు చేపడుతున్న సామాజిక సాధికార బస్సు యాత్ర డిసెంబర్ 4న రాప్తాడు నియోజకవర్గంలో పర్యటిస్తోందని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి తెలిపారు. మంగళవారం కనగానపల్లి మండలంలో ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు. బానుకోట, కెఎన్ పాళ్యం, మద్దెల చెరువు, నరసంపల్లి, తగరకుంట సచివాలయాల పరిధిలోని గ్రామాల్లో తిరిగి సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వచ్చిన తర్వాత కెఎన్ పాళ్యం సచివాలయంలో 23 కోట్ల రూపాయలు, మద్దెల చెరువు గ్రామ సచివాలయం పరిధిలో 24 కోట్ల 79 లక్షల రూపాయలు, నరసంపల్లి 15 కోట్లు, తగరకుంట సచివాలయ పరిధిలో 25 కోట్లు, లబ్ది చేకూరిందన్నారు. నరసంపల్లిలో ఉచిత బోర్లు ద్వారా లబ్ది పొందిన రైతులు ఎమ్మెల్యేను సన్మానించారు.

**.ప్రభుత్వం మీ వద్దకే వచ్చింది.. :** వైఎస్ఆర్‌సిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల ముంగిటకే ప్రభుత్వం వచ్చిందని ఎమ్మెల్యే అన్నారు. రాప్తాడు నియోకవర్గంలో ఇప్పటి దాకా 10 వేళ ఇళ్ల పట్టాలిచ్చాం. నియోజకవర్గ వ్యాప్తంగా 17 ఇళ్ల నిర్మాణాలు మంజూరు చేయించామన్నారు. మరో 12 వేల ఇళ్ల నిర్మాణాలకు మంజూరు కోసం పంపామన్నారు. నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం. గతంలో పథకాలు కావాలంటే గ్రామంలో ఉండే జన్మభూమి కమిటీ సభ్యులు అనుమతి తీసుకోవాల్సి ఉండేది. అధికారులకు లంచం ఇవ్వాల్సి ఉండేది. జగనన్న ముఖ్యమంత్రి అయిన తర్వాత పూర్తిగా పరిస్థితి మారిందన్నారు. ఏ నాయకుడి ఇంటి వద్దకు వెళ్లాల్సిన పనిలేదన్నారు. ఏ అధికారి వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే వివరించారు. రాప్తాడు నియోజకవర్గంలో వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత పథకాలు పొందిన వారు ఆలోచించండి.

గత 25 ఏళ్లలో రాప్తాడు నియోజకవర్గంలో మీకు ఏదైనా మేలు జరిగిందా..? గత ఐదేళ్లలో ఎంత మేలు జరిగిందో ఆలోచించండి, ప్రకాష్‌రెడ్డి అనే వాడికి ఒకసారి ఓటు వేసి గెలిపిస్తే 27వేల ఇళ్లను తీసుకొచ్చాడు. చరిత్ర గమనించండి, ఒకసారి ప్రకాష్‌రెడ్డికి ఓటు వేస్తే పేరూరు డ్యాంకు నీల్లు తీసుకొచ్చాడు. ఒకసారి ప్రకాష్‌రెడ్డి అనే వాడికి ఓటు వేస్తే 2 వేల బోర్లు ఉచితంగా వేయించాడన్నారు.

# పక్క రాష్ట్రాల నుంచి మద్యం రవాణా

**హైదరాబాద్, నవంబర్ 28, ప్రభాతవార్త :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పక్క రాష్ట్రాల నుంచి భారీగా మద్యం తరలుతోంది. అక్రమ పద్ధతులలో చీప్ లిక్కర్, గుడుంబాను తరలిస్తున్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, ఒడిషా, మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాల నుంచి మద్యం విచ్చలవిడిగా రాష్ట్రానికి చేరుతోంది. గురువారం తెలంగాణ అసెంబ్లీకి ఎన్నికలు జరుగనుండటంతో బుధవారం నుంచి మూడు రోజుల పాటు రాష్ట్రంలో మద్యం షాపులు మూసివేయాలని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. ఈమేరకు ఎక్కడా మద్యం విక్రయాలు జరుగకుండా చూడాలనీ, అక్రమంగా మద్యం విక్రయాలు జరిపే దుకాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులకు స్పష్టం చేసింది. దీంతో ఆ శాఖ ఉన్నతాధికారులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఎక్కడికక్కడ నిఘా ఉంచారు. అలాగే, హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ ట్రై కమిషనరేట్ల పరిధిలోని మద్యం దుకాణాలు, బార్లు నిబంధనలు పాటించేలా ఆయా కమిషనరేట్ల పోలీసు అధికారులు చర్యలకు ఉపక్రమించారు. ఇందుకోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నారు. దీంతో ఎన్నికలలో పోటీ చేస్తున్న కొందరు అభ్యర్థులు మద్యం, గుడుంబా, చీప్ లిక్కర్ రవాణాపై దృష్టి సారించారు. పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చే అరటి పండ్లు, కొబ్బరి బోండాల లారీలలో గుట్టుగా గుడుంబా, చీప్ లిక్కర్‌ను తరలిస్తున్నారు. వనపర్తి జిల్లాలో అక్రమంగా తరలిస్తున్న 150 కార్టన్ల లిక్కర్ బాటిల్స్‌ను ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

# రాష్ట్రంలో మంటగలిసిన సామాజిక న్యాయం

ప్రధానికి స్వాగతం పలికే అర్హత వేరే కులాలకు లేదా?

రాష్ట్రంలో ప్రజాస్వామ్యమా? రెడ్డిరాజుల పాలనా?

టిడిపి పొలిట్ బ్యూరోసభ్యుడు వర్ల రామయ్య నిలదీత



**అమరావతి, నవంబర్ 28, ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల వెంటేశ్వరసామిని దర్శించుకునేందుకు వచ్చిన ప్రధాని మోడీకి స్వాగతం పలికేందుకు వెళ్లిన వ్యక్తులనుచూసి ప్రధానమంత్రి ఆశ్చర్యానికి గురైనసంఘటన దేశం మొత్తం మీద ఎపిలోనేచోటుచేసుకుందని టిడిపిపొలిట్ బ్యూరోసభ్యుడు వర్ల రామయ్య పేర్కొన్నారు.. కేవలం ఒకే సామాజికి వర్గానికి చెందిన వారు మాత్రమే ప్రధానికి స్వాగతం పలకటంపట్ల యావత్‌రాష్ట్ర ప్రజలు విస్మయానికి గురయ్యారన్నారు. సిఎం మొదలు టిటిడి ఇఒ వరకు మొత్తం రెడ్డి సామాజికవర్గానికిచెందిన వారే ప్రధానికి స్వాగతం పలకటం వెనుక ఉన్నఆంతర్యమేంటో జగన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు చెప్పాలన్నారు. ఓవైపు సామాజిక సాధికార బస్సు యాత్రలు చేస్తూనే.. ఇతర కులాలను ఈ విధంగా అవమానించడమేనా? సామాజిక సాధికారత అంటూ.. సిఎం మౌన బుషిలా కాకుండా దీనిపై నోరుమెదపాలన్నారు.. ప్రధానికి స్వాగతం పలకటానికి ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ, ఇతర కులాలకు అర్హత లేదా? అని ప్రశ్నించారు. నా ఎస్సీ, నాబిసి, నా ఎస్టీ, నా మైనారిటీ, నా అక్కలు, నా చెల్లెల్లు అంటూ బహిరంగసభలు, ప్రభుత్వ సభల్లో గుండెలు బాదుకునే జగన్‌కు వీళ్లెవరూ ప్రధానికి స్వాగతం పలికే సమయంలో గర్తుకురా రాలేదా? అని ప్రశ్నించారు.. సిఎం జగన్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధానకార్యదర్శి జవహర్‌రెడ్డి, డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి, తిరుపతి కలెక్టర్ వెంకటరమణారెడ్డి, ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి, టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ధర్మారెడ్డి మాత్రమే రాష్ట్రంలో ఉన్నతమైన వారా? అని నిలదీశారు. ప్రధానికి స్వాగతం పలికే అర్హత వీళ్లకే ఉందా? అంటూ నిలదీశారు.. ఇతర కులాల వారు ఎవరూ ఉన్నతమైన వారు కాదా,. వీళ్లకు అర్హలేదా? దుయ్యబట్టారు. ప్రధానికి స్వాగతంపలకటానికి ప్రాధాన్యతనిచ్చిన సిఎం వైఖరిపై రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ,బిసి, మైనారిటీ మంత్రులు తమకు దక్కిన సామాజిక న్యాయంపై నోరెత్తగలరా? అని పేర్కొన్నారు.వైకాపా పాలనలోసామాజిక న్యాయం మంటగలిసిందని, 2024లో టిడిపి-జనసేన ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాబోతోందన్నారు. సామాజిక న్యాయం తిరిగి జీవం పోసుకోబోతోందని వర్ల రామయ్య పేర్కొన్నారు.

# అప్పులు, గ్యారెంటీల్లో దేశంలోనే నెం.1గా ఎపి

- టిడిపి సీనియర్ నేత యనమల రామకృష్ణుడు

**అమరావతి, నవంబర్ 28, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా ఉందని, అప్పుల భారం లెక్కలేనంతగా పెరిగిందని టిడిపి పొలిట్ బ్యూరోసభ్యుడు, ఆర్థికశాఖ మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు పేర్కొన్నారు. ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం కోరుతూ తాను రాసిన లేఖలకు ఆర్థికశాఖ మంత్రి, కార్యదర్శుల నుంచి జవాబు రాకపోవటం వల్ల మా అవగాహన సరైనదిగా భావిస్తున్నామని యనమల పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం 2024 మార్చికి 10 లక్షల కోట్ల అప్పు, ఏడాదికి రూ.50వేల కోట్ల ఆయిదా కట్టే పరిస్థితినిసిద్ధంచేస్తుందన్నారు.. దీనికి అదనంగా ఎడాపెడా ప్రభుత్వం గ్యారెంటీల పేరుతో రుణాలకు ఎగపడుతోందన్నారు.. 2018-19 నాటికి ప్రభుత్వం గ్యారెంటీలు రూ.50వేల కోట్ల లోపు ఉంటే గత ఏడాది అంతానికి రూ.1,50,000 కోట్లు దాటాయన్నారు.. ఈ ప్రభుత్వం 2024లో దిగే నాటికి 2లక్షల కోట్లకు చేరే అవకాశం ఉందన్నారు.. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలపై కూడప్రభుత్వ గ్యారెంటీలు నిర్దిష్ట ప్రాజెక్టుల కోసం మాత్రమే ఇవ్వాలని, ఈ ప్రభుత్వం వివిధ కార్పొరేషన్ల పేరుతో అప్పులు తెచ్చివాటిని చెప్పిన పనరులకు వినియోగించకుండా తన రెవెన్యూ ఖర్చులకు వినియోగించుకుంటోందన్నారు. కేంద్రప్రభుత్వం, అప్పులు ఇచ్చిన బ్యాంకులు, కాగ్ వంటి సంస్థలు వీటిని నియంత్రించాలన్నారు. అప్పును తీసుకున్న పనులకు ఉపయోగించేలా అప్పు ఇచ్చిన బ్యాంకులు, సంస్థలు పర్యవేక్షణ నిర్వహించటం చేయటం వారి విధి అన్నారు. అది వారు పాటించకపోతే భవిష్యత్‌లో చాలా పర్యవసానాలు ఉంటాయని గుర్తుంచు కోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాల ప్రకారం ప్రభుత్వ గ్యారెంటీలుప్రైవేటు కంపెనీలకు , సంస్థలకు ఇవ్వటం నిషిద్ధం అన్నారు. దీన్ని ఉల్లంఘించి తమకు నచ్చిన కాంట్రాక్టు సంస్థలకు బ్యాంకు గ్యారెంటీలు ఇస్తున్నారని వస్తున్న సమాచారం ఆందోళన కల్గిస్తోందన్నారు.




బిసిల భరోసా కార్యక్రమంలో ఇంటింటి పర్యటన చేస్తున్న టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, టిడిపి నాయకులు.

# బిసిలకు మంచి భవిష్యత్తు ఇవ్వగలిగేది చంద్రబాబు మాత్రమే

- టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, నవంబర్ 28, ప్రభాతవార్త :** వెనుకబడిన తరగతుల వారికి, సమాజంలో పేదరికంతో ఇబ్బందులపాలయ్యేవారికి మంచి చెయ్యాలంటే చంద్రబాబు నాయుడికే సాధ్యం అవుతుందని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని పదమూడవ వార్డులో మంగళవారం జరిగిన బాబూ షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ, బిసిల భరోసా కార్యక్రమంలో పాల్గొన్న రాజగోపాల్ ఇంటింటికి తిరిగి జగన్మోహనరెడ్డి ప్రజావ్యతిరేక విధానాల గురించి, చంద్రబాబు పరిపాలనాదక్షత గురించి అవగాహన కలిగిస్తూ ప్రతి ఇంటికి వెళ్ళి ఆత్మీయంగా పలకరించి రాబోవు ఎన్నికల్లో చంద్రబాబును సిఎం చేసేందుకు సహకరించాలని కోరారు. అనంతరం మహాత్మా జ్యోతిరావుఫూలే వర్ధంతి సందర్భంగా పట్టణంలోని కమలా థియేటర్ కూడలిలోగల జ్యోతిరావుఫూలే విగ్రహానికి పూలమాలలు అలంకరించి ఘనంగా నివాళులర్పించారు. మంగళవారానికి అన్న క్యాంటీన్ ఏర్పాటుచేసి 512 రోజులు కాగా 1,216 మంది క్షుద్భాధ తీర్చుకున్నారు. కాగా కార్యక్రమాల్లో పార్టీ నాయకులు మేకా వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, కన్నెబోయిన రామలక్ష్మి, పున్నా ఉపేంద్ర, పేరం సైదేశ్వరరావు, మారేపల్లి శౌరి, ఓర్సు వీరన్న, జగన్నాధం, శివ, మొగిలి శ్రీనివాసరావు, పొట్టాబత్తిన గంగాధర్, గెల్లా వైకుంఠేశ్వరరావు, కర్నాటి రమేష్, మహేశ్వర దుర్గాప్రసాదు, పర్వతం అమర్‌నాధ్, దేవరశెట్టి మహేష్, తోకల సత్యనారాయణ, వల్లకాటి వెంకన్న, దువులపల్లి రామస్వామి, భారత జగన్, గోశిక శ్రీను, గాలం శ్రీను, బత్తుల శ్రీను, ఏనుగుల సాయి, తుమ్మ శారద, ఏనుగుల సీతరావమ్మ, దాసరాజు సైదులు, పున్న రాజమ్మ, పొట్టాబత్తిన రమాదేవి, బత్తుల గోపి తదితరులు పాల్గొన్నారు.

## మెగా జాబ్‌ఫేర్ పోస్టర్‌ను ఆవిష్కరించిన వై.వి.సుబ్బారెడ్డి



8లో

## జగనన్నతోనే అభివృద్ధి సాధ్యం : కెకె రాజు


8లో

## హేలాపురి, జిషాన్ హోటళ్లపై

# విజిలెన్స్ దాడులు

### - నిల్వ ఆహార పదార్థాలను వేడి చేసి వడ్డిస్తున్నారు- విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ డిఎస్‌పి స్వరూపరాణి





విశాఖక్రైం, నవంబర్ 28, ప్రభాతవార్త

నగరంలోని పలు పేరు మోసిన హోటల్లో ఆహార పదార్థాల్లో నాణ్యత లేకుండా నిల్వ ఉన్న పదార్థాలను కస్టమర్లకు వడ్డిస్తున్నారని విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డిఎస్‌పి స్వరూపరాణి అన్నారు. మహా విశాఖ నగర పాలక సంస్థ పరిధిలో వందల కొద్ది హోటళ్లు, రెస్టారెంట్లు ఉన్నాయని అందులో ముఖ్యంగా పేరు మోసిన కొన్ని హోటల్లో రెస్టారెంట్లలో అమ్మకాలు జరుపుతున్న బిర్యానీలు, వివిధ రకాల నాన్ వెజిటేరియన్ పదార్థాలు నాణ్యత లేకుండా ఉంటున్నాయ రెండు మూడు రోజులు నిల్వ ఉంచిన పదార్థాలు వేడి చేసి వడ్డించేస్తూ యాపజమానులు సొమ్ములు చేసుకుంటున్నారని ఆమె పేర్కొన్నారు. స్వరూపరాణి తన బృందంతో కలిసి నగర నడిబొడ్డున జగదాంబ సెంటర్లో గల హేలాపురి పై దాడి చేశారు. కిచెన్లో రెండు రోజుల క్రితం వండి ఉంచిన పలు పదార్థాలను పరిశీలించారు. అక్కడ - మిగతా 8 లో

## పురంధేశ్వరి .. అభివృద్ధి కనబడటం లేదా?

### - రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, నవంబర్ 28, ప్రభాతవార్త

రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి బిజెపీ అధ్యక్షురాలు పురంధేశ్వరికి కనబడుట లేదా అని రాజ్యసభ సభ్యులు వైఎస్ఆర్సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి ప్రశ్నించారు. ఆర్‌బిఐ నివేదిక ప్రకారం రాష్ట్ర స్థూల వార్షిక ఉత్పత్తి (జిఎస్టిపి) చంద్రబాబు హయాంలో (2018-19) కంటే రెట్టింపై రూ. 13.2లక్షల కోట్లకు పెరిగిందని గుర్తుచేశారు. దేశంలోని పెద్ద రాష్ట్రాలతో పోటీపడి ఐదో స్థానంలో నిలిచిందన్నారు. గతంలో 15వ స్థానంలో ఉండేదన్నారు. జగన్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందుతున్నాయి. అందుకే ఏపీకి జగన్‌నే కావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు.

**లోకేష్ విచిత్తర సవాళ్ళు**

టీడీపీ నేత లోకేష్ యువగళం యాత్ర పేరుతో ఎవరు నడవమన్నారో ఎందుకు పెట్టుకున్నారో తెలియదు. కానినడక భారమై బిత్తర సవాళ్లు విసురుతున్నాడన్నారు. గాలికుంటు బ్లూ టంగ్ వ్యాధు లేమైనా సోకి నాలుక వాచిందేమో టెస్ట్ చేయించుకోవాలన్నారు. ఛాలెంజ్‌కి కూడా ఒక స్థాయి ఉండాలని లోకేష్ కు చూరకలంటించారు.

**పొత్తు లేకుండా మొదటిసారి అధికారంలోకి వచ్చిన ఏకైక పార్టీ వైసిపి**

భారతదేశంలో అనేక రాష్ట్రాల్లో దాదాపు అన్ని ప్రాంతీయపక్షాలూ మొదట ఇతర - మిగతా 8 లో

## యువగళం పాదయాత్ర పున:ప్రారంభం

### - పి.గన్నవరంలో లోకేష్‌ని కలిసిన బుద్ధ నాగజగదీష్



విశాఖపట్నం, నవంబర్ 28, ప్రభాతవార్త

యువగళం పాదయాత్ర తిరిగి ప్రారంభం అయిన సందర్భంగా రాజోలు పి.గన్నవరంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ శాసన మండలి సభ్యులు బుద్ధ నాగజగదీష్ కలుసుకొని యువగళం పాదయాత్ర విజయవంతంగా సాగాలని లోకేష్ నాగజగదీష్ అభినందనలు తెలియజేస్తూ అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో ఈనెల 25న బీసీ సదస్సు విజయవంతం అయిందని 26కులాలకు సంబంధించిన నాయకులు పాల్గొని బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై సదస్సులో చర్చించారని టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీలకు న్యాయం జరుగుతుందని అన్ని విధాలుగా ఆదుకుంటామని లోకేష్ జగదీష్‌కి తెలిపారు. కార్యక్రమంలో బొలిశెట్టి శ్రీనివాసరావు కడిమిశెట్టి నరసింహారావు కాండ్రేగుల సత్యనారాయణ కాండ్రేగుల గోపీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఖచ్చితమైన ఓటర్ల జాబితా రూపొందించాలి

### - స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024 సమీక్షలో ప్రిన్సిపల్ సెక్రటరీ జె.శ్యామలరావు




విశాఖసిటీ,నవంబర్ 28, ప్రభాతవార్త

ఎన్నికల కమిషన్ నుంచి వచ్చే ఆదేశాలను అనుసరిస్తూ అత్యంత ఖచ్చితమైన వివరాలతో కూడిన ఓటర్ల జాబితాను రూపొందించాలని, చిన్నపాటి తప్పు కూడా దొర్లకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, విశాఖపట్నం జిల్లా ఓటర్ల జాబితా పరిశీలకులు జె.శ్యామలరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024లో భాగంగా ఆయన మంగళవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లిఖార్జునతో కలసి ఈఆ ర్వోలు, ఏఈఆర్వోలతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై సుదీర్ఘంగా చర్చించారు. ఇప్పటి వరకు తీసుకున్న చర్యలు గురించి ఆరా తీశారు. భవిష్యత్తులో అనుసరించాల్సిన విధానాలపై మార్గదర్శకాలు జారీ చేశారు. సమావేశంలో భాగంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా జిల్లాలో అమలు చేసిన విధానాలు సాధించి ఫలితాల గురించి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లిఖార్జున వివరించారు. యువ ఓటర్ల చేరిక డెడ్ ఓటర్లతొలగింపు ఓటర్ల తొలగింపు తదితర అంశాలను - మిగతా 8 లో

## మాధవధార వద్ద 132.33 కెవి విద్యుత్ సబ్ స్టేషన్

### - వర్చువల్ విధానంలో సిఎం జగన్ శంకుస్థాపన - రూ.98.57 కోట్లతో నిర్మాణ పనులు



విశాఖపట్నం, నవంబర్ 28, ప్రభాతవార్త

నగర పరిధిలోని మాధవధార వద్ద సుమారు రూ.98.57 కోట్ల అంచనాతో ప్రతిపాదించిన 132/33 కి.వాట్ల విద్యుత్ ఉప కేంద్రం నిర్మాణానికి సిఎం జగన్మోహన్ రెడ్డి వర్చువల్ విధానంలో మంగళవారం శంకుస్థాపన చేశారు. తన క్యాంపు కార్యాలయం నుంచి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ట్రాన్స్‌మిషన్ ఆఫ్ ఏపి ఆధ్వర్యంలో ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఇక్కడ ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని నగర మేయర్ జి.హరి వెంకటకుమారి, కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున, ఏపిఈపిడిసిఎల్ సీఎండి ఇ.పృథ్వి రాజ్ ఆవిష్కరించారు. అతిథులు మాట్లాడుతూ ఈ సబ్‌స్టేషన్ గృహఅవసరాలకు తగిన విద్యుత్‌ను అందించడమే కాకుండా ఎఎన్ఎస్ దేగా, పాస్ పోర్టు కార్యాలయం, విమానా శ్రయం, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, ఆర్అండ్‌బి డిపార్ట్‌మెంట్లకు విద్యుత్ పంపిణీ చేస్తుందన్నారు. ప్రస్తుత నెట్‌వర్కు వోల్టేజ్ సామర్థ్యం, విద్యుత్ విశ్వసనీయతను పెంచడానికి 132/33 కెవి సబ్ స్టేషన్‌ను నిర్మించాలని ఏపిఈపిడిసిఎల్ అధికారులు కోరారన్నారు. భవిష్యత్‌లో పెరగనున్న గృహ అవసరాలకు తగిన విద్యుత్‌తోపాటు ప్రతిపాదనలో ఉన్న మెట్రో రైలు మొదలైన వాటికి నిరంతర విద్యుత్ ఇవ్వడానికి 132/33 కెవి ఎన్ఎస్‌టిఎల్ జిఐఎస్ఎస్ నిర్మించాలని ఏపిట్రాన్స్‌కో ప్రతిపాదించిందన్నారు. దీనికోసం ఏపిఈపిడిసిఎల్ అధికారులు 33/11 కెవి సబ్ స్టేషన్ ప్రక్కనే స్థలాన్ని 132/33 కెవి ఎన్ఎస్‌టిఎల్ సబ్ స్టేషన్ నిర్మాణం కోసం కేటాయించారన్నారు. అందులో భాగంగా ఏపీ ట్రాన్స్‌కో 132/33 కెవి ఎన్ఎస్‌టిఎల్ జిఐఎస్ఎస్ నిర్మాణం కోసం రూ.98.57 కోట్ల మొత్తానికి ఆమోదం తెలిపిందని చెప్పారు. కార్యక్రమంలో ఏపిఈపిడిసిఎల్ ఏపి ట్రాన్స్‌కో పర్యవేక్షక ఇంజనీర్లు, పలువురు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుల ఫిర్యాదులపై సిపి ప్రత్యేక దృష్టి


8లో

## పాండ్రంగిలో రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి

### - భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి ఆధ్వర్యంలో నిర్వహణ



విశాఖపట్నం నవంబర్ 28, ప్రభాతవార్త

పద్మనాభం మండలం పాండ్రంగి లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో భీమిలీ శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు పార్టీ జెండా ఎగురవేయడం జరిగింది. పాండ్రంగి పంచాయితీలో 1కోటీ 64లోల జల్లజివన (ఇంటి ఇంటికీ కుళాయి) కార్యక్రమంకి శంకుస్థాపన చేశారు. ఆ కార్యక్రమం ద్వారా అక్కడి ప్రజలు నీటి సమస్య తీరింది అని ఆనందం వ్యక్తం చేశారు. అంతరం పాండ్రంగి పంచాయితీ సచివాలయం కోడ్ మంగళవారం రెండో రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. పర్యటన లో భాగంగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాండ్రంగి పంచాయితీ పరిధిలో పాండ్రంగి బర్లపెట్టా, కురపల్లీ గ్రామాల్లో రెండోవ రోజు 1200ఇళ్ళు గడపగడపకు వెళ్లి ఈ నాలుగు ఏళ్ళలో వైసీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అమలు పాలనపై ప్రజలకు వివరించడం జరిగింది. వైసీపీ ప్రభుత్వ పాలనపై ప్రజలను మీ అభిప్రాయమం తెలుపమని ముత్తంశెట్టి అడుగగా వైసీపీ ప్రభుత్వ పాలనలో మేమంతా సంతోషంగా ఉన్నామని ప్రజలు సంతోషం తో హర్షం వ్యక్తం చేయడం జరిగింది. పాండ్రంగి బర్లపెట్ట కురపల్లి గ్రామంలో డ్రైనేజీ కవర్ స్లాబ్స్‌లు రిపేర్స్ చేయాలి అని స్థానికులు కోరారు. అప్పుడు ముత్తంశెట్టి శ్రీనివాసరావు త్వరతగతిని పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మండలం వైసీపీ శ్రేణులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు, సచివాలయం కన్వీనర్‌లు గృహ సారధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్‌సిబిసి చైర్మన్‌తో ఎంపి జీవీఎల్ సమావేశం



8లో

## మోదకొండమ్మకి వెండిదీపపు కుందీలు బహూకరణ



పాడేరు,నవంబర్28,ప్రభాతవార్త:

ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దేవత, మన్యం ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారికి వడ్డాది మాడుగుల మండలం ఒమ్మిడి గ్రామస్తులు,శ్రీ శశంత్ కనస్ట్రేక్షన్స్ యజామాని కె.ఆదినారాయణ దంపతులు రూ/- 86 వేలతో తయారు చేయించిన 953గ్రామాలు రెండు వెండి దీపపు కుందులను అమ్మవారికి బహుకరించారు. మంగళవారం ఆదినారాయణ దంపతులు అమ్మవారికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయప్రధాన అర్చకులు సుబ్రమ ణ్యంశర్మకు వెండి దీపపు కుందీలను అందజేసారు.ఈ సంద ర్భంగా అమ్మ వారి గర్భగుడిలో నారాయణ దంపతులు పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేసారు. ఆలయ కమిటీ సభ్యులు కొట్టగుల్లి రామారావు, సప్పా కొండల రావు తదితరులు పాల్గొన్నారు.

## 15వ వార్డులో ఏపికి జగనే ఎందుకు కావాలంటే

### - కార్యక్రమంలో ఎంపీ ఎంవివి



విశాఖపట్నం, నవంబర్ 28, ప్రభాతవార్త

వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలు అనుసరించి సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరణ, ఏపికి జగనే ఎందుకు కావా లంటే ప్రచార కార్యక్రమం మంగళవారం విశాఖ తూర్పు నియోజకవర్గంలో పరిధిలో 15వ వార్డు సింహాద్రిపురం సచివాలయం వద్ద జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విశాఖ పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త ఎంవివి సత్యనారా యణ ముందుగా సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరణ కార్యక్రమం అనంతరం ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే ప్రచార కార్యక్రమంలో భాగంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంవివి మాట్లాడుతూ సీఎం జగన్మోహన్‌రెడ్డి నాలుగేళ్ళ పరిపాలన కాలంలో సంక్షేమం అభివృద్ధి పథకాల కోసం వివరించారు. గడిచిన గత నాలుగున్నర కాలంలో ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు అందించారని అదేవిధంగా రానున్న ఎన్నికలలో మరల ఏపీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆశీర్వదించాలని పేర్కొన్నారు. తూర్పు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు మొల్లి అప్పారావు, వార్డు కార్పొరేటర్ అప్పారి శ్రీవిద్యా గిరిధర్ అధిక సంఖ్యలో మహిళలు పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

## మెగా జాబ్‌ఫేర్ పోస్టర్‌ను
# ఆవిష్కరించిన వై.వి.సుబ్బారెడ్డి

విశాఖపట్నం, నవంబర్ 28, ప్రభాతవార్త

పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగులకు ఉపాధి లక్ష్యంగా విశాఖ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఏ ఎమ్ ఎస్ ఎం ఇ డిసి చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ ఏర్పాటు చేసిన మెగా జాబ్ ఫేర్‌కు సంబంధించిన పోస్టర్ ను మంగళవారం ఉదయం వైఎస్సార్సీపీ ఉత్తరాంధ్ర జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ వై వి సుబ్బారెడ్డి ఆవిష్కరించారు. ఈ మేరకు ఆయన నగరంలోని తన కార్యాలయంలో వైఎస్ఆర్‌సీపీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ తో కలిసి ఈ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో ఈ జాబ్‌ఫేర్ నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తున్న వ్యక్తి ఆడారి ఆనంద్‌కుమార్ అని ఆయన కొనియాడారు. సమస్యలను అందరి నాయకులు వింటారని ఆ సమస్యను తీర్చే నాయకులు కొందరే ఉంటారని అయితే ఆ కొందరిలో ఆడారి ఆనంద్‌కుమార్ ముందుంటారని ఆయన అన్నారు. డిసెంబర్ 1, 2 తేదీల్లో ఎంవిపి జూనియర్ కళాశాల (అండాలమ్మ కాలేజీ) అల్బార్ట్ పాలిటెక్నిక్, జింక్ హనుమాన్ టెంపుల్ దగ్గర జరిగే ఈ జాబ్ ఫేర్‌ను నిరుద్యోగ యువత ఉపయోగించుకుని ఉపాధి పొంది ఆర్థిక స్వాలంబన పొందాలని ఆయన అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి జాబ్ ఫేర్‌లో అవకాశం లభిస్తుందని ఆయన అన్నారు. వైఎస్ఆర్‌సీపీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్‌మాట్లాడుతూ ముందుగా ఈ జాబ్ ఫేర్‌కు 50కంపెనీలు వస్తాయని భావించాం మరల సుమారు 70కి పైగా కంపెనీలు ఈ జాబ్ ఫేర్‌లో పాల్గొనడానికి ఆసక్తి కనబరుస్తున్నాయని ఆయన తెలిపారు. అదేవిధంగా ప్రజల సౌకర్యార్థం రూపొందించిన మీతో ఆనంద్ అనే యాప్ ను కూడా ప్రజలు నిరుద్యోగ యువత వినియోగించుకోవాలని ఆయన సూచించారు. జాబ్ ఫేర్ కు సంబంధించి మరిన్ని వివరాలకు ఈక్రింద నెంబర్లలో ఫోన్ నంబర్స్ 9000818467, 9000938467 ను సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కలిదిండి బద్రీనాథ్ , మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లా కృష్ణ వైయస్సార్ టియుసి అధ్యక్షులు పుర్రె వాణి, నానాజీ మండల క్లస్టర్ అధ్యక్షులు అంగా రాంప్రసాద్ నరేష్ వైఎస్ఆర్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

# హేలాపురి, జిషాన్ హోటళ్లపై విజిలెన్స్ దాడులు

7వ పేజీ తరువాయి..

ఉన్న సిబ్బంది ఆ నిల్వ ఉంచి పదార్థాలను వేడి చేసి కస్టమర్లకు వడ్డిస్తున్న విధానాన్ని గమనించారు. అదేవిధంగా మధురవాడలో గల జిషాన్ రెస్టారెంట్‌లో కూడా అదేవిధంగా అమ్మకాలు జరుపుతుండడాన్ని దాడులు చేసి ఆమె నిలిపివేశారు. ఈరెండు హోటల్‌లో నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను సీజ్ చేసి ఫుడ్ క్వాలిటీ కంట్రోల్ విభాగానికి పంపించడం జరిగింది. ఈ రెండు హోటల్స్ యాజమానులపై కేసులు నమోదు చేసి తదుపరి చర్యలు సిఫార్సు చేస్తున్నారు. ఫుడ్ క్వాలిటీ కంట్రోల్ నుంచి వచ్చిన నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయని ఆమె తెలిపారు. అదేవిధంగా నగరంలోని పలు పేరు మోసిన హోటళ్లు రెస్టారెంట్లు నిల్వ పదార్థాలను అమ్మకాలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని వాటిపై కూడా దాడులు జరిపి తగు చర్యలు చేపడతామని స్వరూపారాణి స్పష్టం చేశారు.

# ఎన్‌సిబిసి చైర్మన్‌తో ఎంపి జీవీఎల్ సమావేశం

విశాఖపట్నం, నవంబర్ 28, ప్రభాతవార్త

వెనుకబడిన తరగతుల జాతీయ కమిషన్ (ఎన్‌సిబిసి) చైర్మన్ హన్సరాజ్ అహిర్‌తో ఎంపీ జీవీఎల్ నరసింహారావు సమావేశం అయ్యారు. ఏపీలోని తూర్పుకాపులు, కళింగ వైశ్యులు, శిష్టకరణాలు, సొండి కులాలను కేంద్ర ఓబిసి రిజర్వేషన్‌కై మంగళవారం కేంద్రప్రభుత్వానికి సిఫార్సు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర ఓబిసి జాబితాలో ఏదైనా కులాన్ని చేర్చాలని ఎన్‌సిబిసి సిఫార్సు చట్టప్రకారం అయిన నేపథ్యంలో ఎన్‌సిబిసి చేసిన ఈ సిఫార్సు చాలా కీలకమైంది. మంగళవారం బిజెపి రాజ్యసభ ఎంపీ జీవీఎల్ నరసింహారావు న్యూఢిల్లీలో జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ హన్సరాజ్ అహిర్ ని కలుసుకున్నారు. తూర్పు కాపులు, కళింగ వైశ్యులు, శిష్టకరణాలు, సొండి కులాలను కేంద్ర ఓబిసి రిజర్వేషన్లకై ఈ రోజే కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ నేపథ్యంలో జీవీఎల్ చొరవతో సెప్టెంబర్ 13న న్యూఢిల్లీలో ఎన్‌సీబీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా హియరింగ్ నందు పెద్ద సంఖ్యలో ప్రజాప్రతినిధులు రాష్ట్ర అధికా రులు రాజకీయ ప్రతినిధులు పాల్గొన్నారు. ఎంపీ జీవీఎల్ అలుపెరగక చేసిన ఈ తీవ్ర ప్రయత్నాలు అనంతరం ఏపీలోని అన్ని జిల్లాల్లో నివసిస్తున్న తూర్పుకాపులు, కళింగ వైశ్యులు, శిష్టకరణాలు సొండి, ఆరవ వర్గాలను ఓబిసిల కేంద్ర జాబితాలో చేర్చాలని ఎన్‌సిబిసి భారత ప్రభుత్వానికి సిఫార్సు పంపింది.

**దశాబ్దాల తూర్పు కాపుల సమస్య పరిష్కారం**

తూర్పు కాపులకు ఓబీసీ రిజర్వేషన్ ఇప్పటికీ అది కేవలం ఉత్తరాంధ్ర జిల్లాలకే పరిమితమైంది. దీనివలన ఇతర జిల్లాలోని తూర్పు కాపులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో ఈ సిఫార్సు వలన వారికి ఓబిసి రిజర్వేషన్లు ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలకు వర్తించబడతాయి ఇది తూర్పుకాపుల రిజర్వేషన్ల విషయంలో చారిత్రాత్మకం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు , కేంద్ర విద్యాసంస్థల్లో ఈ అత్యంత వెనుకబడిన కులాలకు రిజర్వేషన్లు సాధించడానికి ఎన్‌సిబిసి యొక్క ఈ సిఫార్సు ఒక పెద్ద ముందడుగు అని ఎంపీ జీవీఎల్ నరసింహారావు సమావేశం అనంతరం తెలియజేశారు. తన కోరిక మేరకు వెంటనే ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఈ విషయంలో సానుకూలంగా వ్యవహరించినందుకు ఎన్‌సిబిసి చైర్మన్ హన్స్‌రాజ్ అహిర్‌కు జీవీఎల్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# పురంధేశ్వరికి అభివృద్ధి కనబడటం లేదా?

7వ పేజీ తరువాయి..

రాజకీయ పక్షాలతో ఎన్నికల పొత్తుపెట్టుకుని మొదటి అధికారంలోకి వచ్చాయని అన్నారు. ఒక ప్రధాన ప్రాంతీయ పార్టీలతో కూటమి ఏర్పాటు చేసుకున్న సందర్భాలు చాలా రాష్ట్రాల్లో కనిపిస్తాయని చెప్పారు. అలా చూసినప్పుడు ఏపీ రాష్ట్రంలో గత నాలుగున్నరేళ్లకు పైగా పాలకపక్షంగా కొనసాగుతున్న వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒక్కటే ఇతర పార్టీలతో పొత్తులేకుండా మొదటిసారి 2019లో అధికారంలోకి వచ్చిందని ఆయన గుర్తు చేశారు. తాను పోటీచేసిన మొదటి అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో 2014 లో సైతం పార్టీతో పొత్తు లేకుండా పోటీచేసి తొలి ప్రయత్నంలోనే 175సీట్లకు గాను 67 కైవసం చేసుకుందన్నారు. కిందటి ఎన్నికల్లో కూడా ఎలాంటి ఎన్ని కల పొత్తు లేదా అవగాహన ఏ ఇతర పార్టీతో లేకుండా 151అసెంబ్లీ స్థానాలు 23పార్లమెంటు సీట్లు గెలుచుకుందని చెప్పారు. వైస్సార్సీపీ కన్నా ఎన్నో దశాబ్దాల ముందు పుట్టిన శిరోమణి అకాలీదళ్, శివసేన బీజూ జనతాదళ్ ఆలిండియా తృణమూల్ కాంగ్రెస్ (ఏఐటీసీ) ద్రావిడ మున్నేట్ర కజగం (డీఎంకే) వంటి ప్రాంతీయపక్షాలు తాము అధికారంలోకి వచ్చిన మొదటి ఎన్నికల్లో పొత్తుల ద్వారా మెజారిటీ స్థానాలు సాధించారని తెలిపారు. పశ్చిమ బెంగాల్ లో పన్నెండున్నరేళ్లుగా అధికారంలో ఉన్న ప్రాంతీయపక్షం తృణమూల్ కాంగ్రెస్ కూడా 2011 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తదితర పార్టీలతో ఎన్నికల పొత్తుతోనే మొదటిసారి మెజారిటీ సీట్లు సాధించి అధికారంలోకి వచ్చిందన్నారు.

# ఖచ్చితమైన ఓటర్ల జాబితా రూపొందించాలి

7వ పేజీ తరువాయి..

ప్రస్తావించారు. ఈపీ రేషియో, జెండర్‌రేషియో గురించి తెలిపారు. ఇప్పటి వరకు ఐదు లక్షలకు పై చిలుకు క్లెయిమ్స్‌ను పరిష్కరించామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ ఓటర్లజాబితా పరిశీలకులు జె.శ్యామలరావు పలు అంశాలపై స్పందించారు. ఖచ్చితమైన జాబితా రూపకల్పనకు తీసుకో వాల్సిన చర్యలను వివరించారు. ఈ ప్రక్రియలో భాగస్వామ్యమైన ప్రతిఒక్కరూ అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని బాధ్యతగా పనిచేయాలని నిర్దేశించారు. అప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనలను తప్పకుండా పాటించాలని శ్యామలరావు సూచించారు. ప్రతి అంశాన్నీ ఎన్నికల కమిషన్ క్షుణ్ణంగా పరిశీలిస్తుందని అందరూ జాగరూకత వహించాలని చెప్పారు.

# జగనన్నతోనే అభివృద్ధి సాధ్యం : కెకె రాజు

విశాఖపట్నం, నవంబర్ 28, ప్రభాతవార్త

అభివృద్ధి జగనన్నతోనే సాధ్యమని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త రాష్ట్ర నెడ్‌క్యాప్ చైర్మన్ కెకె రాజు అన్నారు. ఏపికి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా డిప్యూటీ మేయర్ పార్టీ మండల అధ్యక్షులు కటుమూరి సతీష్ ఆధ్వర్యంలో 46వ వార్డు సచివాలయం పరిధి మధుసూదన్ నగర్లో 55వ వార్డు కార్పొరేటర్ కె వి యన్ శశికళ ఆధ్వర్యంలో 54వ వార్డు సచివాలయం పరిధి రెడ్డి కంచరపాలెం రామాలయం పరిధిరెడ్డి కంచరపాలెం రామాలయం వద్ద ఆం ప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం ప్రారంభమయింది. ముఖ్య అతిథిగా కెకె రాజు పాల్గొని నాలుగున్నర సచివాల యం పరిధిలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పనులు వివరాలు బోర్డు ఓపెనింగ్ చేసి అనంతరం జెండా ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో లబ్ధిదారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎక్కడ లేని విధంగా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలుపరిచిన ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి 2024లో మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఆంధ్ర రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. కోఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, పార్టీ మండల అధ్యక్షులు కృష్ణారావు, మన్నా ఆర్ , వార్డు అధ్యక్షులు కె పి రత్నాకర్ ఏపిడ ఇవ్వాడానికి జెసిఎస్ మండల కన్వీనర్ అమర్‌రెడ్డి వసంతల అప్పారావు, 46, 54, 55 వార్డు నాయకులు చిరంజీవి కె చిన్న యన్ క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# స్కూలు విద్యార్థుల ఆటోలపై తనిఖీలు

## 23 కేసుల నమోదు-1 -స్కూలు బస్సుపై కేసు నమోదు -నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు



మాధవధార, నవంబర్ 28, ప్రభాతవార్త

స్కూలు విద్యార్థులను తీసుకుపోతున్న ఆటోలు తప్పనిసరిగా నిబంధనలను పాటించాలని డి.టి.సి రాజారత్నం తెలిపారు. నిన్న నేడు జిల్లాలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఎన్.ఏ.డి, మద్దిలపాలెం, కూర్మన్నపాలెం, కణితి రోడ్డు గాజువాక ప్రాంతాలలో స్కూలు ఆటోలపై ప్రత్యేక తనిఖీలు చేపట్టి, నిబంధనలను పాటించని 23 ఆటోలపై కేసులను నమోదు చేయడం జరిగింది. 1 స్కూలు బస్సుపై కేసులు నమోదు చేయడం జరిగింది. నవంబర్ 1 నుండి నేటి వరకు ప్రత్యేక తనిఖీలు చేపట్టి నిబంధనలను పాటించకుండా, అధికంగా స్కూలు విద్యార్థులను తీసుకుపోతున్న 130 ఆటోలపై కేసులు నమోదు చేయడం జరిగిందని కనుక అందరూ ఇది గమనించి నిబంధనలను పాటించాలని తెలిపారు. కొమ్మాడి, యండాడ, ఉప్పాడ ప్రాంతాలలో ఆటో డ్రైవర్లకు రోడ్డు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది. మోటారు వాహన తనిఖీ అధికార్లు, ఐ.వేణుగోపాలరావు, బాలాజీరావు, రాజారావు, శిరీష, దేవి పాల్గొన్నారు. స్కూలు ఆటోలు, బస్సులపై ఈ తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు.

# నాటి మహనీయుల ఆశయాలకు నేడు కొనసాగింపు సీఎం జగన్ ఆలోచనలు : డిప్యూటీ సిఎం

## మహాత్మ జ్యోతిరావ్ పూలేకి నివాళులర్పించిన డిప్యూటీ సీఎం

మాడుగుల, నవంబర్28, ప్రభాతవార్త



కుల, మత జాతి వర్గ వర్ణ వివక్ష చూడకుండా అందరికీ అర్హత ప్రామాణికంగా సంక్షేమాన్ని సమపాలలో అందిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. మంగళవారం తారువా క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాటి మహనీయుల ఆశయాలకు నేడు కొనసాగింపు సీఎం జగన్ ఆలోచన అని అన్నారు. ఆయన సేవలను మననం చేసుకుని అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి



యలమంచిలి, నవంబర్ 28, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఎంపీపీ బోదుపు గోవిందు నివాళులర్పించారు. మార్కెట్ కమిటీ ప్రెసిడెంట్ పట్టణ వైసిపి అధ్యక్షుడు ఎర్రయ్య దొర, మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్తా మండలం వైసిపి పార్టీ అధ్యక్షుడు కొల్లి త్రినాథ్ మర్రి రాజు కౌన్సిలర్ పిట్ట సత్తిబాబు కొటారు కొండబాబు కోఆప్షన్ నెంబర్ దూది నరసింహమూర్తి వైసీపీ నాయకులు గోపి సీతారాం చంటి పాల్గొన్నారు.

# గుండుపాలలో మళ్లీ జగనే కావాలి..

గొలుగొండ, నవంబర్ 28, ప్రభాతవార్త



మళ్లీ జగనే కావాలి... రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం గుండుపాల సచివాలయంలో నిర్వహించారు. జడ్పిటిసి సుర్ల వెంకటగిరిబాబు, ఎంపీపీ గజ్జలపు మణికుమారి, మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ మాట్లాడుతూ మళ్లీ జగనే ఎందుకు కావాలో వివరించారు. వైస్ ఎంపీపీ సుర్ల ఆదినారాయణ, సచివాలయాల కన్వీనర్ కోరుప్రోలు ఫణి శాంతా రాం, జిల్లా ఏస్సీ సెల్ అధ్యక్షురాలు లోచుల సుజాత,పత్తి రమణ,జాగు లక్ష్మి, రామకృష్ణ,ఎంపీడీవో ఎస్ డేవిడ్ రాజు, ఈవోపీఆర్డి రఘురాం, కార్యదర్శి కుమార్ ప్రజలు పాల్గొన్నారు.

# ఉప్ప పీహెచ్‌సీలో నూతన వైద్యాధికారులు బాధ్యతలు స్వీకరణ



హుకుంపేట, నవంబర్ 28, ప్రభాతవార్త

మండలంలోని ఉప్ప పిహెచ్‌సిలో నూతనంగా ఇద్దరు వైద్యాధికారులు స్వర్ణలత, రేఖ కొత్తగా పదవి బాధ్యతలు మంగళవారం చేపట్టారు. గతంలోఇక్కడ పని చేస్తున్న ఇద్దరు వైద్యాధికారులు బదిలీపై వెళ్లడంతో వారి స్థానంలో వీరిద్దరూ బదిలీపై ఇక్కడికి వచ్చి బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన వైద్యాధికారులకు పిహెచ్‌సీ సిబ్బంది స్వాగతం పలికారు. అనంతరం వైద్యాధికారులు మాట్లాడుతూ గ్రామాల్లో తమవంతు విధి నిర్వహణ నిర్వర్తిస్తూ, సిబ్బంది సహకారంతో గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్‌ఓ సన్యాసిరావు, హెచ్‌వి సింహాచలం, విడిసి, హెల్త్ అసిస్టెన్స్ మహేష్ పాత్రుడు, మురళి, సిహెచ్‌ఓలు, ఏ ఏఎన్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో క్రీడా పోటీలు : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్




పాడేరు, నవంబర్ 28,ప్రభాతవార్త

15సం.లు నిండిన యువతను క్రీడలలో ప్రోత్సహించటానికి ఆడుదాం-ఆంధ్ర పేరుతో గ్రామీణ, వార్డు, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఎంపిక చేసిన ఐదు క్రీడాంశాలలో (క్రికెట్, వాలీబాల్, బాడ్మింటన్, కబడ్డీ, ఖో-ఖో) పోటీ క్రీడలు నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో క్రీడా పోటీల లోగోను, గోడపత్రికలు కలెక్టర్ ఆవిష్కరించారు. సచివాలయాలకు వివిధ క్రీడా పరికరాలను ఉచితంగా అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 15సం.లు నిండిన యువత అన్ని పోటీలలో పాల్గొని రాష్ట్ర స్థాయిలో బహుమతులు సాధించాలని పిలుపునిచ్చారు. గ్రామ, మండల స్థాయిలో గెలుపొందిన వారికి సర్టిఫికెట్లు, ట్రోఫీలు, పతకాలు అందిస్తామని, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన వారికి వాటితోపాటు నగదు బహుమతులు కూడా అందించటం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. ఆడుదాం-ఆంధ్ర క్రీడలకు సంభందించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైందని, 15సం.లు నిండిన యువత దగ్గరిలో ఉన్న సచివాలయంలో నమోదు చేసుకోవాలని సూచించారు. లేదా ఆన్లైన్‌లో కూడా రిజిస్టర్ చేసుకోవచ్చని, లేదా 1902 నంబర్‌కు కాల్ చేసి రిజిస్టర్ చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. డిఆర్డిఏ పిడి వి.మురళి, కేఆర్‌ఆర్సి ప్రత్యేక ఉప కలెక్టర్ పి.మురళీకృష్ణ, పాడేరు ఎంపిడిఓ నవీన్, జిల్లా క్రీడాధికారి ఎ.జగన్మోహన్ రావు, ఎస్జిఎఫ్ కార్యదర్శ్ పి.సూరిబాబు పాల్గొన్నారు.

# బండి సంజయ్ నియోజకవర్గంలో గాజువాక బీజేపి నేత కెఎన్ఆర్ ప్రచారం

గాజువాక, నవంబర్ 28,ప్రభాతవార్త



కరీంనగర్ నియోజకవర్గంలో బండి సంజయ్‌ని గాజువాక బీజేపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సత్కరించారు. నరసింగరావు మాట్లాడుతూ కరీంనగర్ నియోజకవర్గంలో బండి సంజయ్ ఎన్నికల ప్రచారంలో తమ టీంతో కలసి పాల్గొన్నామని చెప్పారు. సోమవారం ప్రధాని మోదీ బహిరంగ సభలో పాల్గొన్నామని, సభలో లక్ష మంది కార్యకర్తలు పాల్గొన్నారని తెలిపారు. మంగళవారం నియోజకవర్గం మొత్తం భారీ ర్యాలీ నిర్వహించారని అందులో తాము కూడ పాల్గొన్నామని తెలిపారు. బండి సంజయ్ బారీ మెజారిటీతో విజయం సాధిస్తారని దీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నరసింగరావుతోపాటు జిల్లా కార్యదర్శి బొండా యల్లాజీరావు, మండల అధ్యక్షులు అప్పలరాజు, నాగేశ్వరరావు, శశికుమార్, శివ తదితరులు పాల్గొన్నారు.

# వైకాపాతోనే అభివృద్ధి సంక్షేమం : ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి



గాజువాక, నవంబర్ 28,ప్రభాతవార్త

అభివృద్ధి, సంక్షేమం వైకాపాతోనే సాధ్యం అని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. జీవీఎంసీ 87వ వార్డు పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, జోనల్ కమిషనర్ పొందూరు సింహాచలం పాల్గొని శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే నాగిరెడ్డి మాట్లాడుతూ వార్డులో సుమారుగా రూ.44లక్షల 78 వేల వ్యయంతో పలు అబివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. లక్ష్మీపురంలో 35 లక్షలతో సామాజిక భవనం, 9.78 లక్షలతో వడ్లపూడి నుంచి కణితి మెయిన్ రోడ్డు బీటీ రోడ్డు ప్యాచ్ వర్క్ పనుల నిర్మాణానికి నిధులు వెచ్చించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ కోమటి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి ప్రగడ వేణుబాబు, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి, సచివాలయం కన్వీనర్ దుగ్గపు దానప్పలు, జిఎంసిడి ఈ ఏఈ, సచివాలయం సిబ్బంది సానిటరీ సిబ్బంది, వార్డు ప్రజలు, నాయకులు, వై.ఎస్.ఆర్.సీ.పీ శ్రేణులు, సచివాలయం కన్వీనర్స్, గృహ సారధులు తదితరులు పాల్గొన్నారు

# క్రియ పోటీలలో శ్రీ ప్రకాష్ విద్యార్థుల ప్రతిభ : విద్యాసంస్థల అధినేత సిహెచ్.వికె నరసింహారావు



పాయకరావుపేట, నవంబర్ 28, ప్రభాతవార్త

రాష్ట్ర స్థాయి బాలల పండుగ సందర్భంగా అంతర్ పాఠశాలల సాంస్కృతిక పోటీలలో శ్రీ ప్రకాష్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 96 మంది విద్యార్థులు బహుమతులు గెలుచుకున్నట్లు ఆ విద్యాసంస్థల అధినేత సిహెచ్.వికె నరసింహారావు మంగళవారం తెలియజేశారు. ఈ నెల 25, 26వ తేదీలలో కాకినాడ జెఎన్టియులో జరిగిన క్రియ అంతర్ పాఠశాలల సాంస్కృతిక పోటీలలో శ్రీ ప్రకాష్‌లో చదువుతున్న 96 మంది విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బహుమతులు గెలుచుకున్నారని తెలిపారు. విద్యాసంస్థల అధినేత సిహెచ్.వికె నరసింహారావు తెలిపారు. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సి.హెచ్.విజయ్ ప్రకాష్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు అభినందించారు.

# ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలి : జిల్లా ఉప విద్యాశాఖాధికారి పి.అప్పారావు



నక్కపల్లి/వేంపాడు, నవంబర్ 28, ప్రభాతవార్త

ఉపాధ్యాయులు అంతా అంకితభావంతో పనిచేసి విద్యార్థులకు గుణాత్మకమైన బోధన అందించాలని యలమంచిలి జిల్లా ఉప విద్యాశాఖాధికారి పి.అప్పారావు అన్నారు. మంగళవారం ఆయన మండలంలో స్థానిక బాలికోన్నత పాఠశాలతో పాటు, వేంపాడు ఉన్నత పాఠశాల తదితర పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించారు. సమ్మేటీవ్ పరీక్షలు నిర్వహిస్తున్న తీరు పరిశీలించారు. పదవతరగతి విద్యార్థులను పలు ప్రశ్నలడిగి సమాధానాలను తెలుసుకున్నారు.సిలబస్ పూర్తి చేశారో లేదో అడిగి తెలుసుకున్నారు. సమ్మేటీవ్ పరీక్షల పేపర్లను ఏరోజుకారోజే దిద్ది మార్కులను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. పిల్లల తల్లిదండ్రులుకు సమాధాన పత్రాలను చూపించి ప్రగతిపై చర్చించాలన్నారు. స్థానిక బాలికోన్నత పాఠశాలతో ఉపాధ్యా యులతో సమావేశమ య్యారు. అభ్యసన సామర్థ్యాలను, టరల్ తదితర రికార్డులను ఎప్పటికప్పుడు సిద్ధంగా ఉంచాలన్నారు. ఎనీమియా పిల్లల రికార్డులతో సిద్దంగా ఉడాలని, టీచింగ్ నోట్స్, పాఠ్య ప్రణాళికలను, అభ్యసన సామగ్రి తో బోధన చేయాలని ఆయన పేర్కొన్నారు. ఉపాధ్యాయులనడిగి ప్రతీ అంశాన్ని క్షుణ్ణం గా పరిశీలించి సూచనలనందించారు. త్వరలోనే ఆయన మండలంలో అన్ని పాఠశాలలను సందర్శించనున్నానని, ఎటువంటి లోపాలు కనబడినా ఉపేక్షించేది లేదని ఆయన పేర్కొన్నారు. మండలవిద్యా శాఖాధికారి కె.నరేష్ ఉన్నారు.

# రెవెన్యూ, సచివాలయ సిబ్బంది మానవహారం

నర్సీపట్నం, నవంబర్ 28, ప్రభాతవార్త



నర్సీపట్నం ఆర్డీవో హెచ్‌వి.జయరాం ఆధ్వర్యంలో మంగళవారం అబీద్ సెంటర్లో రెవెన్యూ సిబ్బంది, సచివాలయం సిబ్బంది మానవహారం నిర్వహించారు. ఆర్డీవో మాట్లాడుతూ జనవరి 1 2024 నాటికి తుది ఓటర్ల జాబితా నమోదు ప్రక్రియలో ఓటర్లను భాగస్వామి చేయడానికి అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. నూతన ఓటర్ల నమోదు కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.మున్సిపల్ కమిషనర్ రవిబాబు, తహశీల్దార్ అన్నాజీరావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# జగనన్న ప్రభుత్వంలో ఉపాధి హామీ పథకంపై ప్రత్యేక శ్రద్ధ



## వైసిపి సీనియర్ నేత పాంగి చిన్నారావు

అరకులోయ, నవంబర్ 28, ప్రభాతవార్త

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం జగనన్న సారధ్యంలో ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టిన నాటి నుంచి ఉపాధి హామీ పథకంపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచిందని, పారదర్శకంగా పనులు చేపడుతూ కూలీల జీవనానికి భరోసా ఇస్తుందని ఆ పార్టీ సీనియర్ నాయకుడు పాంగి చిన్నరావు అన్నారు. మంగళవారం అరకులోయ మండలంలో ఉపాధి హామీ కూలీలతో చిన్నరావు మమేకమవుతూ వారితో జగనన్న చేపడుతున్న సుపరిపాలన, సంక్షేమాభివృద్ధిపై వివరించారు. ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు పొందిన వారికి 150 రోజులు పని దినాలు కేటాయించడంతో జగనన్న ప్రభుత్వంపై లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారని తెలిపారు. జగనన్న చేపడుతున్న ఆర్థిక సంక్షేమ పథకాలతో పాటు పెంచిన పని దినాల వలన ఉపాధి హామీ కూలీలకు వారి ఆర్థిక ఎదుగుదలకు తోడ్పడుతుందన్నారు. గత ప్రభుత్వాలకు దీటుగా సంక్షేమాభివృద్ధిపై, ఉపాధి హామీ పథకంపై ప్రత్యేక శ్రద్ధ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీసుకుంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మాజీ సర్పంచులు గుడివాడ ప్రకాష్‌రావు, గొల్లోరి ప్రసాద్, వార్డు సభ్యులు బోడన్న తదితరులు పాల్గొన్నారు.

# 12న సామాజిక సాధికారిక బస్సు యాత్రను

## విజయవంతం చేయాలి: అరకు శాసనసభ్యులు చెట్టి పాల్గుణ -ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర



ముంచంగిపుట్టు, నవంబర్ 28, ప్రభాతవార్త

డిసెంబర్ 12న హుకుంపేటలో జరగనున్న సామాజిక సాధికార బస్సుయాత్రను విజయవంతం చేయాలని అరకు శాసన సభ్యులు చెట్టి పాల్గుణ, ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్రలు కోరారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ సాధికారిక యాత్ర ముఖ్య ఉద్దేశం ఎస్సీ, ఎస్టీ, బిసి మైనారిటీ వర్గాలకు చెందినటువంటి వారికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా అన్ని రంగాల్లో వారు ఎదిగే విధంగా జగనన్న ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అందిస్తోందని ఈ పథకాల ద్వారా చాలావరకు నిరుపేద బడుగు బలహీన వర్గాల ప్రజలు ఆర్థికంగా ఎదిగేందుకు దోహదపడుతున్నాయని వారన్నారు. సామాజిక సాధికారిక యాత్ర రాష్ట్రవ్యాప్తంగా మూడు ప్రాంతాల్లో ఒకేరోజు నిర్వహించడం జరుగుతుందని రాయలసీమ కోస్తాంధ్ర ఉత్తరాంధ్ర ప్రాంతాల్లో ఈ యాత్ర నిర్వహించడం జరుగుతుందని అక్టోబర్ 26 మొదలుకొని డిసెంబర్ 15 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ యాత్ర ముఖ్య ఉద్దేశం గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి తేడాను ప్రజలకు వివరించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. సాధికారిక బస్సు యాత్రను విజయవంతం చేసే విధంగా పార్టీ శ్రేణులంతా కష్టపడాలని ప్రతి మండలం నుండి నాలుగు నుంచి ఐదువేల మంది జనాభాను సేకరించి ఈ యాత్రను విజయవంతం చేయాలని అందుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని వారు కోరారు.

# నేడు సుజాతనగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

పీఎం పాలెం, నవంబర్ 28, ప్రభాతవార్త

29న (బుధవారం) ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 4గంటల వరకు, 11కెవి పాపయ్య రాజు పాలెం ఫీడర్, 11కెవి సుజాత నగర్ ఫీడర్ నిర్వహణ, చెట్ల నరికివేత పనిని చేపట్టడం జరిగిందని సుజాతనగర్, మెయిన్ రోడ్, శారాదనగర్, అంబేద్కర్ నగర్, శాంతి నగర్, ఇందారని ఫంక్షన్, హాల్, చాణిక్య నగర్, సూర్యనగర్, శివగాయత్రి నగర్, ఏరియా చినముసిడివాడ, మెయిన్ రోడ్, ఏరియా మొదలైన ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండని పోలాకి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఆపరేషన్ జోన్-3, విశాఖపట్నం తెలిపారు.

# వృద్ధుల ఫిర్యాదులపై సీపీ రవిశంకర్ ప్రత్యేక దృష్టి

## స్వయంగా వెళ్లి విచారించి వెనువెంటనే పరిష్కరించిన వైనం -పోలీస్ కమిషనర్‌కు ప్రశంసల వెల్లువ

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగర్ పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ వృద్ధుల ఫిర్యాదులపై ప్రత్యేక ద్రుష్టి సారించారు. సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో 56 ఫిర్యాదులు రాగా అందులో 4 ఫిర్యాదులు వృద్ధులను వారి కుటుంబ సభ్యులు పలు విషయాలలో వేధిస్తున్నారని ఫిర్యాదులు వచ్చాయి. ఈ మేరకు సీపీ స్వయంగా వెళ్లి విచారణ జరిపించి, త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. దీంతో బాధితులు పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

### సీపీ దృష్టికి వచ్చిన వృద్ధుల ఫిర్యాదుల ఇవే..

ఆర్.ఆర్.వెంకటాపురం కృష్ణ నగర్‌కి చెందిన ఓ వృద్ధునికి ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు కలరు, అతను తన కుమారుడి వద్ద ఉంటున్నారు. ఆస్తుల విషయమై అంత తనకే ఇవ్వాలని తండ్రిని తరచూ తన మాటలతో ఇబ్బంది పెడుతూ ఉండేవాడు. ఒకరోజు ఇంటి నుంచి బయటకి పంపేయడంతో అతని కుమార్తెలు వాళ్ళ ఇంటిలో పెట్టుకొని చూసుకుంటున్నారు. కొన్ని రోజుల తరువాత చూసుకుంటామని చెప్పి అతని కుమారుడు మరల వాళ్ళ ఇంటికి తీసుకొని వెళ్ళటం జరిగింది, గతంలాగే ఆస్తి కోసం వేధిస్తూ భోజనం కూడా పెట్టకుండా తండ్రిని ఇబ్బంది పెడుతూ, ఒక రోజు కొడుకు కోడలు కలిసి ఇంటి పత్రాలు, స్థల పత్రాలు, ఆర్డీ పుస్తకాలు, రూ.3 లక్షల నగదు తన దగ్గర నుంచి తీసుకొని ఇంటి నుంచి బయటకు పంపించేశారు. తన కుమార్తెలు అడగటానికి ఇంటికి వెళ్తే వాళ్ళని బెదిరిస్తున్నారని ఫిర్యాదు చేయటం జరిగింది.

### ఆరిలోవలో ..

ఆరిలోవకు చెందిన 70 సం.ల వయస్సు గల వృద్ధుడు మర్చెంట్ నేవీలో ఉద్యోగం చేస్తూ పదవీ విరమణ చేసారు. ఈయనకు ఒక కుమార్తె ఒక కుమారుడు ఉన్నారు. అతని కుమారుడికి మర్చెంట్ నేవీలో ఉద్యోగం రావడానికి ఎంతో కృషి చేశారు. అనంతరం పదవీవిరమణలో వచ్చిన డబ్బుతో మరియు కొడుకు లోన్ పెట్టి కలిసి ఒక ఇల్లు కూడా కొనడం జరిగింది. అందరూ కలిసి సంతోషంగా ఉండేవారు, కొంతకాలం తరువాత కుమారుడికి వివాహం చేశారు. వివాహం అయిన ఒక నెల రోజుల తర్వాత భార్య వత్తిడితో వాళ్ళని వదిలి అత్త ఇంటికి ఇల్లేరకం వెళ్ళటం జరిగింది. అప్పటి నుంచి వీళ్ళకి ప్రతి నెల ఖర్చులకు డబ్బు ఇవ్వటం మానేశారు. కూతురు ఒక ప్రైవేట్ కంపెనీలో 12,000 రూపాయలకు ఉద్యోగం చేస్తూ తల్లిదండ్రులను చూసుకుంటుంది. కొడుకు, కోడలు, అత్త ఒకరోజు తన ఇంటిలోకి చొరబడి కత్తితో గాయపరిచి తన దగ్గర ఉన్న స్థలం పత్రాలు, ఇంటి పత్రాలు, ఫోన్, తన వాహనాన్ని మరియు పెళ్లికాని తన కుమార్తె ఇన్సూరెన్స్ కొరకు దాచిన రూ.40వేలు తీసుకొని వారందరిని ఇంటినుంచి బయటకి వెళ్ళమని బెదిరించినట్లు ఫిర్యాదు చేయటం జరిగింది.

### రామజోగి పేటలో..

రామజోగి పేటకు చెందిన 78సం.ల వయస్సు గల వృద్ధుడికి ఆరుగురు సంతానం, ముగ్గురు కుమార్తెలు ముగ్గురు కుమారులు ఆయన పెయింటర్‌గా పని చేస్తూ సంపాదించినా డబ్బుతో తన పిల్లలను చదివించి, పెళ్లిళ్లు చేసి ఒక ఇల్లు కట్టుకొని తన పిల్లలతో కలిసి ఉంటున్నానని తెలిపారు. తన భార్య చనిపోయినప్పటి నుంచి ఆయన కుమారులు, కోడళ్ళు అనేక రకాలుగా హింసించి, వేధింపులకు గురి చేస్తున్నారని, ఐదు సార్లు చంపటానికి ప్రయత్నించారని, ఎన్నో సార్లు ఫిర్యాదు చేయాలని అనుకున్న, తన కుటుంబ పరువు పోతుందని ఇన్నిరోజులు ఫిర్యాదు చెయ్యలేదని చెప్పారు. ఈనెల 20న ఉదయం 10గం.కు అతని తో ఘర్షణ పడి కొట్టటం కూడా జరిగిందని, అందుకుగాను తన కుమార్తెలు వచ్చి అడగటంతో, అతని రెండవ కుమారుడు తనఇద్దరి కుమార్తెలతో అనుచితంగా ప్రవర్తించి, బెదిరించారని ఫిర్యాదు ఇవ్వటం జరిగింది.

### కంచరపాలెంలో ..

కంచరపాలెంకు చెందిన 65 సం.ల వయస్సు గల వృద్ధుడు తనకు చెందిన రూ.20వేలు తనకి ఇవ్వకుండా కుటుంబసభ్యులు ఇబ్బంది పెడుతున్నారు అని ఈ రోజు స్పందనలో ఫిర్యాదు చెయ్యటం జరిగింది.

# దేశానికి మహాత్మా పూలే సేవలు చిరస్మరణీయం : వైసీపీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్

మునగపాక, నవంబర్ 28, ప్రభాతవార్త

దేశానికి మహాత్మ జ్యోతిరావు పూలే అందించిన సేవలు చిరస్మరాణీయమని అనకాపల్లి జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ అన్నారు. పూలే వర్ధంతి వేడుకలను మునగపాకలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. మండల వైసీపీ అధ్యక్షుడు ఆడారి గణపతి అచ్చియ్య నాయుడు, మునగపాక గ్రామ సర్పంచ్ దిమ్మల అప్పారావు, తోటాడ ఎంపీటీసీ మద్దాల వీరునాయుడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## గ్రామాల నుంచే సమర శంఖారావం

### సర్పంచ్‌లు ఉత్సవ విగ్రహాలు కదు -గ్రామ సమాచారం వికాస పత్రంలో ఆత్మీయ సమావేశంలో జిల్లా అధ్యక్షులు



ఆముదాలవలస, నవంబర్ 28, ప్రభాతవార్త

పంచాయతీల అభివృద్ధిని కోరుతూ గ్రామాల నుంచే ప్రభుత్వంపై సమర శంఖారావం పూరించనున్నామని జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గొండు శంకరరావు ఉద్ఘాటించారు. స్థానిక కళ్యాణ మండపంలో మంగళవారం జరిగిన నియోజకవర్గ సర్పంచుల సంఘం అధ్యక్షులు బొడ్డేపల్లి గౌరీపతిరావు అధ్యక్షతన జరిగిన ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి చేయవల్సిన ప్రభుత్వం పంచాయతీలకు సమాంతర సచివాలయ వ్యవస్థ రూపొందించి సర్పంచ్‌లను ఉత్సవ విగ్రహాలు చేశారని విమర్శించారు. గ్రామాభివృద్ధి దేశాభివృద్ధి అని బహిరంగ ప్రకటనలు చేసిన ముఖ్యమంత్ర జగన్మోహన్‌రెడ్డి వ్యవస్థలను నిర్వీర్యం చేసి ప్రజాస్వామ్యాన్ని కించపరుస్తున్నారని అన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం ఉపాధ్యక్షులు ఆనెపు రామకృష్ణ మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా పంచాయతీలకు రావల్సిన నిధులను ప్రభుత్వం దారి మళ్లిస్తుందని దుయ్యబట్టారు. గ్రామ సమస్యలను గ్రామ వికాసపత్రంలో పొందు పర్చాలని సర్పంచ్‌లకు సూచించారు. గ్రామం, మండలం, వర్గాల వారీగా జిల్లాస్థాయిలో సమావేశాలు నిర్వహించి సమస్యలను ప్రాధాన్యతపరంగా ప్రణాళిక రూపొందించి పరిష్కరించేందుకు ప్రభుత్వాలకు అందజేయనున్నట్లు వివరించారు. రాష్ట్రాన్ని నాలుగు విభజించి క్షేత్రస్థాయి సమావేశాలు సేకరిస్తున్నట్లు సర ్పంచ్‌ల సంఘం అధ్యక్షులు తెలిపారు.

**10న శ్రీకాకుళంలో...:**


జోన్ వన్‌లోని శ్రీకాకుళంలలో 10వ తేదీన సమావేశం నిర్వహించనున్నట్లు ఈ సమావేశానికి ముఖ్య అతిదిగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చ ంద్రబాబునాయుడు హాజరవుతారని తెలిపారు. 11వ తేదీన కాకినాడలోను, 14వ తేదీన గుంటూరులోనూ రాయలసీమకు సంబంధించి 15వ తేదీన కడపలోను సర్పంచ్ సంఘ సమావేశాలు నిర్వహించనున్నట్లు వివరించారు. పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం వారిపై దశల వారి ఉద్యమానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు వివరించారు. శివాలయాల ముట్టడితో సర్పంచ్‌ల పోరాటం మొదలవుతుందని అలాగే మండల నియోజకవర్గ, జిల్లాస్థాయితో పాటు రాష్ట్రస్థాయిలో అని ్న పంచాయతీరాజ్ కార్యాలయాలను ముట్టడించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామని అన్నారు.

**నియోజకవర్గ కమిటీ ఏర్పాటు:**

ఆముదాలవలస నియోజకవర్గంలోని నాలుగు మండలాల సర్పంచ్‌లు సంఘాన్ని అధికారికంగా ప్రకటించారు. అధ్యక్షునిగా ఎస్ఆర్‌సిపేట సర్పంచ్ బొడ్డేపల్లి గౌరీపతిరావు, ప్రధాన కార్యదర్శిగా ఇసకలపాలెం సర్పంచ్ పల్లె సురేష్, ఉపాధ్యక్షుడుగా గొర్రెల అనంతరావు, కార్యదర్శిగా శివసాయిన కోశాధికారిగా సిరిపురపు రమాదేవిలను నియమించినట్లు ప్రకటించారు. వీరి ద్వారా గ్రామ వికాసపత్రాన్ని రూపొందించి పంచాయతీ చాంబర్ బలోపేతానికి కృషి చేయాలని తద్వారా ఉద్యమ సాధనకు జవసత్వాలు గ్రామాల నుంచే నింపాలని అన్నారు. సర్పంచ్‌ల సమైఖ్య నినాదంతో సమస్యల సాధనకై ఉమ్మడి ప్రణాళికను రూపొందించారు. గ్రామాల్లో సర్పంచ్‌లు ఎదుర్కొంటున్న సమస్యలను కమిటీ ముందు పొందుపరిచారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన వైసీపీ యువనేత చిరంజీవి నాగ్

### నియోజకవర్గంలో పలు సమస్యలు పరిష్కారానికి వినతి



ఆముదాలవలస, నవంబర్ 28, ప్రభాతవార్త

శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బాలాజీ లాట్కర్‌ను వైసీపీ యువనేత తమ్మినేని చిరంజీవినాగ్ కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం కలుసుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి సంబంధించిన పలు సమస్యలపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. వీటిని పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని కోరారు. ముఖ్యంగా ఓటర్ల జాబితా అంశంపై జిల్లా కలెక్టర్ దృష్టకి తీసుకు వచ్చారు. ఆముదాలవలస నియోజకవర్గానికి సంబంధించి పలు గ్రామాల్లో వివాహం అయిన యువతులు, మృతి చెందిన వ్యక్తుల ఓట్లు తొలగింపు అంశంపై సాంకేతికపరమైన అవరోధాలు నెలకొన్నాయన్నారు. ఇటువంటి వారిని ఓటర్ల జాబితా నుంచి తొలగించేందుకు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

## పాఠశాలల బలోపేతానికి చొరవ చూపాలి : ఎంఈఓ



వీరఘట్టం, నవంబర్ 28, ప్రభాతవార్త

పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు చొరవ చూపాలని 1వ మండల విద్యాశాఖాధికారి డి.గౌరు నాయుడు ప్రధానోపాధ్యాయులకు ఆదేశించారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో యుడైస్ కార్యక్రమంలో మాట్లాడారు. పాఠశాలలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు వారి వివరాలు ఆన్‌లైన్‌లో పొందు పర్చాలన్నారు. ఉపాధ్యాయులు సకాలంలో పాఠశాలకు చేరుకుని విద్యాభివృద్ధిపై దృష్టి పెట్టాలన్నారు. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. పాఠశాలలో పరిశుభ్రత కూడా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.సుంబోగ్, సిహెచ్.రత్నాకర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమికోన్నత, మండల ప్రాథమిక పరిషత్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## సంత పరిసరాలు అభివృద్ధి కృషి చేస్తున్న సర్పంచ్ బూర్లి శంకర్



నరసన్నపేట, నవంబర్ 28, ప్రభాతవార్త

స్థానిక సంత పరిసరాలు అభివృద్ధి కొరకు కృషి చేస్తున్న మేజర్ పంచాయతీ సర్పంచ్ బూర్లి శంకర్ పట్టణం లోని సోమవారం జరిగే సంతకు నరసన్నపేట గ్రామ స్తులే కాకుండా చుట్టుపక్కల సుమారు 35 గ్రామాల వర్తకులు, కొనుగోలు దారులు వస్తూ వ్యాపార కొనుగోళ్లు జరుపుతుంటారు. వారికి ఎటువంటి ఇబ్బంది కలుగకుండా సంత ప్రదేశాన్ని చదును చేసి రోడ్డు మీద కాకుండా ఒక ప్రదేశంలో షాపులు పెట్టి వ్యాపారం చేసుకోవడానికి వీలుగా సంతని తీర్చిదిద్దడానికి సంసిద్ధం చడం జరిగింది. ఉపసర్పంచ్ సాసుపల్లి కృష్ణబాబు, పంచాయతీ కార్యదర్శి సవర చిన్నారావు, ఎంపీటీసీ నాగమంతం శ్రీనివాస్, వార్డు మెంబర్ దీపురు నారాయణరావు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## చిదిమిలో పూర్వ విద్యార్థుల ఔదార్యం

### పాఠశాలకు సాంకేతిక పరికరాలు అందజేత



వీరఘట్టం, నవంబర్ 28, ప్రభాతవార్త

మండలంలోని చిదిమి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలకు అదే గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థులు సాంకేతిక పరికరాలను అందించి తమ ఔదార్యాన్ని చాటుకుని ఎందరికో ఆదర్శంగా నిలిచారు. మంగళవారం యువ నాయకులు, గ్రామసర్పంచ్ దమలపాటి ఉమామహేశ్వరరావు, మండల విద్యాశాఖాధికారి ఆర్.ఆనందరావుల ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థి బొంతు శ్రీనివాసరావు ఎల్ఈడి ప్రొజెక్టర్‌తో పాటు డెల్ కంపెనీకి చెందిన కంప్యూటర్ సిస్టమ్‌ను పాఠశాలకు ఉచితంగా అందజేశారు. అలాగే అదే పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుడు ఆలుపల్లి శ్రీహరినాయుడు ప్రింటర్‌ను అందజేశారు. విద్యార్థులకు ఎంతో అవసరమయ్యే ఈ సాంకేతిక పరికరాలను అందజేయడంతో వారంతా వీరిద్దరిని ప్రత్యేకంగా అభినందించారు. మరింత మంది ముందుకు వచ్చి పాఠశాలకు అవసర మయ్యే పరికరాలను అందిస్తే విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అతిథులుగా హాజరైన ఉమామహేశ్వరరావు, ఆనందరావులు అన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ జగదీష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## డి-పట్టాలు పంపిణీ



బూర్జ, నవంబర్ 28, ప్రభాతవార్త

మండలంలోని టీటీఆర్‌పేట (అయ్యవారిపేట) గ్రామానికి చెందిన అర్హులైన నిరుపేద లబ్ధిదారులకు ఆంధ్రప్రదేశ్ సభాపతి తమ్మినేని సీతారాం చేతుల మీదుగా మంగళవారం డి.పట్టాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బెజ్జిపురం రామారావు, ఎంపీపీ ప్రతినిధి కర్నేన నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ బుడుమూరు సూర్యారావు, సర్పంచ్‌లు అన్నెపురావు, బొడ్డేపల్లి వెంకట సత్యనారాయణ, ఎం.సత్యనారాయణ, తహశీల్దార్ ఎస్. రమణారావు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు మామిడి శ్రీనివాసరావు, సూర్యా రావు, వైసీపీ నాయకులు మజ్జి నరసింగరావు, సూర్యారావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్రా రిజిస్ట్రేషన్ చేసుకోండి



ఇచ్ఛాపురం, నవంబర్ 28, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా కార్యక్రమానికి డిసెంబర్ 13లోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఎంపీడీఓ ఈశ్వరరావు కోరారు. గ్రామీణ క్రీడలను ప్రోత్సహించేందుకు 15 ఏళ్ళ పైబడిన వారందరిని ఒకేసారిగా క్రికెట్ వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, బాడ్మింటన్, యోగా, టెన్నికాయిట్, మారథన్ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆన్‌లైన్ ద్వారా లేదా సచివాలయం ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు అనర్హులని ఒక క్రీడాకారుడు రెండు క్రీడల్లో పాల్గొనే అవకాశం ఉందని డిసెంబర్ 15 నుంచి నాకౌట్ పద్ధతిలో జరుగుతుందని చెప్పారు. ఆడుదాం ఆంధ్రా కిట్లను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, పాత్రిని రాజశేఖర్‌రెడ్డి, ఆశి పురుషోత్తం, దుప్పు వివేకానందరెడ్డి, కారంగి మోహనరావు, ఉప్పాడ రాజారెడ్డి, నర్తు శివాజీ, చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు పంపిణీ



ఇచ్ఛాపురం, నవంబర్ 28, ప్రభాతవార్త

కొళిగాం పంచాయతీకి మంజూరైన ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ఉచిత గ్యాస్ సిలెండర్లు, స్టవ్‌లను మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ పంపిణీ చేశారు. అనంతరం భిర్లంగిలో ఆంధ్రప్రదేశ్‌కి మరోసారి జగనే ఎందుకు సిఎం కావాలి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, బాకి లక్ష్మీనారాయణ, సర్పంచ్ సంతోష్ మండలో, సాలిన ఢిల్లీ, తదితరులు పాల్గొన్నారు.

## బహుజన చైతన్య స్ఫూర్తి జ్యోతిరావు పూలే



సోంపేట, నవంబర్ 28, ప్రభాతవార్త

భారతదేశ ఆధునిక యుగ వైతాళికుడు, దేశ ప్రప్రధమ సామాజిక తత్వవేత్త, గాంధీ కంటే ముందే మహాత్మునిగా జన నీరాజనాలందుకున్న విశిష్ట మూర్తి జ్యోతిరావు పూలే 133వ వర్ధంతి సందర్భంగా సోంపేటలో చిల్డ్రన్స్‌పార్కు వద్ద జాతీయ బిసి సంఘం మరియు బహుజన సంక్షేమ సంఘం నాయకులు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ప్రముఖులు మాట్లాడుతూ కలుం పేరుతో తరతరాలుగా అన్ని రకాలుగా అణచివేతకు గురై బడుగు, బలహీన వర్గాలలో ఆత్మస్థైర్యం కల్పించి వారి హక్కుల కోసం పోరాడి సాధికారిత కోసం కృషి చేసిన మహనీయుడు అని అన్నారు. పూణెలో అంటరాని కులాల బాలికల కోసం పాఠశాలలను ఏర్పాటు చేసి రాత్రి బడులు నిర్వహించి విద్యాభివృద్ధికి కృషి చేశారని అన్నారు. స్త్రీ పురుషుల మధ్య లింగ వివక్షను విమర్శించాడు. 1864లలో గర్భస్రావ వ్యతిరేక కేంద్రాన్ని స్థాపించి వితంతువుల గర్భిణీ స్త్రీలకు అండగా నిలిచాడు. నిమ్న కులాల వాళ్లలో ఆత్మవిశ్వాసం, ఆత్మ గౌరవం పెంపొందించే విధంగా కృషి చేశారు. దీర్ఘకాల జబ్బుతో బాధ పడుతూ నిరంతరం సమసమాజ స్థాపన కోసం పరితపించిన మహాత్మాపూలే 1890 నవంబర్ 28న కన్ను మూసారు. తన జీవితాంతం అసమానతలు లేని సమసమాజ స్థాపన కోసం పరితపించిన మహాత్మా జ్యోతిబా పూలే ప్రజల గుండెల్లో ఎల్లప్పుడు నిలిచి ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీన ఢిల్లీరావు, పిట్ట హేమసుందరరావు, ఈరోతు శ్రీనివాస్, బీన ఆనందరావు, రెల్ల నారాయణ, ఎర్రయ్య, కె.షన్ముఖరావు పాల్గొన్నారు.

## మురికి నీరు నిల్వ సమస్య పరిష్కారం చేయాలంటూ సబ్ కలెక్టర్‌కు వినతి



కొత్తూరు, నవంబర్ 28, ప్రభాతవార్త

మండలంలోని అలికాం-బత్తిలి ఏబి ప్రధాన రహదారిపై గత సంవత్సరం కాలం నుంచి నిలిచిపోయిన మురికి నీరు సమస్యపై తక్షణమే అధికార యంత్రాంగం శాశ్వత పరిష్కారం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ డిమాండ్ చేశారు. కొత్తూరు మండల కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న టెక్కలి రెవెన్యూ డివిజన్ సబ్‌కలెక్టర్ నూరల్ కమల్ మురుగు నీరు నిల్వ సమస్య గురించి వివరించి ఆయనకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిర్ల ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం వల్ల గత సంవత్సరం నుంచి ప్రధాన రహదారిపై మురికి నీరు పారదుల వల్ల స్థానిక ప్రజానీకం రోడ్డు మార్గం గుండా వెళ్లే వివిధ గ్రామ ప్రజానీకం తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని గుర్తు చేశారు. స్థానిక నివాస ప్రజానీకం వివిధ రకాల అనారోగ్యాలకు గురైన వైనాన్ని తెలిపారు. కొంత మంది పెద్దలు, పెత్తందారుల అండదండలతో ప్రధాన రహదారిపై ఉన్న ప్రభుత్వ మురికి ఖానాను మూసి వేయడం వలన వర్షపునీరు, మురుగునీరు వాడుకనీరు ప్రధాన రహదారికి ఇరువైపులా పారుతుంది. ఈ సమస్యను తక్షణమే ప్రభుత్వం పరిష్కారం చేయాలని, ప్రధానరహదారిపై నిత్యం మురుగునీరు నిల్వ ఉండకుండా ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చేపట్టాలని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ డిమాండ్ చేశారు. గత 20 రోజుల క్రితం తమరు వచ్చి సమస్యను వారం రోజుల్లో పరిష్కారం చేస్తామని ప్రకటించారని నేటికి 20 రోజులు అవుతున్నా సమస్య పరిష్కారానికి నోచుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సబ్‌కలెక్టర్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని లేకుంటే పోరా టాలు తీవ్రతరం చేస్తామని తెలిపారు. సిర్లప్రసాద్ వెంట పైడిరాజు, రామారావు, శ్రీను, రాజు, రమణ, ఉన్నారు.

## అనారోగ్యంతో బాధ పడుతున్న వారికి రూ.10వేలు ఆర్థిక సాయం



పాతపట్నం, నవంబర్ 28, ప్రభాతవార్త

ఎల్.ఎన్.పేట మండలం యంబారం గ్రామానికి చెందిన యాళ్ల కృష్ణ, గొట్టిపల్లి గ్రామానికి చెందిన కూర్మాన సింహాచలంలు పక్షవాతంతో బాధ పడుతున్న విషయం తెలుసుకున్న ఎంజీఆర్ వారికి పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. అలాగే గొట్టిపల్లి గ్రామానికి చెందిన కత్తల వరాలమ్మ అనారోగ్యంతో బాధ పడుతున్న విషయం తెలుసుకుని ఆమెను పరామర్శించి ఈ మూడు కుటుంబాలకు పాతపట్నం నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ సామాజికవేత్త మామిడి గోవిందరావు పది వేల రూపాయల ఆర్థికసాయం అందజేశారు. భవిష్యత్తులో ఏఅవసరం వచ్చినా నేనున్నానని భరోసా ఇచ్చారు. ఆయనతో పాటు ఎల్ఎన్‌పేట మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎంజీఆర్ శ్రేణులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితుల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన శ్రీకాంత్



పాతపట్నం, నవంబర్ 28, ప్రభాతవార్త

సీది గ్రామంలో ఇటీవల షార్ట్ సరూ ్యట్ కారణంగా మెకానిక్ షాప్ దగ్ధమైన విషయం తెలుసుకుని ఆదివారం ఘటనా స్థలాన్ని సందర్శించి సంబంధిత అధికారులతో మాట్లాడి బాధితులకు సహాయం అందించేలా నేనున్నా అన్న భరోసా కల్పించి మంగళవారం కలెక్టర్ దృష్టికి ఆ సమస్యను తీసుకెళ్లారు. ప్రభుత్వం తరపున తగిన సహాయ సహకారాలు చేపడతామని బాధితులకు హామీ ఇచ్చిన శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాట్కర్. తూర్పు కాపు కార్పోరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ కృషికి బాధితులు మరోసారి కృతజ్ఞతలు తెలిపారు.


## నియోనాటల్ 108 సేవలు ప్రజలు వినియోగించుకోవాలి



పాతపట్నం, నవంబర్ 28, ప్రభాతవార్త

మాతా శిశు మరణాల నివారణలో భాగంగా అప్పుడే జన్మించిన చిన్నారులను అత్యవసర సమయాల్లో ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియోనాటల్ 108 అంబులెన్స్ సర్వీసును ప్రారంభించారు. మండలం గంగువాడ పిహెచ్‌సి సిబ్బంది నియోనాటల్ 108ను సందర్శించారు. ఈ సందర్భంగా వీటిలో వున ్న అత్యాధునిక వైద్య పరికరాలు, ఇంక్యుబేటర్, మోనిటర్, డబుల్ ఆక్సిజన్, సిరెంజ్ పంపు, ఇన్ఫ్యూజన్ పంపు గురించి 108 ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ శ్రీనివాసరావు సిబ్బందికి వివరించారు. ఈ వాహనాల ద్వారా శిశువులను జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రికే కాకుండా ఫేషెంట్ అటెండర్స కోరిన ప్రైవేటు హాస్పిటల్‌కు కూడా తరలిస్తారని, ఈ సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టెక్కలి నియోనాటల్ 109 అంబులెన్స్ సిబ్బంది, ఇఎంటి దేవాది శ్రీనివాసరావు, పైలెట్ మూగి దుర్గారావు, పిహెచ్‌సి సిబ్బంది, సిహెచ్‌ఓ సింహాచలం, ఎఎన్ఎస్ రోజా, సీనియర్ అసిస్టెంట్ బి.నీరజ, ఫార్మాసిస్ట్ ఎ.సావిత్రి, ఆశ ఆర్.కళ్యాణి, జి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


## ఆక్రమణలపై రెవెన్యూ సిబ్బంది పరిశీలన



కోటబొమ్మాళి, నవంబర్ 28, ప్రభాతవార్త

మండలంలోని కొత్తపేట పంచాయతీలో ఇళ్ల స్థలాలు ఆక్రమణలకు గురయ్యాయని సోమవారం టెక్కలి సబ్‌కలెక్టర్‌కు అదే గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ మక్క లక్ష్మణరావు, సీనియర్ కార్యకర్త ఆర్.బాబూరావులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు స్థానిక తహశీల్దార్ కార్యాలయం నుంచి ఆర్ఐ శివ, విఆర్వో, కె.రాములు స్థలాన్ని మంగళవారం పరిశీలించి ఫిర్యాదుదారుల నుంచి పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారులకు నివేదికలు అందజేస్తామన్నారు.

## సంక్షేమ పథకాలు గురించి వివరించాలి



కోటబొమ్మాళి, నవంబర్ 28, ప్రభాతవార్త

వైసీపీ ప్రభుత్వంలో లబ్ధిదారులకు అందుతున్న పలు సంక్షేమ పథకాలు గురించి అభివృద్ధి కార్యక్రమాలు గురించి గృహసారధులు, వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు వివరించాలని ఎంపీపీ రోణంకి ఉమా మల్లేశ్వరరావు కోరారు. మండలం చిట్టయ్యవలస పంచాయతీలో మా నమ్మకం నువ్వే జగన్, ఏపీకి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమం సర్పంచ్ సంపతిరావు వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత ఏ కుటుంబానికి ఎంత లబ్ధి చేకూరింది అన్న విషయం వివరించి ఆ కుటుంబం యొక్క మద్ధతును నమోదు చేసుకోవాలన్నారు. అంతకు ముందు ఆయన సంక్షేమ పథకాలతో కూడిన బోర్డును ఆవిష్కరించారు. మండల పార్టీ అధ్యక్షుడు నూక సత్యరాజు పార్టీ జెండాను ఎగురవేశారు. ప్రజలంతా ముఖ్యమంత్రికి వైఎస్సార్‌సిపీకి ఆదరించాలని ఎంపీపీ కోరారు. ఈ కార్యక్రమంలో కళింగ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, మండల జెసిఎస్ కన్వీనర్ గడ్డవలస నాగభూషణరావు, వాన అసిరినాయుడు, సీనియర్ నాయకులు పేడాడ వెంకటరావు, ఈఓపిఆర్‌డి బి.రామారావు, కార్యదర్శి రెడ్డి భాస్కరరావు, గ్రామ వలంటీర్లు, గృహసారధులు, సచివాలయ కన్వీనర్లు, సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

శ్రీకాకుళం వార్త

25 Glorious years



## వివాదరహిత గ్రామంగా హరికృష్ణపేట



జలుమూరు, నవంబర్ 28, ప్రభాతవార్త

జిల్లాలోని వివాదరహిత గ్రామంగా గుర్తింపు పొందిన మండలంలోని లింగాలవలస పంచాయతీ హరికృష్ణపేట అని కోటబొమ్మాళి ఫస్ట్‌క్లాస్ జూనియర్ సివిల్ జడ్జి హరిప్రియ తెలిపారు. ఎటువంటి సివిల్, క్రిమినల్ తగాదాలు లేకుండా వివాద రహిత గ్రామంగా ఉండటం చాలా శుభపరిణామం అని అన్నారు. అమ్మాయిలు వాట్సాప్ పోస్టులు, ఫోన్ మెసెజ్‌లు, సెల్ ఏ విధంగా వాడుతున్నారు అనేది పెద్దలు గమనిస్తే వారు మంచి చదువులు చదివి మంచి ప్రయోజకులు అవుతారని తెలిపారు. స్థానిక తహశీల్దార్ బి.సత్యం, ఎంపీడీఓ ఎల్.వి.అప్పారావు, సిఐ బి.ప్రసాదరావులు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఆ గ్రామం నుంచి సివిల్, క్రిమినల్ కేసులు గాని ఎటువంటివి రానందున వివాదరహిత గ్రామంగా గుర్తింపు పొందింది. అదే విధంగా గ్రామానికి చెందిన వారు చదువు విషయంలో ముందుగా పేరు తెచ్చుకుని బగా అభివృద్ధి చెందితే మంచి పేరు వస్తుందని తెలిపారు. సర్పంచ్ దుంగ స్వామిబాబు, నూకయ్య, వెంకటరావు మాట్లాడుతూ లింగాలవలస పంచాయతీ వివాదరహిత గ్రామంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ నర్సింహమూర్తి, వాసుదేవరావు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు, న్యాయ విజ్ఞాన సదస్సుకు హాజరయ్యారు.

## ఏపికి జగనే ఎందుకు కావాలి



సారవకోట, నవంబర్ 28, ప్రభాతవార్త

వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నరసన్నపేట నియోజకవర్గంలో సారవకోట మండలంలో చిన్నగుజ్జువాడ సచివాలయం పరిధిలో జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వరుదు వంశీకృష్ణ పాల్గొన్నారు. జగనన్న ప్రభుత్వంలో ఇంటి వద్దకే పెన్షన్, వైద్యం, ఇంటి వద్దకే సచివాలయ సిబ్బంది, నాడు నేడు పనులు, వైఎస్సార్ ఆసరా, 0 వడ్డీ, జగనన్న విద్యాదీవెన, జగనన్న వసతి దీవెన ఇలా చెప్పుకుంటూ పోతే మరెన్నో సంక్షేమ పథకాలు రాష్ట్రంలో అన్ని సామాజిక వర్గాలకు సమన్యాయం ఒక్క జగనన్న పాలనతోనే సాధ్యమని అన్నారు. అనంతరం వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. స్థానిక సర్పంచ్ కొండాల బాబూరావు, వైస్ ఎంపీపీ ఎడ్ల అసిరయ్య, జెఎసి కన్వీనర్ నక్క తులసీదాస్, కమిటీ వైస్‌చైర్మన్ బొంగు కొండయ్య, సర్పంచ్ ఇసై షన్ముఖరావు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఓటుహక్కు వినియోగించుకోవాలి



సారవకోట, నవంబర్ 28, ప్రభాతవార్త

ఓటు హక్కు వినియోగించుకోవాలని సారవకోట రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం సారవకోటలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డెప్యూటీ తహశీల్దార్ మధుబాబు, విఆర్వోలు, సచివాలయాల కార్యదర్శులు, పంచాయతీ కార్యదర్శులతో ర్యాలీ చేశారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని నినాదాలు చేశారు. మెయిన్ రోడ్డు కూడలి వద్ద మానవహారం ఏర్పాటు చేశారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన



కోటబొమ్మాళి, నవంబర్ 28, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలకు సంక్షేమ పథకాలు గురించి ఎంపీడీఓ కె.ఫణేంద్రకుమార్ ఆధ్వర్యంలో మంగళవారం పలు గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించారు. వికసిత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో భాగంగా కొత్తపేట, తర్లిపేట గ్రామాల్లో అర్హులకు ఉజ్వల పథకం కింద గ్యాస్ కనెక్షన్లు అందజేశారు. అలాగే ప్రధానమంత్రి జన్ ఆరోగ్య కార్డులను పంపిణీ చేశారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందుతున్న పథకాలు గురించి ప్రజలు అవగాహన పెంచుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆర్.సావిత్రి, మండల ఉపాధ్యక్షులు దుక్క రోజా రామకృష్ణారెడ్డి, సిఎస్‌డిటి రాము, క్లస్టర్ జెఇ జి.హరిప్రసాద్, ఈఓపిఆర్‌డి బి.రామారావు, బిజెపి కిసాన్‌మోర్చ జిల్లా నాయకులు ఉప్పాడ శ్యామలరావు, ఎపిఎం కె.రాము, ఉపసర్పంచ్ దుర్గారావు, వైద్య ఆరోగ్య సిబ్బంది డాక్టర్ వైఎస్సార్ క్రాంతిపథం సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## విశ్రాంతి ఉద్యోగుల శాశ్వత భవనంకు కృషి



జలుమూరు, నవంబర్ 28, ప్రభాతవార్త

మండలంలో కొండ కామేశ్వరిపేట (యలమంచిలి) యెండల కామేశ్వరిస్వామి ఆలయం సన్నిధిలో ఆంధ్రప్రదేశ్ విశ్రాంతి ఉద్యోగుల (బుడితి సంఘం) సంఘం వారు మంగళవారం అధ్యక్షులు నిక్కు హరి సత్యన్నారాయణ అధ్యక్షతన జరిగింది. జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రకాశరావు, ప్రసాదరావు మాట్లాడుతూ పుట్టినతేదీ ధృవపత్రంకు ఓటర్ ఐడి, పాన్‌కార్డు గాని ఉంటే సరిపోతుంది. ఫ్యామిలీ పెన్షనర్స్‌కు తెలిపారు. ప్రతి నెలకు సంబంధించి పే స్లిప్స్ ప్రతి విశ్రాంతి ఉద్యోగి నెట్ సెంటర్స్‌కు వెళ్లి డౌన్‌లోడ్ చేసుకోవలెను. బుడితి శాఖకు సంబంధించి విశ్రాంతి ఉద్యోగులకు ఎటువంటి సమస్యలు ఉన్నా అపద్భుందువుడు వంటి జనరల్ సెక్రటరీ చంద్రశేఖరరావు ఉన్నారని తెలిపారు. మూడు నెలల్లో బుడితి శాఖకు సంబంధించి శాశ్వత భవనం చేకూరుతుందని అధ్యక్షులు నిక్కు హరిసత్యన్నారాయణ తెలిపారు. డిసెంబర్ 17వ తేదీన పెన్షనర్స్‌డే సందర్భంగా 12 మందికి సన్మానం సంఘం తరపున జరుగుతుందని జనరల్ సెక్రటరీ చంద్రశేఖర్ తెలిపారు. బుడితి శాఖ విశ్రాంతి ఉద్యోగులకు కార్తీకమాసంలో నా కుటుంబ సభ్యులు ఉన్నంత కాలం శాశ్వత అన్న ప్రసాదం కల్పిస్తున్నట్లు ఉపాధ్యక్షులు వాన కనకయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలమల రామారావు, కాంతారావు, కృష్ణారావు, శాశ్వత గౌరవ అధ్యక్షులు అప్పలస్వామి, శివాజీ, సింహాచలం తదితర విశ్రాంతి ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌పై అవగాహన



టెక్కలి, నవంబర్ 28, ప్రభాతవార్త

డిజెంబర్ 1వ తేదీ ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా టెక్కలి ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో సుమారు 70 మంది మహిళలకు, ట్రాన్స్‌జెండర్స్‌కు ఎయిడ్స్‌పై అవగాహన, వారిని చైతన్యపరిచేందుకు ముగ్గులు వేయడం, ఎయిడ్స్ నిర్మూలన చిత్రపటాలు గెస్ట్, స్వగతి మహిళా సంఘాలు, ఎన్‌జిఓల ఆధ్వర్యంలో ఏర్పాటుచేయడం జరిగింది. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. ఆసుపత్రి సిబ్బందితో కలిసి ఎయిడ్స్ నిర్మూలనపై కాండీల్ లైట్ విజిల్ ర్యాలీ ద్వారా హెచ్ఐవి ద్వారా మరణించిన వారికి నివాళులు అర్పించారు. టిఐ ప్రాజెక్ట్ సిబ్బంది నిరంజన్, ఐసిటిసి కౌన్సిలర్లు, కాశీ విశ్వేశ్వరర సేవా సంఘం, ట్రాన్స్‌జెండర్స్ అధ్యక్షులు బి.హరి, బి.వంశీకృష్ణ, ఇందు, లచ్చుమయ్య పాల్గొన్నారు.

## మేఘవరంలో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం



టెక్కలి, నవంబర్ 28, ప్రభాతవార్త

టెక్కలి మండలం మేఘవరం పంచాయతీలో బోరిగిపేట గ్రామంలో భవిష్యత్తు గ్యారెంటీ, బాబు షూరిటీ కార్యక్రమం నిర్వహించారు. టెక్కలి మండల అధ్యక్షులు బగాది శేషగిరి రావు, కెల్లి శ్రీరాములు, యాళ్ల మల్లేష్, బమ్మిడి కుసుమ రావు, కరుకోల లక్ష్మణ్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్తూరులో కోట్లాది రూపాయలతో విద్యుత్ ఉపకేంద్రం పనులకు శంకుస్థాపన

కొత్తూరు, నవంబర్ 28, ప్రభాతవార్త

కొత్తూరులో సుమారు 50 కోట్ల రూపాయలతో ట్రాన్స్‌మిషన్ కార్పోరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో నూతనంగా 132/33 కెవి విద్యుత్ ఉపకేంద్రం పనులకు మంగళవారం శంకుస్థాపన జరిగింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వర్చువల్ విధానంలో మండల కేంద్రంలోని ఎపిఈపిడిసిఎల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయం ఆవరణలో నిర్వహించబడిన ప్రారంభ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతి సభాధ్యక్షులుగా హాజరయ్యారు. కొత్తూరు మండల కేంద్రంలో గల అగ్రిటెస్టింగ్ ల్యాబ్ ఆవరణలోని కొత్తూరు 2 రైతు భరోసా కేంద్రం నందు కొత్తూరు పిఎసిఎస్ పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్ర ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం కొత్తూరు మండలంలోని మెట్టూరు 2 గ్రామ సచివాలయం నందు ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్‌కి జగనన్నే ఎందుకు కావాలంటే కార్యక్రమానికి హాజరై జగనన్న పాలనలో జరిగే సంక్షేమ అభివృద్ధి పనులు గురించి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో మరలా జగనన్న ప్రభుత్వానికి మద్ధతు పలకాలని ఆమె కోరారు. మండలంలో పలుచోట్ల జరిగే కార్యక్రమాల్లో ఎమె ్మల్యే రెడ్డి శాంతి వెంట టెక్కలి సబ్‌కలెక్టర్ నూరల్ కమల్‌తో పాటు మండలానికి చెందిన వైకాపా నేతలు పలు శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
వార్త
25 Glorious years

## వైసీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి : మాజీ ఎమ్మెల్యే



శృంగవరపుకోట, నవంబర్ 28, ప్రభాతవార్త

వైసిపి ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి తెలిపారు. మంగళవారం మండలంలోని మామిడిపల్లి గ్రామంలో బాబుష్యూరిటీ, భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోళ్ళ పాల్గొని ముందుగా టీడీపీ ప్రకటించిన మినీ మ్యానిపెస్టోకు సంబందించి ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేసి పథకాలు గురించి ఆమె వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం చేస్తున్న అవినీతి అరాచకలను ప్రజలు గమనిస్తున్నారని రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని తెలిపారు. టీడీపీ అధినేత చంద్రబాబుకు రెగ్యులర్ బెయిల్ రావడం ఇక వైసిపి ప్రభుత్వంపై పోరు మొదలవుతుందని ఆమె తెలిపారు. అలాగే టీడీపీ పార్టీ జాతీయ ప్రదాన కార్యదర్శి లోకేష్‌బాబు మళ్ళీ ప్రారంభించిన యువగళం పాదయాత్రతో వైసిపి పార్టీలో భయాందోళన మొదలైందని ఆమె తెలిపారు. అలాగే గ్రామంలో ఓటరు జాబితాను పరిశీలించి దొంగ ఓట్లను గుర్తించాలని టీడీపీ బూత్ కన్వీనర్లకు ఆమె సూచించారు. మండలం టీడీపీ అధ్యక్షుడు జీ.ఎస్.నాయుడు యూనిట్ ఇన్‌చార్జి దోకుల అప్పలనాయుడు, బూత్ కోరుకొండ సూర్య నారాయణ, టీడీపీ నాయకులు బి.జ్యోతి, జి.రోహిణి కుమార్, ఎం.త్రినాధ్, శివరామకృష్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజయవాడకు చేరుకున్న ఎమ్మెల్సీ పాదయాత్ర



శృంగవరపుకోట, నవంబర్ 28, ప్రభాతవార్త

మండలంలోని బొడ్డవర నుంచి తిరుమల వరకు 43 రోజులు పాటు 820 కిలోమీటర్ల మేర నిర్వహిస్తున్న పాదయాత్ర మంగళవారం విజయవాడకు చేరుకుంది. బొడ్డవర నుంచి ప్రారంభమై విజయవాడ వరకు ప్రస్తుతం 21 రోజుల పాటు సాగిన పాదయాత్రలో పలు నియోజకవర్గాలలో వైసిపి పార్టీ మంత్రులు, ఎంపి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు ఎమ్మెల్సీ రఘురాజుకు సంఘీభావం తెలిపారు. అదేవిధంగా మంగళవారం ఎస్.కోట నియోజకవర్గం నుంచి సుమారు 500 మంది పైగా వైసిపి పార్టీకి చెందిన ఎంపిపి, సర్పంచ్, ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్, వార్డు మెంబర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బస్సులు, కార్లులలో విజయవాడకు చేరుకుని ఎమ్మెల్సీ రఘురాజుకు సంఘీభావం తెలుపుతూ అభిమానాన్ని చాటుకున్నారు. అలాగే విజయవాడలో ఎమ్మెల్సీ రఘురాజుకు అక్కడ వైసిపి పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికి ఆయనకు సంఘీభావం ప్రకటించినట్లు సమాచారం.

## మహోన్నత వ్యక్తి మహాత్మ జ్యోతిబాపూలే : డిప్యూటీ సీఎం



సాలూరు, నవంబర్ 28, ప్రభాతవార్త

సాలూరు పట్టణంలో ఉన్న డిప్యూటీసీ సీఎం క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఉదయం మహాత్మ జ్యోతిబాపూలే వర్థంతి సందర్భంగా ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ అంటరానితనం అస్పృశ్యతలకు వ్యతిరేకంగా పోరాడి అణిచివేయబడ్డ వర్గాల విద్యాభివృద్ధికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి జ్యోతిబా పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షుడు వంగపండు అప్పలనాయుడు, జరజాపు సూరిబాబు, గిరి రఘు, రాపాక మాధవరావు, గొర్లె వెంకటరమణ, జగన్, పిరిడి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవత విగ్రహ ప్రతిష్ట వేడుకలు విజయవంతం చేయాలి

గుమ్మలక్ష్మీపురం, నవంబర్ 28, ప్రభాతవార్త

గుమ్మలక్ష్మీపురం గ్రామ ప్రజల కోర్కెలు తీర్చే కల్పవల్లిగా, ఆపదలను తొలగించే ఆదిశక్తిగా, ప్రజలు ఆరాధ్య దైవంగా కొలిచే గుమ్మలక్ష్మీపురం గ్రామ దేవత అయిన శ్రీ వ్యాపారమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట వేడుకలను ప్రజలు విజయవంతం చేయాలని గ్రామ సర్పంచ్ బి.గౌరీశంకరరవు కోరారు. వచ్చే నెల డిసెంబర్ ఒకటో తేదీన ఈ ప్రతిష్ట వేడుకలను నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. ఇప్పటికే గ్రామ దేవత ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు చురుకుగా పనులు సాగుతున్నాయన్నారు. ఈ ప్రతిష్ట వేడుకల్లో భాగంగా ఈ నెల 29వ తేదీన పందిరిరాట 30వ తేదీన అమ్మవారి విగ్రహంతో గ్రామ శివారున గల నూకాలమ్మ దేవత గుడి వరకు ఊరేగింపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే డిసెంబర్ ఒకటో తేదీన అమ్మవారి విగ్రహ ప్రతిష్ట, ఆలయ ముఖ ద్వారం నుంచి మంగళ వాయిద్యాలతో మహిళలు కళశాలతో ఊరేగింపు, అమ్మవారికి చల్లదనం కార్యక్రమం ఉంటుందన్నారు. అదే రోజు మద్యాహ్నం భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ పేర్కొన్నారు. ఈ వేడుకల్లో భక్తులందరూ పాల్గొని అమ్మవారి ఆశీస్సులతో పాటు తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆయన కోరారు.

## ఘనంగా జ్యోతిరావుపూలే వర్ధంతి వేడుకలు

విజయనగరం అర్బన్, నవంబర్ 28, ప్రభాతవార్త



బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి, సమాజ అభివృద్ధికి అద్యుడు అయిన జ్యోతిరావ్‌పూలే ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ఉప సభాపతి కోలగట్ల వీరభద్రస్వామి పిలుపునిచ్చారు. జ్యోతిరావ్‌పూలే 133వ వర్థంతిని కలెక్టరేట్ వద్ద ఘనంగా నిర్వహించారు. జ్యోతిరావ్‌పూలే వద్ద ఉన్న జ్యోతిరావ్‌పూలే, సావిత్రిరావ్‌పూలే విగ్రహాలకు ఉభాసభాపతి కోలగట్ల వీరభద్రస్వామి, జడ్పీచైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, కలెక్టర నాగలక్ష్మి పూలమాలలతో అలంకరించి నివాళులు అర్పించారు. అనంతరం కోలగట్ల మాట్లాడుతూ సావిత్రిబాయిపూలే మహిళ విద్యాభ్యాసం కోసం కృషి చేస్తూనే సామాజిక మార్పుకు శ్రీకారం చుట్టారని తెలిపారు. జ్యోతిబాపూలే వారి సతీమణి భౌతికంగా లేనప్పటికీ వారి ఆశయాలకు, ఆలోచనలకు ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలు కనబడుతున్నాయని పేర్కొన్నారు. బీసీ నాయకులు ఆకాంక్ష మేరకు ఇద్దరు విగ్రహాలను ఒకేచోట ఏర్పాటు చేసి ఆ కూడలికి జ్యోతిబాపూలే పేరు నామకరణం చేయడం జరిగిందన్నారు. వారి ఆశయలకు నిరంతరం కృషి చేస్తోందన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ మాజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ వెనుకబడిన వర్గాలవారంతా అభివృద్ధి చెందాలని పూలే అనాడే భావించారని వారి ఆశయం మేరకు నేడు క్షేత్రస్థాయిలో బీసీలను అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి పాటుపడుతున్నారన్నారు. బీసీలకు రాజ్యాధికారం ఇవ్వడం ద్వారా వారిని ఉన్నతంగా ఎదిగేందుకు భావించి వారికి ఉన్నతమైన పదవులను ఇచ్చారన్నారు. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ మహిళలు, అట్టడుగు వర్గాల వారిని మార్చాలనే ఉద్దేశ్యంతో పూలే దంపతులు కలిసి చదువుకు అత్యంత ప్రాముఖ్యత ఇచ్చారన్నారు. తొలుత తన కుటుంబీకులకు చదువు చెప్పి తరువాత పాఠశాలను ఏర్పాటు చేసి మహిళలకు విద్యాభ్యాసం చేశారన్నారు. సమాజంలో ఎంతో మార్పు చెందినప్పటికీ ఇంకనూ ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో నగరమేయర్ వెంపడాపు విజయలక్ష్మి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి కిడారి సందీప్, బీసీ కార్పొరేషన్ ఈడి పెంటోజీరావు తదితరులు పాల్గొన్నారు.

## 220 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన చేసిన సీఎం

విజయగనగరం, నవంబర్ 28, ప్రభాతవార్త



విజయనగరం మండలం వేణుగోపాలపురం వద్ద సుమారు రూ.179 కోట్ల వ్యయంతో ప్రతిపాదించిన 220/132/33 కిలో వాట్ల విద్యుత్ ఉప కేంద్ర నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. సీఎం తమ క్యాంప్ కార్యాలయం నుంచి వర్చువల్ విధానంలో మంగళవారం ఈ కార్యక్రమం నిర్వహించారు. ట్రాన్స్ మిషన్ కార్పొరేషన్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో స్థానిక ఒంటితాడి అగ్రహారం విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఇక్కడ ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, కలెక్టర్ నాగలక్ష్మి ఆవిష్కరించారు. ఈ సబ్‌స్టేషన్ నిర్మాణం వివిధ రకాల విద్యుత్ సమస్యలు పరిష్కరిస్తారన్నారు. రైతులకు, పారిశ్రామిక, గృహ అవసరాలకు నిరంతరం విద్యుత్ సరఫరా జరుగుతుంది. ముఖ్యంగా జిల్లాలో వివిధ ప్రాంతాల్లో ఉన్న ఫెర్రోఅల్లాయిస్ పరిశ్రమలకు నాణ్యమైన విద్యుత్ సరఫరాకు ఈ సబ్‌స్టేషన్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ సబ్‌స్టేషన్ వల్ల విజయనగరం, గజపతినగరం, గరివిడి, గుర్ల మండలాలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఈ ప్రాంతా అభివృద్ధికి దోహదం చేయడమే కాకుండా లోవోల్టేజి సమస్య పరిష్కరించడం జరుగుతుందన్నారు. జిల్లా పరిషత్ మజ్జి శ్రీనివాసరావు, విజయనగరం కార్పొరేషన్ మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ లయ యాదవ్, ఏపిఇపిడీసీఎల్ ఎస్.ఇ లక్ష్మణరావు, ఏపి ట్రాన్స్‌కో డీఈ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పురందేశ్వరికి ఘన స్వాగతం

విజయనగరం అర్బన్, నవంబర్ 28, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతాపార్టీ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన తరువాత మొట్టమొదటిసారిగా విజయనగరం విచ్చేసిన బిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరికి విజయనగరం భారతీయ జనతాపార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. వి.టి ఆగ్రహం వద్ద గల వై జంక్షన్ నుంచి పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు బైకు ర్యాలీని నిర్వహించి ఆమెకు స్వాగతం పలికారు. అనంతరం తోటపాలెంలో గల కల్యాణ మండపంలో పార్టీ శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు నదుకుదిటి ఈశ్వరరావు, మాజీ అధ్యక్షురాలు రెడ్డి పావని, జిల్లా కార్యదర్శి బి.శ్రీనివారావు, కుసుమంచి సుబ్బారావు, బిజెపి అధికార ప్రతినిధి భవిరెడ్డి శివప్రసాద్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్‌కు ఆమోదం

గరుగుబిల్లి, నవంబర్ 28, ప్రభాతవార్త

మండల పరిషత్ సమావేశంలో ఎంపిపి ఉరిటి రామారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో 2023-24 సవరణ బడ్జెట్ 2024-25 అంచనా బడ్జెట్ పరిపాలన అధికారి నాలి అర్జునరావు చదివి వినిపించారు. సాధారణ నిధులు పద్దు కింద 2023-24 సంవత్సరానికి సవరణ 20,70,072 రూపాయలు కాగా తలసరి నిధులు, సీనరీ సాజీలు, సాజి ఆన్ స్టాంప్ డ్యూటీలు మొత్తం కలిపి 10,40,064 రూపాయలు రాబడులు కాగా, ఇందులో ఎనిమిది రకాల ఖర్చులు జమ అయ్యాయి. అలాగే 15వ ఆర్థిక కమిషనర్ గ్రాంట్లు 2023-24 సంవత్సరానికి సవరణ బడ్జెట్‌లో 18,83,673 రూపాయలు నిధులు వచ్చాయి. ఎంపిడివో విస్తరణ అదికారుల వేతనాలు, విస్తరణాధికారుల టిఎలు, ఎంపిడివో ప్రయాణ భత్యాలు పోగా 2023-24 సంవత్సరానికి సవరణ బడ్జెట్ 5,08,200 రూపాయలు మిగులు నిల్వ ఉంది 2024-25 అంచనా బడ్జెట్టుకు తలసరి నిధులు, సీనరీ చార్జీలు సార్‌చారీజలు స్టాంప్‌డ్యూటీ కలిపి 11,55,600 రూపాయలు అలాగే అంచనా బెడ్జట్లో 31,90,875 రూపాయలు రాబర్టుకోవచ్చునని అంచనా. ఈ సమావేశంలో ఎంపిటిసి సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.

## అవంతీస్ సెయింట్ థెరిస్సా కాలేజీలో ఘనంగా స్వాగతోత్సవ వేడుకలు





గరివిడి, నవంబర్ 28, ప్రభాతవార్త

స్థానిక గరివిడి అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం మధ్యాహ్నం బీమిలీ శాసనసభ్యుడు, అవంతీ విద్యాసంస్థల చైర్మన్ ముత్తంశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షతన స్వాగతోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజయనగరం జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి పాల్గొని ప్రసంగించారు. మొదటి సంవత్సరం విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు స్వాగతం పలకడం ద్వారా విద్యార్థుల మధ్య ఆరోగ్యవంతమైన వాతావరణం నెలకొంటుందని తెలిపారు. జీవితంలో విద్యార్థి దశ ఎంతో కీలకమైందన్నారు. విద్యార్థి దిశ, నిర్దేశాన్ని చూపేది కూడా విద్యార్థి దశనన్నారు. విద్యార్థులు సృజనాత్మకతతో ఆలోచిస్తూ నూతన అంశాలపై దృష్టి సారించి పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విశాఖపట్నానికి చెందిన సైంటిస్ట్ కె.వి.వి.సంతోష్‌లక్ష్మి విచ్చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులకు అపార ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని వాటిని అందిపుచ్చుకునేందుకు సాంకేతిక విద్యలో నిష్ణాతులవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులు కొత్తదనంతో ఆలోచించి నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలన్నారు. నేడు అన్ని రంగాల్లో తీవ్రమైన పోటీ నెలకొందని వీటిని తట్టుకుని నిలబడాలంటే కష్టపడి చదివితేనే జీవితంలో ఉన్నత లక్ష్యాలు సాధించగలమన్నారు. ముత్తెంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సాంకేతిక విద్యను అందుబాటులోకి తేవాలని, దూరదృష్టితో కళాశాలని 2001 ఏర్పాటు చేశామని విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఉన్నత స్థానానికి ఎదగాలన్నారు. అలాగే ఆధునిక, సాంకేతిక పోటీ ప్రపంచానికి తగినట్టుగా నైపుణ్యతను వృద్ధి చేసుకుని లక్ష్యం సాధించేందుకు విద్యార్థులు కృషి చేయాలని సూచించారు. అలాగే విద్యార్థులు ప్రాంగణ ఎంపికల్లో విజేతలుగా నిలబడేందుకు నైపుణ్యతను అందించేందుకు తమ కళాశాలలో ప్రత్యేక బోదన తరగతులు జరుగుతున్నాయన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జాషువా జయప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు మారుతున్న విద్యాప్రమాణాలకు అనుగుణంగా గెస్ట్ లెక్చరర్స్ వర్క్‌షాపు ద్వారా ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తే విద్యనందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అతిథులు చేతుల మీదుగా అందజేశారు. అలాగే పలువురు విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలతో మిగతా విద్యార్థులను అలరించారు. ఈ కార్యక్రమంలో గరివిడి జడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, గరివిడి మాజీ సర్పంచ్ బమ్మిడి అప్పలస్వామి, ఎంపిటిసి సభ్యుడు వలిరెడ్డి లక్ష్మణ, వలిరెడ్డి బాబ్జీ, వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకటరమణ, ఏఓ జి.అనిల్‌కుమార్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు విద్యార్థులు, బోదనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## సామాజిక దర్శనీకుడు మహాత్మ జ్యోతిబాపూలే

విజయనగరం అర్బన్, నవంబర్ 28, ప్రభాతవార్త



బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన సామాజిక దర్శనీకుడు మహాత్మ జ్యోతిరావ్‌పూలేనని జనసేన నేత గురాన అయ్యలు అన్నారు. జ్యోతిరావ్‌పూలే వర్థంతిని పురస్కరించుకుని మంగళవారం స్థానిక కలెక్టరేట్ వద్ద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గురాన అయ్యలు మాట్లాడుతూ దేశంలో కులవివక్షత, అంటరానితనం నిర్మూలనకు కృషి చేసిన తొలి వ్యక్తి పూలేనని కొనియాడారు. శతాబ్దాల నాడే అణగారిన వర్గాల కోసం స్త్రీ విద్య కోసం, చిత్తశుద్ధితో ముందుకెళ్ళిన మహాత్మ జ్యోతిరావుపూలే చూపిన మార్గం అనుసరనీయమన్నారు. మహాత్మజ్యోతిరావుపూలే ప్రజల హృదయాల్లో నేటికి నిలిచి ఉన్నారన్నారు. వారిని ఆశయాలను సాధించడం ఆయనకు ఇచ్చిన నిజమైన నివాళి అని అన్నారు. సమన్యాయ సత్యశోదకులైన మహాత్మపూలే చెప్పిన మాటలను వల్లివేయడం కాకుండా వాటిని ఆచరించి చూపించడం జనసేనపార్టీ విధిధానాల్లో భాగమన్నారు. జనసేన మూలసిద్ధాంతాల్లో ఒకటైన పూలేకు దగ్గరగా ఉండే ఆలోచనన్నారు. మహనీయుడు అడుగుజాడల్లో జనసేన కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం నియోజకవర్గ జనసేన-టీడీపీ సమన్వయ కర్త ఆదాడ మోహనరావు, విజయనగరం నియోజకవర్గ జనసైనికులు ఏంటీ రాజేష్, ఎం.పవన్‌కుమార్, గొల్లపల్లి మహేష్, పృద్వీ, మధు తదితరులు పాల్గొన్నారు.

## మారోమారు తన గొప్ప మనస్సును చాటుకున్న సిరిసహస్ర

విజయనగరం అర్బన్, నవంబర్ 28, ప్రభాతవార్త



విజయనగరం మండలం కొండకరకాంలో గత కొద్ది రోజులుగా బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న బొద్దల సీతంనాయుడు, జయలక్ష్మి దంపతులు చిన్నపిల్లలతో స్థానిక చిన్నశ్రీను సోల్జర్స్ కార్యాలయాన్ని ఆశ్రయించగా వెంటనే స్పందించిన జిల్లాపరిషత్ చైర్మన్ చిన్నశ్రీను కుమార్తె సిరిసహస్ర ఆ కుటుంబానికి అండగా నిలుస్తూ పానీపూరి, చాట్‌బండిని పెట్టేందుకు వారి కుటుంబానికి భరోసా ఇస్తూ ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక ప్రజలు సిరిమ్మకు బ్రహ్మరథం పడుతూ పూలమాలలతో కందువాలతో స్వాగతించారు. మీరు చేస్తున్న సేవా కార్యక్రమాలు మా గ్రామ ప్రజలు మరువలేనవన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కిలారి రాంబాబు, ఎంపిటిసి బోగాపురపు ఆదినారాయణ, చిన్నశ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షుడు తోటవాసు, కార్యదర్శి జాకేరు హుస్సేన్, రామకృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పురందేశ్వరిని మర్యాదపూర్వకంగా కలిసిన గురాన అయ్యాలు

విజయనగరం అర్బన్, నవంబర్ 28, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతాపార్టీ అద్యక్షురాలిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాత మొట్టమొదటిసారిగా విజయనగరం విచ్చేసిన దగ్గుబాటి పురందేశ్వరిని జనసేన నేత గురాన అయ్యలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్చం అందజేసి శాలువతో సత్కరించారు. పురందేశ్వరి జగన్ సర్కార్‌ను ఎండగడుతున్న తీరును అయ్యలు అభినందించారు. ఇదే విధానాన్ని కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఏంటి రాజేష్, ఎం.పవన్‌కుమార్, గొల్లపల్లి మహేష్, పృద్వీబార్గవ్, అబిలాష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్రతో క్రీడా సంబరం : ఎమ్మెల్యే అప్పలనర్సయ్య

గజపతినగరం, నవంబర్ 28, ప్రభాతవార్త




రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిషాటత్మకంగా తలపడుతున్న ఆడుదాం ఆంధ్ర క్రీడ కార్యక్రమంతో రాష్ట్రంలో డిసెంబర్ 15 నుంచి అతిపెద్ద క్రీడా సంబరం మొదలు కానున్నట్లు స్థానిక ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటిసారిగా ర్ట్రా ప్రభుత్వమే బాద్యత తీసుకుని రాష్ట్రస్థాయి క్రీడా సంబరం నిర్వహించడం ఇదే తొలిసారి అన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా తొలిసారి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అతి పెద్ద స్పోర్ట్స్ టోర్నమెంటు శ్రీకారం చుడుతుందన్నారు. గ్రామీణ స్థాయి యువతలో దాగి ఉన్న క్రీడా సామర్థ్యాలను నైపుణ్యాలను వెలికి తీయాలన్న మంచి ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం తలపెట్టిందన్నారు. గ్రామీణ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగ చేసుకుని జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. గ్రామ, మండల, నియోకవర్గ, జిల్లా రాష్ట్రస్థాయి దశలలో ఈ పోటీలు జరుగుతున్నాయన్నారు. ఆడదాం ఆంధ్రలో ఐదు క్రీడాకారులైన క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బాడ్మంటన్ పోటీలు జరుగుతాయన్నారు. ఈ ఆటలు ద్వారా యువత ప్రతిభను గుర్తించి జాతీయ, అంతర్జాతీయ వేదికలపై మన క్రీడాకారులు పోటీ పడేలా తీర్చిదిద్దడం క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే ఆడుదాం ఆంధ్ర లక్ష్యమన్నారు. డిసెంబర్ 15న మొదలై యాభై రోజుల పాటు ఈ క్రీడా పోటీలు జరుగుతాయన్నారు. 15 ఏళ్ళు నిండిన యువతీ, యువకులు అందరూ అర్హులేనన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గార తవుడు, ఎఎంసి చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు బూడి వెంకటరావు, సర్పంచ్ బెల్లాన త్రినాధరావు, ఉప సర్పంచ్, మండల సురేష్, కర్రి రామునాయుడు, కర్రి నానాజీ, మండల లక్ష్మ నాయుడు, వెంకటరమణ, తాతినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న పాలనలో పేదలకు పట్టాభిషేకం

గరుగుబిల్లి, నవంబర్ 28, ప్రభాతవార్త

పేద వర్గాలకు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలోనే మేలు జరుగుతుందని ప్రతి కుటుంబం ఆర్థిక ఉన్నత చెందుతుందని ఎంపిపి ఉరిటి రామారావు అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి రామారావు అధ్యక్షతన అసైన్డ్ భూములను సాగు చేస్తున్న రైతులకు పట్టాలు పంపిణీ చేశారు. మండలంలో ఉద్దవాలు 54, ఉల్లిభద్ర 5, కొంకడి వరం 54 పెదగోడబా 61, చినగొడబా 16, రావుపల్లి 117, శివ్వం 14 మరుపెంట ఆరు, పాంచాలి వలస 20 మొత్తం మండలంలోని 347 మంది రైతులకు భూమి పట్టాలను ఎంపిపి ఉమ్మడి జిల ఆల పరిషత్ వైస్ చైర్మన్ మరిచర్ల బాపూజీ నాయుడు చేతుల మీదుగా పంపిణీ చేశారు. తహశీల్దార్ జనార్థన్, పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## నిరసన కార్యక్రమం




కొత్తవలస, నవంబర్ 28, ప్రభాతవార్త

మండలంలోని సబ్బవరం వెళ్ళే రోడ్డు చాలా శిథిలావస్థకు చేరిందని కొత్తవలస మండల బహుజన సమాజ్‌పార్టీ అధ్యక్షుడు బోని రాంబాబు, సీపీఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు గాడి అప్పారావు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం సబ్బవరం రోడ్డులో కార్మికులు, ప్రజలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తవలస పారిశ్రామిక అభివృద్ధి చెందుతున్న విజయనగరం వెళ్ళే రహదారితో పాటు సబ్బవరం వెళ్ళి రహదారి గుంతలతో రహదారులు అద్వాన్నంగా తయారవ్వడంతో పాదచారులు, వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారన్నారు. తక్షణమే అధికారులు స్పందించి రోడ్డు బాగు చయాలని లేనిపక్షంలో బంద్ నిర్వహిస్తామన్నారు. అలాగే విజయనగరం రోడ్‌లో బోత్ర లారీల వలస విపరీతమైన కాలుష్యం వెదజల్లుతుందని తక్షణమే అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం కార్యకర్తలు గొంప రామకృష్ణ, మహేష్, శ్రీను, అప్పారావు, రాము, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సభాస్థలాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ

కురుపాం, నవంబర్ 28, ప్రభాతవార్త



కురుపాంలో బుధవారం జరగనున్న సామాజిక సాధికార బస్సు యాత్ర స్థలాన్ని పాలకొండ డిఎస్పీ కృష్ణారావు మంగళవారం పరిశీలించారు. ప్రజలకు, రవాణా సౌకర్యాలకు ఎట్టి ఇబ్బంది లేకుండా చూడాలని అలాగే ఏ విధమైన సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సిబ్బందిని సూచించారు. సిఐ సత్యనారాయణ, కురుపాం ఎస్.ఐ ప్రసాద్ పాల్గొన్నారు.డిఎస్పీ కురుపాం పోలీస్‌స్టేషన్ సందర్శించి రికార్డులను పరిశీలించారు.

इंडियन बैंक Indian Bank
విజయనగరం మెయిన్ శాఖ, డి.నెం. 8-1-93/94, ఎమ్.జి.రోడ్, కన్యకాపరమేశ్వరి టెంపుల్, దగ్గర, విజయనగరం-535001. ఫోన్:08922-276999

స్వాధీనతా ప్రకటన (రూల్-8(1)) ప్రకారం (స్థిరాస్థి వివరములు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 ప్రకారం **ఇండియన్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూల్స్ 8 మరియు 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు / హామీదారులు : 1) మెస్సర్స్ శ్రీ లక్ష్మి రమేష్ ట్రేడర్స్, ప్రొప్రైటర్ కట్టమూరి లక్ష్మి,** భర్త కట్టమూరి రమేష్, డి.నెం.8-2-36/A/F/24A, రామ్‌నాయుడు రోడ్, పి.డబ్ల్యూ. మార్కెట్, విజయనగరం మరియు రెసిడెన్సి డి.నెం. 14-4-35, రత్నా అపార్ట్‌మెంట్స్, ఫ్లాట్ నెం.జి-3, కొలగట్లవారి వీధి, విజయనగరం **(2) శ్రీ కట్టమూరి రమేష్ కుమార్ (హామీదారు / తనఖాదారు)** తండ్రి సత్యనారాయణ, డి.నెం. 14-4-35, రత్నా అపార్ట్‌మెంట్స్, ఫ్లాట్ నెం.జి-3, కొలగట్లవారి వీధి, విజయనగరం (3) శ్రీ కట్టమూరి జె.స్వరూప్ తండ్రి కె.రమేష్‌కుమార్ (హామీదారు), డి.నెం. 14-4-35, రత్నా అపార్ట్‌మెంట్స్, ఫ్లాట్ నెం.జి-3, కొలగట్లవారి వీధి, విజయనగరం **1 OCC TRADE FINANCE-MSE- REPO A/c No. 6397817335; Loan Amount Rs. 20,00,000/- and 2. FITL-NEW-REPO A/c No.7086376315; Loan Amount Rs. 3,24,000/-**వారు చెల్లించవలసిన **బకాయి మొత్తం : రూ॥ 23,25,415/-** (అక్షరములా ఇరవై మూడు లక్షల ఇరవై ఐదు వేల నాలుగు వందల పదిహేను రూపాయలు మాత్రమే) మరియు అంగీకరించిన రేటు ప్రకారం వడ్డీ మరియు డిమాండ్ నోటీసు తేదీ నుండి ఈ తేదీ వరకు ఛార్జీలు నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసిదిగా **తేది. 19-09-2023**న డిమాండ్ నోటీసు జారీచేయడమైనది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు రూల్స్ 13(4)క్రింద అనుబంధమైన సదరు రూల్సు నందలి రూల్సు 8 మరియు 9 ప్రకారం తేదీ. **24-11-2023** న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనత తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా చెల్లించవలసిన బకాయి మొత్తం **తేది. 14-09-2023** నాటికి **రూ॥ 23,25,415/-** (అక్షరములా ఇరవై మూడు లక్షల ఇరవై ఐదు వేల నాలుగు వందల పదిహేను రూపాయలు మాత్రమే) + వడ్డీ మరియు ఇతర ఖర్చులు ఇండియన్ బ్యాంక్ వారి ఛార్జీకి లోబడి ఉంటాయని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

స్థిరాస్థి వివరములు :

**షెడ్యూలు-ఎ :** విజయనగరం జిల్లా, విజయనగరం మున్సిపాలిటీ, కొత్తపేట సౌత్‌వార్డు ఎమ్‌సి వార్డు నెం. 14, డోర్ నెం. 14-4-35 లేన్, కోలగట్ల వారివీధి, టౌన్ సర్వే నెం.670,671,672 Parts లో దక్షిణ వరుసలో ఉన్న ఆ భూమి మొత్తం మరియు 12వ భాగం స్థలం క్రింది **కొలతలు :** తూర్పు నుండి పడమర : ఉత్తరం వైపు : 58 అ॥లు (17.68 మీ॥లు), దక్షిణం వైపు : 58 అ॥లు (17.68 మీ॥లు), ఉత్తరం నుండి దక్షిణం : తూర్పు వైపు : 185 అ॥లు (56.40మీ॥లు), పడమర వైపు : 155 అ॥లు (47.25 మీ॥లు) మొత్తం విస్తీర్ణం : 1094 చ॥గ॥లు (914.58 చ॥మీ॥లు) అవిభాజ్యపు అనిర్దేశపు భాగం 1094 చ॥గ॥లలో 45 చ॥గ॥లు. **సరిహద్దులు :** తూర్పు : కట్టమూరి ప్రభాకర్ & ఇతరుల ఖాళీ స్థలం, దక్షిణం : బొడ్డు ముద్దుకృష్ణ గారి ఆస్థి, పడమర : బొడ్డు ముద్దుకృష్ణ గారి ఆస్థి, ఉత్తరం : కొలగట్లవారి వీధి మున్సిపల్ రోడ్.

**షెడ్యూల్ -బి :** విజయనగరం, విజయనగరం సబ్ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, కోలగట్లవారివీధి, కొత్తపేట దక్షిణం వార్డు, 900 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, రత్నా ఎన్‌క్లేవ్, రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం. 14-4-35, **ఫ్లాట్ నెం.జి-3కు హద్దులు :** తూర్పు : 5 అ॥ల కారిడార్, పడమర : బి.ముద్దుకృష్ణ గారి ఆస్థి, దక్షిణం : స్టైయిర్‌కేస్, ఉత్తరం : ఫ్లాట్ నెం.జి-4.

**ఆస్థి యజమాని : శ్రీమతి కట్టమూరి లక్ష్మి**

తేది. 24-11-2023 — అధీకృత అధికారి & ఛీఫ్ మేనేజర్
ప్రదేశం : విజయనగరం — ఇండియన్ బ్యాంక్